PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

# ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 281 | విజయవాడ, ఆదివారం 14 మే 2023 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7. 00

Vol No | Vijayawada, Sunday 14 May 2023 | Rs

## రైతుల చారిత్రాత్మక విజయానికి అభినందనలు

- ట్రేడ్ యూనియన్ ఇంటర్నేషనల్ ఇన్ అగ్రికల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

● లోపలి పేజీలో.. ●

## రేపటి నుంచి ఇఏపిసెట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఇఏపిసెట్) సోమవారం నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 3.37 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఎంపిసి విభాగంలో 2,37,193 మంది, బైపిసి విభాగంలో 99,557 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎంపిసి విభాగానికి ఈ నెల 15 నుంచి 19 వరకు, బైపిసికి 22, 23 తేదీల్లో రోజుకు రెండు సెషన్లలో పరీక్ష జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 136 పరీక్షా కేంద్రాలను, 47 రీజనల్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం సెషన్‌లో 7:30 నుంచి 9 గంటల మధ్య, మధ్యాహ్నం సెషన్‌లో 1:30 నుంచి 3 గంటల మధ్య మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని ఉన్నత విద్యామండలి కార్యదర్శి నజీర్ అహ్మద్ వెల్లడించారు. గోరింటాకు, మెహందీ, ఇంక్ వంటి వాటిని చేతులకు, కాళ్లకు పెట్టుకుని రావొద్దని సూచించారు. హాల్ టికెట్లలో సవరణల కోసం 08554-234311, 232248 ద్వారా గానీ, helpdeskapeapcet2023@gmail.com కానీ సంప్రదించాలని తెలిపారు.

# బిజెపికి భారీషాక్

- కర్ణాటకలో కాంగ్రెస్ హవా
- 136 స్థానాల్లో జయకేతనం
- మసకబారిన మోడీ ప్రభ
- దక్షిణాదినుంచి అవుట్
- విద్వేష రాజకీయాలను తిరస్కరించిన కన్నడిగులు
- సిఎం రేసులో సిద్ధరామయ్య, శివకుమార్

కర్ణాటక ప్రదేశ్ కమిటి కార్యాలయం వద్ద సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## కర్నాటక ఫలితాలు

| స్థానాలు 224 | 2018 | 2023 |
|---|---|---|
| కాంగ్రెస్ | 80 | 136 |
| బీజేపీ | 104 | 65 |
| జేడీఎస్ | 37 | 19 |
| స్వతంత్రులు | 1 | 2 |
| ఇతరులు | 2 | 2 |

బెంగళూరు : కర్ణాటకలో బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మోడీ గారడీలు, ఆ పార్టీ కుటిల యత్నాలు ఏవీ పని చేయలేదు. విద్వేష రాజకీయాలను తురుపుముక్కగా చేసుకుని కర్ణాటకలో తిష్టవేయాలని అది వేసిన జిత్తులమారి ఎత్తులను కన్నడిగులు చిత్తు చేశారు. మోడీ ప్రభ మసకబారిపోయిందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఓటమికి ఇదొక సంకేతమని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. పాలనా వైఫల్యాలు, అధికార దుర్వినియోగం, అవినీతిని దాచిపెట్టి, బిజెపి చేసిన ప్రచారాన్ని ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. అవినీతి ఊబిలో కూరుకుపోయిన బిజెపిని చావుదెబ్బ కొట్టి విలక్షణమైన తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ లభించడంతో బిజెపి బి ప్లాన్ అట్టర్‌ఫ్లాప్ అయింది. కర్ణాటక పట్టణ ప్రాంతాలలో బిజెపి తన పట్టును కొంతమేర నిలుపుకున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల ప్రజానీకం మాత్రం కాంగ్రెస్‌కే జై కొట్టారు. 1990 తర్వాత ఏ పార్టీకీ ఇవ్వనంత మెజారిటీ ఇచ్చి అధికారాన్ని కట్టబెట్టారు. 'కింగ్ మేకర్ కాదు. మేమే కింగ్ అవుతాము' అంటూ బీరాలు పలికిన జెడి (ఎస్) నేత కుమారస్వామి ఆశలు అడియాసలయ్యాయి. ఆ పార్టీ ప్రస్తుతం ఉన్న స్థానాలను కూడా కోల్పోయింది. కుమారస్వామి కుమారుడు నిఖిల్ సైతం ఓటమి చెందారు. ఆ పార్టీ ఓటుబ్యాంకును కాంగ్రెస్ భారీగా కొల్లగొట్టింది. మరోవైపు బళ్లారి ప్రాంతంలో తన ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని యత్నించిన గాలి జనార్ధనరెడ్డికి ఆశాభంగం తప్పలేదు. ఆయన మినహా ఆయన ఏర్పాటు చేసిన పార్టీ కెఆర్‌పిపిలో ఒక్కరూ గెలవలేదు. చివరికి గాలి సతీమణి కూడా ఓడిపోయారు. అయితే జనార్ధనరెడ్డి బిజెపి ఓట్లను చీల్చి ఆ పార్టీ విజయావకాశాలను దారుణంగా దెబ్బ తీశారు. ఒక్క కోస్తా ప్రాంతంలో మినహా బిజెపి ఎక్కడా ప్రభావం చూపలేకపోయింది. పైగా ఆ పార్టీ 31 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. కర్ణాటక ఎన్నికలలో బరిలో దిగిన ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్క సీటూ దక్కించుకోలేక చతికిలపడింది. ఆ పార్టీకి 209 సీట్లలో డిపాజిట్లు గల్లంతయ్యాయి. శాసనసభాపక్ష నేతను ఎన్నుకునేందుకు కర్నాటక పిసిసి ఆదివారం సమావేశం అవుతుంది. హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందంటూ ఎగ్జిట్‌పోల్స్ వేసిన అంచనాలను మించి కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీ సాధించి అధికారాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్న కర్ణాటకలో కాంగ్రెస్ 136 సీట్లు సాధించి తిరుగులేని ఆధిక్యాన్ని కనబరచింది. బిజెపి 65 స్థానాలకే పరిమితమైంది. జెడి (ఎస్)కు 19, ఇతరులకు నాలుగు సీట్లు వచ్చాయి. ప్రాంతాల వారీగా చూస్తే హైదరాబాద్ కర్ణాటకలో కాంగ్రెస్‌కు 19, బిజెపికి 9 స్థానాలు లభించాయి. పాత మైసూర్‌లో కాంగ్రెస్‌కు 34, బిజెపికి 5 సీట్లు వచ్చాయి. ఆ ప్రాంతంపై గంపెడాశలు పెట్టుకున్న జెడి (ఎస్) 14 సీట్లకే పరిమితం కావాల్సి వచ్చింది.

మిగతా వివరాలు, కథనాలు 2లో

### పేదల చేతిలో క్రోనీ కేపిటలిస్టుల ఓటమి

క్రోనీ క్యాపిటలిస్టుల బలం ఒకవైపు.. పేద ప్రజల శక్తి మరోవైపు నిలిచాయి. పేద ప్రజలు క్రోనీ కపిటలిస్టులను ఓడించారు. ఇది ఇక అన్ని ఎన్నికల్లోనూ పునరావృతమవుతుంది. దేశ ప్రజలు విద్వేషాన్ని ఓడించారు. ప్రేమను గెలిపించారు. గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు. ఖర్గే, నేను చేసిన ఐదు గ్యారెంటీల హామీని నిలబెట్టుకుంటాం.

– ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ

### బిజెపి ఓటమికి నాదే బాధ్యత

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలవడానికి పూర్తి బాధ్యత నేనే తీసుకుంటున్నా. మేం ఓడిపోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. వాటి మీద విశ్లేషించి పరిష్కరించుకుంటాం. వచ్చే పార్లమెంట్ ఎన్నికలకల్లా పార్టీని మళ్లీ బలోపేతం చేస్తాం.

– బసవరాజ్ బొమ్మై, సిఎం

### బిజెపికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక తీర్పు : సిపిఎం

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని రాష్ట్ర ప్రజలు నిర్ణయాత్మకంగా తిరస్కరించారని, బిజెపి ప్రభుత్వం పాల్పడిన దారుణమైన అవినీతి, అసమర్ధపాలన తాలుకూ ఫలితమే ఈ ఓటమి అని సిపిఎం పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో విమర్శించింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని మోడీ నేతృత్వంలో సాగిన తీవ్రమైన మత ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని ఈ తీర్పు రుజువు చేసింది. ప్రభుత్వం పట్ల తీవ్రంగా వున్న వ్యతిరేకత కాంగ్రెస్‌కు బాగా కలిసి రావడంతో అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించింది. బిజెపికి వ్యతిరేకంగా బలమైన తీర్పునిచ్చిన కర్ణాటక ప్రజలను పొలిట్‌బ్యూరో అభినందించింది.

### కర్ణాటక ప్రజలకు అభినందనలు

- ద్రోహం చేసిన బిజెపితో చెలిమి వద్దు
- టిడిపి, జనసేనకు వద్దే హితవు

2

నిరసన కారులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## అమరావతిలో రెండో రోజూ ఉద్రిక్తత

- తుళ్లూరులో రైతుల పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు
- జడ శ్రావణ్‌కుమార్ సహా పలువురు అరెస్టు

● లోపలి పేజీలో.. ●

## మండుతున్న ఎండలు

- నేడు 136 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు
- మూడు రోజులు అధిక ఉష్ణోగ్రతలు నమోదు

# పరిహారానికీ లంచం!

- రూ.లక్ష వరకూ సమర్పించుకోవాల్సిన దుస్థితి
- బాధిత రైతు కుటుంబాల ఆవేదన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

అన్నదాతల ఆత్మహత్యలు సమాజానికి చేటు కాగా ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న అరకొర పునరావాస ప్యాకేజీకి లంచాలు మేసే రాబందులుండటం వ్యవస్థకు కళంకం. సాగు గిట్టుబాటుకాక, అప్పుల బాధతో వ్యవసాయం సాగించలేక బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం రూ.ఏడు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. సవాలక్ష షరతులు దాటుకొని పరిహారానికి అర్హత సాధించాక, సదరు ఆర్థిక సహాయం ఇవ్వాలంటే బాధిత కుటుంబం విధిగా రూ.50 వేల నుంచి లక్ష వరకు లంచం ముట్టజెప్పాలి. వ్యవసాయ, రెవెన్యూ, ఇతర అధికారులు ఆ మొత్తాన్నీ వాటాలు వేసుకుంటున్నారు. లంచం అందితేనే ఎక్స్‌గ్రేషియా రైతుల బ్యాంక్ ఖాతాలో జమవుతుంది. రాష్ట్రంలో చాలా చోట్ల ఇదే తంతు నడుస్తోందని ఆరోపణలొస్తున్నాయి. మరీ ముఖ్యంగా శ్రీసత్యసాయి జిల్లాలో లంచాల బాగోతం ఒక 'పద్ధతి' ప్రకారం సాగుతున్నట్లు సమాచారం.

267 కేసులకు పరిహారం

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు గత టిడిపి ప్రభుత్వం రూ.5 లక్షల ప్యాకేజీ ఇవ్వగా, వైసిపి ప్రభుత్వం వచ్చాక రూ.7 లక్షలు చేసింది. ఎవరికి ఎక్స్‌గ్రేషియా వచ్చేదీ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఆధార్, రేషన్‌కార్డు, రైతు లేక కౌలు రైతు అన్న గుర్తింపు, బ్యాంక్ అకౌంట్, పోస్టుమార్టం రిపోర్టు, ఎఫ్ఐఆర్, ఇటువంటివెన్నో ఉండాలి. అధికారులతో కూడిన త్రీమెన్ కమిటీ రైతు ఆత్మహత్యగా గుర్తించాలి. చాలా చోట్ల కౌలు రైతుల, వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు సాంకేతిక కారణాలతో అర్హత పొందట్లేదు. రైతు ఆత్మహత్యల ఎక్స్‌గ్రేషియా కోసం ప్రభుత్వం ఏడాదికి బడ్జెట్‌లో రూ.20 కోట్లు కేటాయిస్తోంది. ఆత్మహత్యల సంఖ్యతో సంబంధం లేకుండా అందుబాటులో ఉన్న నిధులకు తగ్గట్టు పేమెంట్స్ జరుగుతున్నాయి. 2022-23లో రాష్ట్ర వాప్తంగా 267 ఆత్మహత్యలకు రూ.18.69 కోట్లు చెల్లించారు. ఈ చెల్లింపుల్లో చాలా మట్టుకు బాధిత రైతు కుటుంబాలు లంచాలిచ్చారని విమర్శలున్నాయి.

### వ్యవస్థలు ఉన్నా సరే...

పాలనలో పారదర్శకత, ఇంటి వద్దకే పరిపాలన నినాదంతో గ్రామ సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను సర్కారు తెచ్చింది. ప్రభుత్వంలో ఎక్కడా అవినీతిని సహించబోమంటూ 'ఎసిబి'కి సామాన్యులు సైతం ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్లు పెట్టింది. మరోవైపు సమస్యల పరిష్కారం కోసం వారం వారం 'స్పందన' నిర్వహిస్తోంది. ప్రజల సమస్యలు వినేందుకు తాజాగా 'జగనన్నకు చెపుదాం' అనే కార్యక్రమం ప్రారంభించింది. ఇన్ని వ్యవస్థలు ఉన్నప్పటికీ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలు తమకు వచ్చే ప్యాకేజీ కోసం పెద్ద మొత్తంలో లంచాలు ఇచ్చుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు ఆత్మహత్యలు ఎక్కువ జరిగిన రాయలసీమలోని శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన ఒక ఉన్నతాధికారి తనకు రూ.30 వేలిస్తేనే... అంటున్నారని రైతు కుటుంబాలు వాపోతున్నాయి. జిల్లాలో 12 ఆత్మహత్యలు జరగ్గా పదింటికి ఈ విధంగానే ముడుపులు వసూలు చేశారని ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో చాలా చోట్ల రైతు ఆత్మహత్యలు కొంత మందికి పండగగా మారడం దారుణం.

# జాతీయ విద్యా విధానంపై ఐక్య పోరాటం

- 12 విద్యార్థి సంఘాల పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)కి వ్యతిరేకంగా ఐక్య విద్యార్థి పోరాటానికి విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. శనివారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో జరిగిన సన్నాహక సమావేశానికి దేశంలోని పది ప్రముఖ విద్యార్థి సంఘాలు హాజరయ్యాయి. ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న విద్య కేంద్రీకరణ, కాషాయీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా ఐక్య విద్యార్థి ఉద్యమం ప్రాముఖ్యతను చర్చించారు. విద్యా విధానంలో రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే, విద్యార్థి వ్యతిరేక ఎన్ఇపి విధానాన్ని అప్రజాస్వామికంగా అమలు చేయడాన్ని నిరసిస్తూ ఉమ్మడి ఆందోళన చేపట్టాలని సంఘాల నేతలు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఫీజుల పెంపు, పాఠశాలల మూసివేత, ఉపకార వేతనాల కోత, నిరుద్యోగం, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం, కేంద్ర విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు, ఒకే భాష, సంస్కృతి అమలు వంటి పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. సన్నాహక కమిటీ ఐక్య విద్యార్థి ఉద్యమం కోసం డిమాండ్ల చార్టర్‌ను తయారు చేయడానికి ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

దేశం కోసం ప్రత్యామ్నాయ ప్రగతిశీల, శాస్త్రీయ, లౌకిక, ప్రజాస్వామ్య విద్యా ఎజెండాను సిద్ధం చేయడంపై సమావేశంలో చర్చించారు. ఎన్ఇపి అప్రజాస్వామిక అమలును ప్రతిఘటించడానికి ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య, ప్రగతిశీల, లౌకిక విద్యార్థి ఉద్యమాల ఉమ్మడి వేదికలను ఏర్పాటుచేయాలని నాయకులు నిర్ణయించారు. ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వి.పి.సాను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మయూఖ్ బిస్వాస్, ఆదర్శ్ ఎం. సాజీ (ఎస్ఎఫ్ఐ), విక్కీ మహేశ్వర్, ఇంజమాముల్ హసన్, ఎండి అమీనుయేల్ హసన్ (ఏఐఎస్ఎఫ్), నితీష్ గౌర్ (ఎన్ఎస్‌యుఐ), ప్రసేన్‌జిత్ (ఏఐఎస్ఏ), ఎజియరాసన్, ఎస్. మోహన్ (డిఎంకె విద్యార్థి విభాగం), ఎం.డి. సఫివుల్లా (పిఎస్‌యు), గౌతమ్ కెఆర్ (ఏఐఎస్‌బి), అరవింద్ బి, కలియపరుమాల్ (ఎస్ఎఫ్‌డి), ఏఐఎస్‌బి, సివైఎస్ఎస్, స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ద్రవిడియన్ నేతలు పాల్గొన్నారు. విద్యార్థి ఐక్య పోరాటాల్లో భాగస్వామ్యమవుతామని సిఆర్‌జెడి, సమాజ్‌వాదీ ఛత్ర సంఘర్ష్, పిఎస్ఎఫ్ సంఘాలు ప్రకటించాయి.

# రుషికొండ బీచ్‌కి బ్లూ ఫ్లాగ్

- పర్యావరణ సమతుల్యత, పర్యాటకుల భద్రతకు దక్కిన గౌరవం

ప్రజాశక్తి- మధురవాడ (విశాఖపట్నం)

విశాఖలోని రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందింది. దేశంలోని 12 బీచ్‌లలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ సర్టిఫికేషన్ పొందిన ఏకైక బీచ్‌గా నిలిచింది. పర్యావరణ సమతుల్యత, పర్యాటకుల భద్రత వంటి అంశాల ప్రమాణికంగా ఈ సర్టిఫికేషన్ లభించింది. ఈ మేరకు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన రుషికొండ బీచ్ వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, బ్లూ ఫ్లాగ్ ఇండియా ఆపరేటర్ డాక్టర్ శ్రీజీ కురుప్‌లతో కలిసి బ్లూ ఫ్లాగ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎపిలో బ్లూ ఫ్లాగ్ పొందిన తొలి బీచ్ ఇదేనని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని బీచ్‌లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామన్నారు. పర్యాటకులకు కల్పించాల్సిన భద్రత, సౌకర్యాలు, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. జాయింట్ కలెక్టరు కెఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ రుషికొండ తీరంలో పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్నిరకాల చర్యలూ చేపట్టామన్నారు. సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ వి.మణిరామ్ పాల్గొన్నారు.

రుషికొండ బీచ్‌లో బ్లూ ఫ్లాగ్‌ను ఆవిష్కరిస్తున్న జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

# 100 రోజులు.. 100 చెల్లింపులు

- అన్‌క్లైమ్‌డ్ డిపాజిట్ల పరిష్కారానికి ఆర్‌బిఐ చర్యలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

బ్యాంకుల్లో మురిగిపోతున్న అన్‌క్లయిమ్డ్ డిపాజిట్లను సంబంధిత ఖాతాదారులకు, లేదా వారి సంబంధికులకు చెల్లించేందుకు వీలుగా రిజర్వు బ్యాంకు ప్రత్యేక కార్యాచరణకు నడుంబిగించింది. '100 రోజులు..100 చెల్లింపులు' (100 డేస్..100 పేస్) పేరిట నిర్వహించే ఈ కార్యక్రమం వచ్చే జూన్ 1 నుంచి ప్రారంభం కానుంది. బ్యాంకు సేవింగ్స్ లేదా కరెంటు ఖాతాల్లో పదేళ్ల పాటు ఎటువంటి లావాదేవీలు నిర్వహించకపోయినా, అందులోని సొమ్మును ఎవ్వరూ క్లయిమ్ చేయకపోయినా అటువంటి ఖాతాల్లోని సొమ్మును అన్‌క్లయిమ్డ్ డిపాజిట్లుగా ఆర్‌బిఐ వర్గీకరిస్తోంది. సాధారణంగా ఈ నిధులను మదుపుదారుల విద్య, అవగాహన (డిఇఎ) ఖాతాకు మళ్లిస్తారు. అయితే ఈ సొమ్ము యేటికేడూ పెరిగిపోతోంది. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బ్యాంకులు తమతమ పరిధిలోని అన్‌క్లయిమ్డ్ ఖాతాల్లో అతిపెద్ద మొత్తమున్నవాటిలో తొలి 100 ఖాతాలను గుర్తించి, ఆ ఖాతాలకు సంబంధించినవారిని ట్రేస్ చేసి చెల్లింపులు చేయాలని ఆర్‌బిఐ ఆదేశించింది.

# ఇంగ్లండ్‌లో రైల్వే డ్రైవర్ల సమ్మె

లండన్ : ఇంగ్లండ్‌వ్యాప్తంగా 15 రైల్వే కంపెనీల డ్రైవర్లు సమ్మెకు దిగారు. రైల్వే డ్రైవర్ల యూనియన్ అస్లెఫ్ నేతృత్వంలో సాగుతున్న ఈ సమ్మెతో చాలాచోట్ల రైలు సర్వీసులు స్తంభించిపోయాయి. వేతనాలపై ప్రభుత్వంతో వారికి సుదీర్ఘంగా వివాదం సాగుతోంది. కరోనా సమయంలో రైల్వే కార్మికులు చేసిన త్యాగాలను గుర్తించాలని వారు కోరుతున్నారు. నాలుగేళ్ల పాటు వేతన పెంపు జరగలేదని, ఇప్పటికైనా వేతనాలు పెంచాలని వారు పట్టుపడుతున్నారు. అస్లెఫ్ యూనియన్‌తోపాటు ఆర్ఎంటి సభ్యులు కూడా శనివారం విధులను బహిష్కరించారు. జనవరి ప్రారంభం నుండి మంత్రులు కనీసం యూనియన్ అధికారులను కూడా కలవలేదని అస్లెఫ్ అధ్యక్షుడు మైక్ వేలన్ వెల్లడించారు. సమ్మెలో భాగంగా మాంచెస్టర్, లివర్‌పూర్‌ల్లో పికెటింగ్‌లు నిర్వహించారు. వాటిల్లో పాల్గొన్న వేలన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిపాదించిన 8శాతం వేతన పెంపును తిరస్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వం మెరుగైన డీల్‌తో వచ్చే వరకు తమ పోరాటం ఆగదని ఆయన చెప్పారు. "మమ్మల్ని తిరిగి విధుల్లోకి వచ్చేలా చేయాలని ప్రభుత్వం అనుకుంటోంది. లేదా మేం సమ్మెను విరమిస్తామని భావిస్తోంది. కానీ అవేమీ జరగవు." అని ఆయన స్పష్టం చేశారు. సెంట్రల్ లండన్‌లోని పెడింగ్టన్ స్టేషన్ వద్ద జరిగిన పికెట్‌లో గ్రేట్ వెస్ట్రన్ రైల్వే వర్కర్ నరిందర్ రాయ్ మాట్లాడుతూ, ఈ తరుణంలో దేశ ప్రజలు తమతో వున్నారని అన్నారు. డాక్టర్లు, నర్సులు, బస్సు డ్రైవర్లు, రైల్వే డ్రైవర్లు ఇలా అందరూ సమ్మె బాటలో వున్నారని అన్నారు. తాము చేసిన త్యాగాలను గుర్తించాలనే కోరుతున్నామని చెప్పారు.



రైల్వే డ్రైవర్ల సమ్మెతో నిర్మానుష్యంగా మారిన లండన్‌లో ఒక స్టేషన్

## కర్ణాటక గెలుపు దేశ రాజకీయాలకు మలుపు

- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**
కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు దేశ రాజకీయాలకు ఒక మలుపు అని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి అన్నారు. శనివారం గుంటూరులోని హిందూ కళాశాల వద్ద జరిగిన విజయోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటకలో వచ్చిన ఫలితాలే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతోందని చెప్పారు. కర్ణాటకలో ప్రతి పనికి బిజెపి నాయకులు 40 శాతం కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. అందువల్లే ఆ పార్టీని చిత్తుగా ఓడించారని తెలిపారు. పలు రాష్ట్రాల్లో బిజెపి ఓడిపోయినా ఇతర పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అక్రమంగా అధికారంలో కొనసాగుతోందన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లింగం శెట్టి ఈశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాన్, మాజీ ఉడా చైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుతున్న బిజెపి ప్రాభవం

- సగం రాష్ట్రాలు, యూటీలు ప్రతిపక్షాలవే

**న్యూఢిల్లీ :** కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండగా రాష్ట్రాలలో దాని ఉనికి తగ్గుతోంది. అయినప్పటికీ పరిమితమైన ఉనికితోనే అది రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రతిపక్ష ప్రభుత్వాలపై పెత్తనం చెలాయించాలని చూస్తోంది. ఇందుకోసం గవర్నర్లను ప్రయోగిస్తోంది. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది. ఇప్పుడు కర్ణాటకలో బిజెపి అధికారం కోల్పోవడంతో, దాని పాలనలో ఉన్న రాష్ట్రాల సంఖ్య మరింత తగ్గింది. పైగా ఇప్పుడు ఆ పార్టీ దక్షిణాది నుండి దాదాపుగా అదృశ్యమై పోయింది. దేశంలో 28 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. కర్ణాటక ఓటమితో ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంఖ్య సగానికి సగం... అంటే 15కు పడిపోయాయి. అయితే వీటిలో కోటికి పైగా జనాభా ఉన్న ఏడు పెద్ద రాష్ట్రాలు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 45% జనాభా మాత్రమే బిజెపి పాలనలో ఉంది. వీటిలో కూడా రెండు పెద్ద రాష్ట్రాలు... మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో బిజెపి ప్రభుత్వాలు ఉన్నప్పటికీ ఆ పార్టీ ఆ రాష్ట్రాల ఎన్నికలలో విజయం సాధించలేదు. అక్కడ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఫిరాయింపులను ప్రోత్సహించడం ద్వారా కూల్చి అధికారాన్ని పొందింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఏకైక కారణంతోనే ఈ పని చేయగలిగింది. ఈ రెండు రాష్ట్రాలనూ మినహాయిస్తే బిజెపి వాటా 30 శాతానికి తగ్గుతుంది.

**ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006**

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.
94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,**
**ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,**
**అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,**
**గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
**editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

# కన్నడనాట కాంగ్రెస్ హవా

## విద్వేష రాజకీయాలకు చెంప పెట్టు

అసెంబ్లీ ఎన్నికల విజయంతో కాంగ్రెస్ శ్రేణుల ఆనందోత్సాహాలు

**బెంగళూరు :** ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు మించి సీట్లు గెలుచుకోవడం ద్వారా కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ సొంతంగా ప్రభుత్వ ఏర్పాటు చేయబోతోంది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్న కర్ణాటకలో కాంగ్రెస్ 136 సీట్లు సాధించి తిరుగులేని ఆధిక్యాన్ని కనబరచింది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లభించిన అసెంబ్లీ సీట్లు 80 సీట్లు కాగా, ఈ సారి తన బలాన్ని గణనీయంగా పెంచుకుంది. గత సారి 104 సీట్లు సాధించిఏన బిజెపి ఈ సారి 65 సీట్లకే పరిమితమైంది. గత సారి 40 సీట్లు సాధించి కింగ్ మేకర్‌గా వ్యవహరించిన జెడి (ఎస్) ఈసారి 19 సీట్లతో సరిపుచ్చుకోవాల్సి వచ్చింది, ఇతరులకు నాలుగు సీట్లు దక్కాయి.. ప్రాంతాల వారీగా చూస్తే హైదరాబాద్ కర్ణాటకలో కాంగ్రెస్‌కు 19, బిజెపికి 9 స్థానాలు లభించాయి. పాత మైసూర్‌లో కాంగ్రెస్‌కు 34, బిజెపికి 5 సీట్లు వచ్చాయి. ఆ ప్రాంతంపై గంపెడాశలు పెట్టుకున్న జెడి (ఎస్) 14 సీట్లకే పరిమితం కావాల్సి వచ్చింది. ముంబయి కర్ణాటక ప్రాంతంలో కాంగ్రెస్‌కు 33, బిజెపికి 16 సీట్లు రాగా, మధ్య కర్ణాటకలో కాంగ్రెస్‌కు 26, బిజెపికి 6 స్థానాలు దక్కాయి. ఒక్క కోస్తా కర్ణాటక ప్రాంతంలో మాత్రం బిజెపి తన ఆధిపత్యాన్ని నిలుపుకుంది. అక్కడ బిజెపికి 12 సీట్లు రాగా, కాంగ్రెస్‌కు 8 సీట్లు లభించాయి. గ్రేటర్ బెంగళూరులో రెండు పార్టీలకూ చెరో 16 స్థానాలు వచ్చాయి. బసవరాజ్ బొమ్మై కేబినెట్‌లోని 11 మంది మంత్రులు పరాజయం పాలయ్యారు. మంత్రి సోమన్న తాను పోటీ చేసిన రెండు స్థానాలలోనూ ఓడిపోయారు.

గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలలో బిజెపి ఓట్ల శాతం (36 శాతం)లో పెద్దగా మార్పు రానప్పటికీ సీట్లను మాత్రం భారీగా కోల్పోయింది. జెడి (ఎస్) కోల్పోయిన ఐదు శాతం ఓట్లను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. కాంగ్రెస్‌కు 43 శాతం ఓట్లు, జెడి (ఎస్)కు 13.3 శాతం ఓట్లు లభించాయి. కర్ణాటకలో విద్వేషానికి తెర పడిందని, ప్రేమకు ద్వారాలు తెరుచుకున్నాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రేమతోనే ఎన్నికలలో పోరాడామని చెప్పారు. ఇది దేశాన్ని ఏకం చేసే విజయమని ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ తెలిపారు. కర్ణాటక పోరులో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి ప్రధాని మోడీ శుభాకాంక్షలు చెప్పారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించడానికి ఈ ఫలితాలు నాంది అని మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. పార్టీ నేతల ఉమ్మడి కృషి వల్లనే విజయం సాధించామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చెప్పారు. ఈ విజయం గాంధీ కుటుంబానికే అంకితమని పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ తెలిపారు. తన నాయకత్వంపై నమ్మకం ఉంచినందుకు సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి బొమ్మై ఓటమిని అంగీకరించారు. ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. విజయానికి ఎంతగా కృషి చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఫలితాలను విశ్లేషించుకొని, రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం పని చేస్తామని చెప్పారు. జెడి (ఎస్) నేత కుమారస్వామి కూడా ఓటమిని అంగీకరించారు. గతంలో కూడా తాము పరాజయాలు చవిచూశామని చెప్పుకొచ్చారు.

## బిజెపికి లింగాయత్‌ల దెబ్బ!

**బెంగళూరు :** సంప్రదాయంగా బిజెపికి అండగా నిలుస్తున్న లింగాయత్ వర్గం ఈ సారి ఆ పార్టీని కోలుకోలేని దెబ్బతీసింది. చివరి నిమిషంలో ముస్లిం వెనుకబడిన వర్గాల వారి నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేసి, రెండు శాతం లింగాయతులకు, మరో రెండు శాతం వొక్కలిగలకు కేటాయించాలని బిజెపి సర్కారు నిర్ణయించింది. ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న ఈ అంశం కూడా లింగాయతుల అసంతృప్తిని చల్లార్చలేకపోయింది. కన్నడ ప్రజల్లో 17 శాతం ఉన్న లింగాయత్‌లు 78 స్థానాల్లో ప్రభావం చూపిస్తారు. అయతే ఈ సారి ఈ స్థానాల్లో 54 చోట్ల కాంగ్రెస్ గెలవగా, బిజెపి 19 స్థానాలకే పరిమితమైంది. లింగాయత్ వర్గానికి చెందిన యడియూరప్పను బలవంతంగా సీఎం కుర్చీ నుంచి దించడం, మాజీ సిఎం జగదీష్ షెట్టర్ బిజెపి నుంచి బయటకు వెళ్లేలా చేయడం ఆ పార్టీని దెబ్బతీసింది. సిఎం బొమ్మై ఆ వర్గానికి చెందిన వ్యక్తి అయినా పెద్దగా ప్రభావం చూపలేదు.

### "సోనియా గాంధీ మాటిచ్చినట్లే".. డికె శివకుమార్ కన్నీరు..

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. తాను జైలులో ఉన్న సమయంలో.. సోనియా గాంధీ జైలుకు వచ్చి పరామర్శించడం మరిచిపోలేదని ఆయన భావోద్వేగానికి గురై, కంటతడి పెట్టుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి విజయం అందిస్తానని సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి, ప్రియాంకాగాంధీకి, మల్లికార్జున ఖర్గేకి తాను హామీ ఇచ్చానని, సోనియాగాంధీ నన్ను జైలులో పరామర్శించడం మరిచిపోలేదని ఆయన విలేకరులతో అన్నారు. ముఖ్యమంత్రి పదవికి పోటీదారుగా ఉన్న డికె శివకుమార్.. కాంగ్రెస్ కార్యాలయమే మా దేవాలయం అని, కాంగ్రెస్ కార్యాలయంలో మా తదుపరి కార్యాచరణ ఉంటుందని వెల్లడించారు. ఇది తన ఒక్కడి విజయం కాదని సమిష్టి విజయమని అభివర్ణించారు.

**కర్ణాటక ప్రజలు మార్పును కోరుకున్నారు : సిద్ధరామయ్య**

ఇది కాంగ్రెస్ పార్టీకి పెద్ద విజయం అని, కర్ణాటక ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఇది ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా వచ్చిన ఆదేశం అని మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు.

## నిరంకుశ రాజకీయాలకు ఓటమి

### బిజెపికి గుణపాఠంపై ప్రముఖుల స్పందన

**బెంగళూరు :** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నిరంకుశ, మత రాజకీయాలకు చెంపపెట్టని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు గెలవాలని కోరుకున్నారని పలువురు ప్రతిపక్ష పార్టీల ప్రముఖులు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ భారీ విజయం నేపథ్యంలో అభినందనలు తెలిపారు.

**2024లో కలిసి పనిచేద్దాం.. : స్టాలిన్**

కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ హర్షం ప్రకటించారు. అద్భుత విజయం సాధించిన కాంగ్రెస్‌కు అభినందనలు తెలిపారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు, రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తు సంస్థల్ని దుర్వినియోగపరచడం, హిందీ భాషను బలవంతంగా రుద్దడం, విచ్చలవిడి అవినీతి తదితర అంశాలు ఓటు వేసే సమయంలో కన్నడ ప్రజల మదిలో ప్రతిధ్వనించాయన్నారు. తమ ఓటు ద్వారా ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెప్పడం ద్వారా కన్నడిగుల పౌరుషాన్ని నిలబెట్టారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ అందరం కలిసి గెలుపు కోసం సమిష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకుందామన్నారు.

**కర్ణాటక ప్రజల తీర్పునకు సెల్యూట్ : మమతాబెనర్జీ**

మార్పు దిశగా నిర్ణయాత్మక తీర్పు వెలువరించిన కర్ణాటక ప్రజలకు సెల్యూట్ అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. 'క్రూరమైన నిరంకుశ రాజకీయాలు ఓడిపోయాయి. ప్రజలు బహుళత్వం, ప్రజాస్వామ్యం గెలవాలని కోరుకున్నప్పుడు.. ఆధిపత్యం చెలాయించే ఏ శక్తి వారిని అణచివేయలేదు. ఇదే రేపటికి గుణపాఠం' అని పేర్కొన్నారు.

**విభజన రాజకీయాలను తిప్పికొట్టారు.. థాంక్స్ : కెటిఆర్**

కేరళ స్టోరీ సినిమా పొరుగు రాష్ట్రమైన కర్ణాటక ప్రజలను ఆకట్టుకోవడంలో ఎలా విఫలమైందో.. అదే విధంగా కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలూ తెలంగాణపై ఎటువంటి ప్రభావం చూపబోవని తెలంగాణ మంత్రి కె.తారక రామారావు అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం నేపథ్యంలో ఆయన ట్వీట్ చేశారు. విభజనవాద రాజకీయాలను తిరస్కరించిన కర్ణాటకవాసులకు థాంక్స్ చెప్పారు. హైదరాబాద్, బెంగళూరుల మధ్య ఆరోగ్యకర పోటీ నెలకొనాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్‌కు శుభాకాంక్షలు చెప్పారు.

**బిజెపి అంతానికి ఆరంభం : అఖిలేష్ యాదవ్**

'బిజెపి నెగిటివ్, మతపరమైన, విభజన, అబద్ధపు ప్రచారాల అంతానికి ఈ ఫలితాలు ఆరంభం. ఇది ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతి, విద్వేషానికి వ్యతిరేకంగా నూతన సానుకూల భారతం ఇచ్చిన కచ్చితమైన ఆదేశం' అని ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ట్వీట్ చేశారు.

**భజరంగ్‌బలి గద బిజెపిపై పడింది.. సంజయ్ రౌత్ వ్యంగ్యాస్త్రం**

కర్ణాటక ఎన్నికల ఫలితాలపై శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) నేత సంజయ్ రౌత్ స్పందించారు. కర్ణాటకలో బిజెపి ఓటమి ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షాల ఓటమేనన్నారు. భజరంగ్ బలి గద బిజెపిపై పడిందంటూ వ్యంగ్యాస్త్రం సంధించారు. కర్ణాటకలో ఫలితాలే.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనూ రిపీట్ అవుతాయన్నారు.

**జమ్ము-కాశ్మీర్‌లో ఎన్నికలకు బిజెపి ధైర్యం చేయదు : ఒమర్ అబ్దుల్లా**

కర్ణాటక ఫలితాలతో బిజెపి ఇప్పుడు జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలను నిర్వహించేందుకు ధైర్యం చేయదని జమ్ము-కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా అన్నారు. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలంటూ నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ తదితర పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

## కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**
కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారితో గెలుపొందడంతో విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో శనివారం ఆ పార్టీ నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని తెలుగువారిలో మంచి చైతన్యం వచ్చిందని, రానున్న సార్వత్రిక, పార్లమెంటు ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయదుందిబి మోగించడం తథ్యమన్నారు. మీడియా సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, విజయవాడ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, లామ్ తాంతియా కుమారి, కొలనుకొండ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ప్రజలకు అభినందనలు

- ఎపికి ద్రోహం చేసిన బిజెపితో చెలిమి వద్దు
- టిడిపి, జనసేనకు వడ్డే హితవు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాజ్యాంగ సూత్రాలను ధిక్కరిస్తూ క్రోనీ క్యాపిటలిస్ట్ పద్ధతిలో ప్రభుత్వ రంగసంస్థలను కారు చౌకగా అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న ప్రధాని మోడీని గద్దెదించేందుకు సాగనున్న పోరాటంలో విజయం సాధించిన కర్ణాటక రైతులు, ప్రజలకు ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు అభినందనలు తెలిపారు. సామాజిక ఉద్యమకారుడు టి లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ నాయకులు నేతి మహేశ్వరరావుతో కలిసి విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రాజ్యాంగ విరుద్ధంగా తీసుకురావడం, స్మార్ట్ విద్యుత్తు మీటర్లను వ్యవసాయ మోటార్లకు బిగించేందుకు ఉవ్విళ్లూరుతుండటాన్ని వ్యతిరేకిస్తూ కర్ణాటక రైతులు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. బిజెపి మన రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని, ముఖ్యంగా ప్రత్యేక హోదా, వెనకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుకు ధారాదత్తం చేసేదిశగా ముందుకు వెళుతోందన్నారు. అమరావతి రాజధాని విషయంలో దోబూచులాడటంతోపాటు, విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధులు, ఆస్తుల పంపకాలను పరిష్కరించకుండా అన్యాయం చేస్తున్నదన్నారు. అటువంటి బిజెపితో కలిసి పోటీ చేయాలని టిడిపి, జనసేన చెబుతుండటం రాజకీయంగా సరికాదన్నారు. జనసేన పార్టీ బిజెపితో తెగదెంపులు చేసుకోవాలని, కమలం పార్టీతో కలవాలన్న యోచనను టిడిపి వీడాలని వారు హితవు పలికారు. రాష్ట్ర శ్రేయస్సు, భావితరాల భవిష్యత్తు కోసం టిడిపి, జనసేన, వామపక్షాలను కలుపుకుని పోటీ చేయాలని సూచించారు.

## కర్ణాటక ఎన్నికల ఫలితాల పట్ల సిపిఎం, సిపిఐ హర్షం

- ప్రాంతీయ పార్టీలు బిజెపితో అంటకాగడం మానాలి

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘోరంగా ఓడిపోవడం పట్ల సిపిఎం, సిపిఐ రాష్ట్ర కమిటీలు హర్షం వ్యక్తం చేశాయి. బిజెపి నిరంకుశ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పును, దీన్ని గుణపాఠంగా తీసుకుని మన రాష్ట్రంలో కూడా ప్రధాన రాజకీయ పార్టీలు అవకాశవాదంతో బిజెపితో అంటకాగడం మానుకుని ఆంధ్రప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని కోరాయి. ఈ మేరకు సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి శ్రీనివాసరావు, కె రామకృష్ణ శనివారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన అవకాశవాదంతో బిజెపితో కలిసి అంటకాగుతున్నాయని విమర్శించారు. మోడీని ప్రసన్నం చేసుకోవడానికి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ దాడులకు భయపడి ఏం చెప్పినా తాళం వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కంటే వారి స్వప్రయోజనాలకే విలువ ఇస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లోనూ మత ఘర్షణలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్న బిజెపికి ఆ పార్టీల నాయకులు మద్దతిస్తున్నారని విమర్శించారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలతోనైనా పార్టీలు కళ్లు తెరవాలని, బిజెపి చేస్తున్న మోసాన్ని, రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని నిలదీయాలని, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పూనుకోవాలని కోరారు. దేశ రాజకీయాల్లో ఈ ఫలితాలు ఒక మలుపని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి నిరంకుశ పాలనకు ఘోరీ కట్టడానికి కర్ణాటక ఎన్నికల ఫలితాలే నాందని తెలిపారు. ఇప్పటికే మహారాష్ట్రలో అనైతికంగా శివసేన ప్రభుత్వాన్ని కూల్చడంపై గవర్నరు, స్పీకరుకు సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టిందని, రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని నిలదీయాలని కోరారు.

## బాగేపల్లిలో సిపిఎంకు మూడవ స్థానం

**ప్రజాశక్తి - అనంతపురం ప్రతినిధి**
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం ఎదురొడ్డి పోరాడింది. ఈ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో పోటీ చేసింది. ఎన్నికల పక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సిపిఎం అభ్యర్థులకు ప్రత్యర్థి పార్టీలు అనేక ఆటంకాలు, అవరోధాలను సృష్టించినా ఎదురొడ్డి పోరాడారు. బాగేపల్లిలో త్రిముఖపోరు నడిచింది. ఎన్నికల ముందు బాగేపల్లి సిపిఎం అభ్యర్థి అనిల్ కుమార్‌పై ప్రత్యర్థులు విషప్రచారం చేశారు. ఆయన పోటీ నుంచి తప్పుకున్నారంటూ ప్రచారం చేశారు. అయినప్పటికీ ఆయన ఎన్నికల క్షేత్రంలో పోరాడి మూడవ స్థానంలో నిలిచారు. డాక్టర్ అనిల్‌కుమార్‌కు 19,621 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెసు అభ్యర్థి సుబ్బారెడ్డి గెలుపొందారు. కెజిఎఫ్ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి తంగరాజుకు 1008 ఓట్లు వచ్చాయి. కెఆర్‌పురా సిపిఎం అభ్యర్థి ఎం.నంజేగౌడకు 1220, గుల్బర్గా రూరల్ సిపిఎం అభ్యర్థి పాండురంగ మన్వీకర్‌కు 822 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎంకు 0.06 శాతం ఓట్లు వచ్చాయి.

## బిజెపికి భారీషాక్

(మొదటిపేజీ తరువాయి)

ముంబయి కర్ణాటక ప్రాంతంలో కాంగ్రెస్‌కు 33, బిజెపికి 16 సీట్లు రాగా, మధ్య కర్ణాటకలో కాంగ్రెస్‌కు 26, బిజెపికి 6 స్థానాలు దక్కాయి. ఒక్క కోస్తా కర్ణాటక ప్రాంతంలో మాత్రం బిజెపి తన ఆధిపత్యాన్ని నిలుపుకుంది. అక్కడ బిజెపికి 12 సీట్లు రాగా, కాంగ్రెస్‌కు 8 సీట్లు లభించాయి. గ్రేటర్ బెంగళూరులో రెండు పార్టీలకూ చెరో 16 స్థానాలు వచ్చాయి. బసవరాజ్ బొమ్మై కేబినెట్‌లోని 11 మంది మంత్రులు పరాజయం పాలయ్యారు. మంత్రి సోమన్న తాను పోటీ చేసిన రెండు స్థానాలలోనూ ఓడిపోయారు.గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలలో బిజెపి ఓట్ల శాతంలో (35.9%) పెద్దగా మార్పు రానప్పటికీ సీట్లను మాత్రం భారీగా కోల్పోయింది. 104 స్థానాల నుంచి 65 స్థానాలకు పడిపోయింది. అంటే 39 స్థానాలను కోల్పోయింది. జెడిఎస్ 37 స్థానాల నుంచి 19 సీట్లకు పడిపోయింది. అంటే 18 సీట్లను కోల్పోయింది. కాంగ్రెస్ 78 స్థానాల నుంచి 136 సీట్లకు ఎగబాకింది. జెడి (ఎస్) కోల్పోయిన ఐదు శాతం ఓట్లను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. కాంగ్రెస్‌కు 43% ఓట్లు, జెడి (ఎస్)కు 13.3% ఓట్లు లభించాయి. కర్ణాటకలో విద్వేషానికి తెర పడిందని, ప్రేమకు ద్వారాలు తెరుచుకున్నాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రేమతోనే ఎన్నికలలో పోరాడామని చెప్పారు. ఇది దేశాన్ని ఏకం చేసే విజయమని ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ తెలిపారు. కర్ణాటక పోరులో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి ప్రధాని మోడీ శుభాకాంక్షలు చెప్పారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించడానికి ఈ ఫలితాలు పునాది రాయిగా ఉపయోగపడతాయని మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. పార్టీ నేతల ఉమ్మడి కృషి వల్లనే విజయం సాధించామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చెప్పారు. ఈ విజయం గాంధీ కుటుంబానికే అంకితమని పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ తెలిపారు. తన నాయకత్వంపై నమ్మకం ఉంచినందుకు సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి బొమ్మై ఓటమిని అంగీకరించారు. ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. విజయానికి ఎంతగా కృషి చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఫలితాలను విశ్లేషించుకొని, రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం పని చేస్తామని చెప్పారు. జెడి (ఎస్) నేత కుమారస్వామి కూడా ఓటమిని అంగీకరించారు.

# 11 మంది మంత్రుల ఓటమి

సోమన్న


నగేష్

సుధాకర్

**బెంగళూరు :** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి సిఎం బసవరాజ్ బొమ్మై, 11 మంది మంత్రులు గెలుపొందగా, 11 మంది మంత్రులు ఓటమి పాలయ్యారు. ఈ ఓటమితో బిజెపి ఏకైక దక్షిణాది రాష్ట్రాన్ని కోల్పోయింది. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సిగ్గావ్ నియోజకవర్గం నుండి 35,000 ఓట్లకు పైగా పొంది, 54.95 శాతం ఓట్లతో గెలిచారు.

**ఓడిన మంత్రులు**

వి సోమన్న (గృహ నిర్మాణ శాఖ మంత్రి) వరుణ, చామరాజనగర్ స్థానాల్లో ఓటమి పాలయ్యారు. బళ్లారి నుంచి బిఎస్ శ్రీరాములు (రవాణాశాఖ మంత్రి), చిక్కనాయకనహళ్లి నుంచి మధుస్వామి (న్యాయశాఖ మంత్రి), ముధోల్ నుంచి గోవింద కరజోల్ (నీటిపారుదల శాఖ మంత్రి), చిక్కబళ్లాపూర్ నుంచి కె.సుధాకర్ (ఆరోగ్య, సంక్షేమ శాఖ మంత్రి), హెుస్కోటే నుంచి ఎంటిబి నాగరాజ్ (చిన్న పరిశ్రమల శాఖ మంత్రి), హిరేకెరూరు నుంచి బిసి పాటిల్ (వ్యవసాయశాఖ మంత్రి), బీళగి నుంచి మురుగేశ్ నిరాణి (పరిశ్రమల శాఖ మంత్రి), కెసి నారాయణగౌడ్ (క్రీడలశాఖ మంత్రి), పీట్, తిపూర్ నుంచి బిసి నగేష్ (ప్రాథమిక, మాధ్యమిక శాఖ మంత్రి), నవలగుంద నుంచి శంకర్ పాటిల్ (టెక్స్‌టైల్ శాఖ మంత్రి) ఓడిపోయారు.

**గెలిచిన మంత్రులు**

తీర్థహళ్లి నుంచి అరగ జ్ఞానేంద్ర (హోం మంత్రి), సిహెచ్ అశ్వథనారాయణ (సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి), గడగ్ నుంచి సిసి పాటిల్ (పిడబ్ల్యుడి మంత్రి), ఓ్రాద్ నుంచి ప్రభు చౌహాన్ (పశు సంవర్ధక శాఖ మంత్రి), యశ్వంత్‌పూర్ నుంచి ఎస్‌టి సోమశేఖర్ (సహకార శాఖ మంత్రి), కెఆర్ పురం నుంచి బైరతి బసవరాజ్ (పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి), మహాలక్ష్మి లేఅవుట్ నుంచి గోపాలయ్య (ఎక్సైజ్ శాఖ మంత్రి), నిప్పాణి నుంచి శశికళ జొల్లె (హజ్, వక్ఫ్ శాఖ మంత్రి), సునీల్‌కుమార్ (సాంస్కృతిక శాఖ మంత్రి) కర్కల, రాజరాజేశ్వరి నగర్ నుంచి మునిరత్న నాయుడు (ఉద్యానవనశాఖ మంత్రి), ఎల్లాపూర్ నుంచి శివరామ్ హెబ్బార్ (కార్మికశాఖ మంత్రి)

**రాహుల్ పర్యటించిన మెజారిటీ స్థానాల్లో విజయం**

కర్ణాటకలో కాంగ్రెస్ భారీ విజయానికి రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర'నే కారణం అని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. రాహుల్ గాంధీ యాత్ర వల్లే ఈ స్థాయిలో విజయం వరించిందని రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ చీఫ్, రాజ్యసభ ఎంపీ జైరాం రమేష్ భారత్ జోడో యాత్ర ప్రభావాన్ని తెలిపే స్టాటిస్టిక్స్‌ని ట్వీట్ చేశారు. గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారి మీదుగా కేరళ, కర్ణాటక సహా 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల మీదుగా ఈ యాత్ర జరిగింది. కర్ణాటకలో 20 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా రాహుల్ పాదయాత్ర సాగింది.

తాజాగా ప్రకటించిన ఫలితాల్లో ఈ 20 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 15 స్థానాల్లో విజయం సాధించగా, బిజెపి 2, జెడిఎస్ 3 స్థానాలకే పరిమితమయ్యాయి. 2018 ఎన్నికల్లో ఈ స్థాన్లాల్లో బిజెపి 9, కాంగ్రెస్ 5 స్థానాల్లో గెలుపొందాయి. యాత్రలో కర్ణాటక ప్రజలతో మాట్లాడామని, పార్టీని ఏకం చేయడంతోపాటు క్యాడర్‌ను సమాయత్తం చేశామని, వీటి ద్వారానే మానిఫెస్టోలోని హామీలు, వాగ్దానాలను చర్చించి ఖరారు చేశామని జైరాం రమేష్ ట్వీట్ చేశారు.

# ఏ రీజియన్‌లో ఎంత?

## భారీగా పెరిగిన కాంగ్రెస్ గ్రాఫ్



**బెంగళూరు :** 2023 కర్ణాటక అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీని సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే రాష్ట్రంలోని మొత్తం ఐదు ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ తన ఓట్ షేర్‌ను పెంచుకున్నా.. మూడు ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభావం గణనీయంగా పెరిగింది. మరింత ముఖ్యంగా ముంబయి/కిత్తూర్ కర్ణాటక, మధ్య కర్ణాటకలో కాంగ్రెస్ సత్తా చాటింది. ఇక్కడ మొత్తం 62 స్థానాలకు 44 స్థానాలను 44.9 శాతం ఓట్ షేర్‌తో దక్కించుకుంది. 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ ఓట్ షేర్ 6.2 శాతం, స్థానాలు 24 పెరిగాయి. ఇక్కడ బిజెపి ఓట్ షేర్ 39 శాతానికి దిగజారింది. 2018 ఎన్నికలతో పోలిస్తే బిజెపి 23 సీట్లను నష్టపోయింది. జగదీష్ షెట్టర్, లక్ష్మణ్ సవేది వంటి నాయకులు కాంగ్రెస్‌లో చేరడం ఆ పార్టీకి కలిసివచ్చింది.

దక్షిణ కర్ణాటక, మల్‌నాడ్ రీజన్ (పాత మైసూర్ ప్రాంతంతో కలిసి)లోనూ కాంగ్రెస్ 46 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక్కడ మొత్తంగా 71 సీట్లు ఉన్నాయి. 2018 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్‌కు 25 సీట్లు ఎక్కువగా వచ్చాయి. ఈసారి 40.9 శాతం ఓట్ షేర్ సాధించింది. గత ఎన్నికల కంటే ఇది 6.6 శాతం అధికం. ఈ ప్రాంతంలో జెడి(ఎస్)కు ఈ ఎన్నికల్లో 15 స్థానాలు లభించగా, బిజెపి కేవలం 10 స్థానాలతో సరిపెట్టుకుంది.

కోస్టల్ కర్ణాటకలో బిజెపి ప్రభావం చూపింది. ఇక్కడ మొత్తం 19 స్థానాలకు గాను బిజెపి 12 స్థానాలను గెలుచుకుంది. ఇక్కడ బిజెపి ఓట్ షేర్ 48.6 శాతంగా ఉంది. ఇక్కడ కాంగ్రెస్ 43.2 శాతం ఓట్ షేర్‌తో 6 స్థానాలను గెలుచుకుంది. బెంగళూరు ప్రాంతంలోనూ కాంగ్రెస్ కన్నా బిజెపి ఎక్కువ ప్రభావం చూపింది. బిజెపి 46.1 శాతం ఓట్ షేర్‌తో 15 స్థానాలు సాధించగా, కాంగ్రెస్ పార్టీ 41 శాతం ఓట్ షేర్‌తో 13 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే కాంగ్రెస్ ఓట్ షేర్ 42.9 శాతం, బిజెపి ఓట్ షేర్ 35.9 శాతం, జెడి(ఎస్) ఓట్ షేర్ 13.3 శాతంగా ఉంది.

**ప్రాంతాల వారీగా ఓట్ షేర్ (శాతాల్లో)**

| ప్రాంతాలు | కాంగ్రెస్ | బిజెపి | జెడి(ఎస్) |
|---|---|---|---|
| బెంగళూరు | 41.0 | 46.1 | 7.8 |
| కోస్టల్ కర్ణాటక | 43.2 | 48.6 | 2.0 |
| కల్యాణ కర్ణాటక | 46.4 | 35.8 | 10.6 |
| కిత్తూర్ కర్ణాటక | 44.9 | 39.0 | 5.5 |
| దక్షిణ కర్ణాటక | 40.9 | 25.2 | 26.3 |

**ప్రాంతాల వారీగా విజయం సాధించిన స్థానాలు**

| ప్రాంతాలు | కాంగ్రెస్ | బిజెపి | జెడి(ఎస్) |
|---|---|---|---|
| బెంగళూరు | 13 | 15 | 0 |
| కోస్టల్ కర్ణాటక | 6 | 12 | 1 |
| కల్యాణ కర్ణాటక | 27 | 9 | 3 |
| కిత్తూర్ కర్ణాటక | 44 | 18 | 1 |
| దక్షిణ కర్ణాటక | 46 | 10 | 15 |

ప్రజాశక్తి
www.prajasakti.com



## మండుతున్న ఎండలు

- నేడు 136 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు
- మూడు రోజులు అధిక ఉష్ణోగ్రతలు నమోదు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో ఎండలు తీవ్రరూపం దాల్చాయి. రానున్న మూడు రోజులు ఎండల తీవ్రత అధికంగా నమోదయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం 136 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 173 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశముంది. సోమవారం 153 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మరో 132 మండలాల్లో వడగాడ్పులు ప్రభావం చూపనున్నట్లు సమాచారం. ఈ మేరకు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఇప్పటికే ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రభావిత జిల్లాల యంత్రాంగానికి, సంబంధిత మండల అధికారులకు సూచనలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు విపత్తుల సంస్థ నుంచి హెచ్చరిక సందేశాలు పంపుతున్నారు. మండలాల్లోని ఎండ తీవ్రత, ఇతర సమాచారం కోసం విపత్తుల సంస్థలో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌లో టోల్ ఫ్రీ నెంబర్లు 1070, 112, 18004250101ను సంప్రదించాలని అంబేద్కర్ కోరారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని, డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి ఒఆర్ఎస్ ప్యాకెట్లు, ఇంట్లో తయారు చేసుకునే పానీయాలు లస్సీ, మజ్జిగ, నిమ్మకాయ నీరు, కొబ్బరినీరు తాగాలని సూచించారు.

**నేడు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే మండలాలు**

విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 డిగ్రీల సెల్సియస్ నుంచి 47 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. శ్రీకాకుళం, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 43 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. విశాఖపట్నం, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 40 నుంచి 41 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

## శ్రీశైలం దేవస్థానం గదిలో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాశక్తి- శ్రీశైలం**

శ్రీశైల దేవస్థానం పరిధిలోని గౌరీసదన్‌లో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం చోటచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డి (64) శుక్రవారం రాత్రి శ్రీశైలం చేరుకున్నారు. దేవస్థానం పరిధిలోని గౌరీ సదన్ సముదాయంలో రూమ్ నంబర్ 64లో బస చేశారు. శనివారం ఉదయానికి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అక్కడ పనిచేసే సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సిఐ దివాకర్‌రెడ్డి తమ సిబ్బందితో గౌరీ సదన్‌కు చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతని వద్ద లభించిన ఆధారాలను బట్టి వారి బంధువులకు సమాచారం అందించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## నిరసన గళాలను అణచివేయడం నియంతృత్వమే

- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

నిరసన గళాలు అణచివేస్తాం.. కాళ్ల కింద పడేసి తొక్కుతాం' అంటే అది నియంతృత్వమేనని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ట్విట్టర్‌లో పోస్టు చేశారు. బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్ పట్ల కావలిలో పోలీస్ అధికారి వ్యవహరించిన తీరు పాలకుల మనస్తత్వానికి అద్దం పడుతోందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఈ అణచివేత చర్యలను ఖండిస్తున్నట్లు పవన్‌కల్యాణ్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ అవినీతిపై సురేష్ నిరసనలకు అండగా ఉంటామని తెలిపారు.

# అమరావతిలో రెండో రోజూ ఉద్రిక్తత

- తుళ్లూరులో రైతుల పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు
- జడ శ్రావణ్‌కుమార్ సహా పలువురు అరెస్టు

**ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)**

రాజధాని అమరావతిలో రెండవ రోజూ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్-5 జోన్‌ను వ్యతిరేకిస్తూ జైభీమ్ పార్టీ వ్యవస్థాపకుడు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ శనివారం తుళ్లూరు రైతు దీక్షా శిబిరం నుంచి శాఖమూరులోని బిఆర్ అంబేద్కర్ స్మృతివనం వరకు పాదయాత్రకు పిలుపునిచ్చారు. ఆయనకు సంఘీభావం తెలిపేందుకు అంబేద్కర్ స్మృతివనం వద్దకు రైతులు బయల్దేరగా.. వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీక్షా శిబిరం నుంచి రైతులు, మహిళలు, రైతు కూలీలను బయటకు రాకుండా అడ్డుగా నిలబడ్డారు. ఉదయం 7 గంటలకే భారీగా మోహరించిన పోలీసులు రైతు దీక్షా శిబిరం వద్ద తాళ్లను అడ్డుగా పెట్టి వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. దీంతో రైతులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. తోపులాటలో కొంతమంది మహిళా రైతులు కింద పడిపోయారు. రైతులు కాటా అప్పారావు, పులి చిన్నా మరికొందరు పాదయాత్రను ఆపవద్దని పోలీసులను వేడుకున్నారు. అయినప్పటికీ వారు అడ్డుతొలగకపోవడంతో సహనం కోల్పోయిన రైతులు, మహిళలు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి నేలపై కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం దాదాపు 60 మంది రైతులు, మహిళలు, వృద్ధులు పొలాల్లో నుంచి ముళ్ల కంపలను తొలగించుకుంటూ మండుటెండలో స్మృతివనం వద్దకు చేరుకున్నారు. పాదయాత్రలో పాల్గొనేందుకు వస్తున్న జడ శ్రావణ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విజయవాడలోని నున్న పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**సిపిఎం పరామర్శ**

పోలీసు స్టేషన్‌లో ఉన్న ఆయనను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఫోన్‌లోనూ, రాష్ట్ర కమిటీ సభ్యులు అండ్ర మాల్యాద్రి, సూర్యారావు స్టేషన్‌కు వెళ్లి పరామర్శించారు. మరోవైపు రాజధానిలో పేదలకు ఇళ్లస్థలాల పంపిణీ చేసినందుకు కృతజ్ఞతగా వైసిపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించడానికి సిద్ధపడ్డారు. దీంతో, వైసిపి నాయకుడు ఎస్ సందీప్‌తోపాటు మరికొందరిని పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.

**దొండపాడులో జంగిల్ క్లియరెన్స్‌ను అడ్డుకున్న రైతులు**

రాజధానిలోని దొండపాడులో శనివారం జంగిల్ క్లియరెన్స్, భూమి చదును చేయడాన్ని రైతులు అడ్డుకున్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు వేచి చూడకుండా హడావిడిగా ఇళ్ల స్థలాల పంపిణీ ఎందుకని అధికారులను నిలదీశారు. జంగిల్ క్లియరెన్స్ ఆపేవరకు కదిలేది లేదని చెప్పడంతో పోలీసులు కొంత మందిరైతులను అదుపులోకి తీసుకొని తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వారిని విడుదల చేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డుపై రైతులకు చెందిన టెంట్‌ను తొలగించారు. అనంతరం పోలీసు బలగాల మధ్య జంగిల్ క్లియరెన్స్ పనులు కొనసాగాయి. నిడమర్రు, కృష్ణాయపాలెంలో మట్టిని భూమిని చదును చేశారు.

దొండపాడులో రైతులను పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

తుళ్లూరు పొలాల్లో, కంపను తొలగించు కుంటూ రైతుల పాదయాత్ర

## సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం

- టిడిపి బిసి ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

అబద్ధాలు, తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారంతో మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి బిసి ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర విమర్శించారు. సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం, ప్రత్యేక హోదా, జాబ్ కేలండరు గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారని తెలిపారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో కొప్పుల వెలమ, గాండ్ల, తెలకల, అయ్యారక, సోండి, వీరశివ లింగాయత్ సాధికార సమితి సభ్యులకు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లు మాట్లాడుతూ.. బిసిలను తన కాలికింద పెట్టుకోవాలనే ఆలోచనతో జగన్ పాలిస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు. బిసిలకు దక్కాల్సిన నిధులు, ఉద్యోగాల, రాజకీయ అవకాశాల్ని జగన్ కాలరాస్తున్నారని విమర్శించారు. ఆయన అరాచకాలపై ఐక్యంగా పోరాడాలని కోరారు. జగన్ చేసే అరాచకాలు రానున్న ఎన్నికల్లో మరింత ఎక్కువగా ఉండబోతున్నాయని బిసి నాయకులు కోనేరు సురేష్ అన్నారు. టెక్నాలజీ ద్వారా జగన్ అరాచకాలను ప్రజలకు వివరించాలని ఫెడరేషన్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాఘవేంద్ర అన్నారు. సంక్షేమం పేరుతో జగన్ అంకెల గారడీ చేస్తున్నారని టిడిపి హెచ్‌ఆర్‌డి సభ్యులు ఎస్‌పి సాహెబ్ విమర్శించారు. బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యద్శి వెంకట గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు విజయ్ కుమార్, విశాలాక్షి, బంగారు రమేష్, శివరాజ్ పాల్గొన్నారు.

## 17న భక్తులకు యజ్ఞ ప్రసాదం

- డిప్యూటీ సిఎం కె సత్యనారాయణ

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

శ్రీలక్ష్మీ మహా యజ్ఞం చివరి రోజైన 17న పూర్ణాహుతి కార్యక్రమం సందర్భంగా యజ్ఞం చూసేందుకు వచ్చే భక్తులందరికీ యజ్ఞ ప్రసాదం (అన్నదానం) పెట్టనున్నట్లు డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శనివారం మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. పురాతన ఇతిహాసాల్లో మునులతో అలనాటి మహారాజులు నిర్వహించే మహాయజ్ఞ కార్యక్రమాన్ని దేవాదాయశాఖ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. మహా యజ్ఞాన్ని దర్శించిన ప్రతిఒక్కరి జన్మతరిస్తుందని, ఇటువంటి మహా భాగ్యాన్ని చూసే అదృష్టాన్ని కలిగించిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 6:30 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 6:30 నుంచి 7:30 గంటల వరకు ప్రవచనాలు, 7:30 నుంచి స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. మీడియా సమావేశంలో దేవాదాయశాఖ కమిషనరు ఆర్ సత్యనారాయణ, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ మహాయజ్ఞం కార్యక్రమానికి ప్రభుత్వం ప్రచారం సక్రమంగా చేయకపోవడంతో యజ్ఞం దర్శించుకునేందుకు జనం రావడం లేదు. ఫలితంగా క్యాలెన్లు వెలవెలబోతున్నాయి.

## స్టీల్‌ప్లాంట్‌పై బిజెపి తీరు మారాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

**ప్రజాశక్తి - ఉక్కునగరం(విశాఖపట్నం)**

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేకుంటే కర్ణాటకలో ఎదురైన ఫలితాలే దేశమంతటా వస్తాయని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు ఎన్.రామారావు, సిహెచ్.సన్యాసిరావు, గుమ్మడి నరేంద్ర, దాసరి శ్రీనివాస్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన దీక్షలు శనివారానికి 821వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎఫ్ఎండి, ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్, సిఎంఇ విభాగాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబరుస్తున్నారని కర్ణాటక ఎన్నికల ఫలితాలనుబట్టి అర్థమవుతోందన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించడం, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవడం ద్వారానే ప్రజలకు జీవనోపాధి పెరుగుతుందని స్పష్టం చేశారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి ప్రజలలో ఐక్యతను, ఉద్యమాల పట్ల ఆదరణను తగ్గించడం కోసం బిజెపి పలు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. వాటిని ప్రజలు, కార్మికులు తిప్పికొట్టాలన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మున్ముందు పోరాటాలు మరింత ఉధృతం కానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిహెచ్.వెంకటరావు, బిఎస్.చలపతిరావు, మధు, బాలకృష్ణ, యు.వెంకటేశ్వర్లు, బి.ఎల్లాజీ, కె.రాజు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి సహకరించాలి

- ఎపిజెఎసి అమరావతి

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించేందుకు ఎమ్మెల్యేలు, ఎంపిలు సహకరించాలని ఎపిజెఎసి అమరావతి కోరింది. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నామని, కొత్తవేమీ కాదని జెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రిటైర్డు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులెవరూ కూడా సంతోషంగా లేరన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణే ఇందుకు కారణమని విమర్శించారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సహకరించాలని ఎమ్మెల్యేలు, ఎంపిలను కోరారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమేనని అన్నారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలగాలంటే ఇచ్చిన హామీలపై, జరిగిన చర్చలపై స్పష్టమైన లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చేలా ఒత్తిడి చేయాలని కోరారు.

## అవినాష్ అరెస్టుపై సిబిఐ మీనమేషాలు

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయకుండా సిబిఐ ఎందుకు మీనమేషాలు లెక్కిలేస్తోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. నిన్‌హైడ్రిన్ పరీక్షకు అవినాష్ అరెస్టుకు సంబంధం లేదు కదా? అని అన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సిబిఐ రంగంలోకి దిగాలని, హైకోర్టు, సుప్రీంకోర్టులో వేసిన అఫిడవిట్ ప్రకారమే ముందుకెళ్లాలని తెలిపారు. విచారణ చేసుకోవాలని న్యాయస్థానాలు చెప్పినా అరెస్టును అడ్డుకుంటున్న అజ్ఞాత వ్యక్తి సిఎం జగన్ అని విమర్శించారు. జగన్ ముందున్న ఏకైక లక్ష్యం అవినాష్‌రెడ్డిని అరెస్టు కాకుండా చూడటమేనని తెలిపారు. అవినాష్ అరెస్టుతోనే వివేకా కేసు ముగిసిపోయినట్టు కాదని సిబిఐ గుర్తించాలని అన్నారు. ఈ ఉదంతంలోని అసలు ముద్దాయిలు బయటకు రావాల్సి ఉందన్నారు. వివేకా కూతురు సునీత పోరాటమే ఈ కేసును సజీవంగా ఉంచిందన్నారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులు అధికార పార్టీ సేవలో పునీతమవుతున్నారని విమర్శించారు.

# కోటీశ్వరునికి పేదలకు యుద్ధం

- సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం
- యువగళం పాదయాత్రలో లోకేష్

బహిరంగ సభలో మాట్లాడుతున్న లోకేష్

**ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి**

కోటీశ్వరుడైన జగన్‌కు, పేదలకు మధ్య 2024 ఎన్నికల్లో యుద్ధమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం ఆత్మకూరు మండలంలో కొనసాగింది. కరివేన గ్రామ శివారు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన యాత్ర ఆత్మకూరు మీదుగా నల్లకాల్వ విడిది కేంద్రం వరకు సాగింది. ఆత్మకూరు శివారులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. ప్యాలెస్‌లో ఉండే జగన్ పేదవాడా? అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు తొలగిస్తారని తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిందే ఎన్‌టిఆర్ అని తెలిపారు. టిడిపి హయాంలో అభివృద్ధి జరిగిందో, వైసిపి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రైతులను, మహిళలను వైసిపి నాయకులు అవమానపరుస్తున్నారు. అకాల వర్షాలతో తడిచిన ధాన్యాన్ని ఎప్పుడు కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. వర్ధన్ బ్యాంక్ పేరుతో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి రెడ్డి రూ.వందకోట్లు దోచేశారని ఆరోపించారు. 'జగనన్నకు చెబుదాం' అనే కార్యక్రమంలో.. జగన్ రెడ్డీ... ఏం చెప్పాలి నీకు? నువ్వు నెరవేర్చని హామీల గురించి చెప్పాలా? రేట్లు పెంచి ప్రజలను నువ్వు పెట్టే ఇబ్బందుల గురించి చెప్పాలా? కేంద్రం నుంచి ఏదీ తేలేని నీ చేతకానితనం గురించి చెప్పాలా? అని ప్రశ్నించారు. అనంతరం పాదయాత్ర ఆత్మకూరు పట్టణంలో సాగింది. మాజీ మంత్రులు భూమా అఖిలప్రియ, ఎన్ఎండి ఫరూక్, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, జిల్లా టిడిపి మహిళా విభాగం అధ్యక్షులు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరుపై చంద్రబాబు ఖండన

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

కావలి ఎమ్మెల్యే అవినీతిపై చర్యలు కోరుతూ బిజెపి చేపట్టిన నిరసనలపై పోలీసులు వ్యవహరించిన తీరును టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఖండించారు. 'ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిచోటా న్యాయానికి ముప్పు వాటిల్లుతుంది' అనే మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ వ్యాఖ్యలను శనివారం ట్విట్టర్‌లో పొందుపరిచారు. అధికార యంత్రాంగం ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తే ఇలాంటి ఘటనలే చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఇటువంటి పరిస్థితిపై ప్రజాస్వామ్య పరిరక్షకులందరూ ఐక్యంగా గళం విప్పాలని, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు.

## డిమార్ట్‌కు రూ.505 కోట్ల లాభాలు

**న్యూఢిల్లీ :** రాధాకిషన్ దామానికి చెందిన డిమార్ట్ లాభాలు మరింత పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో డిమార్ట్ మాతృసంస్థ అవెన్యూ సూపర్‌మార్ట్స్ 8.33 శాతం వృద్ధితో రూ.505.21 కోట్ల నికర లాభాలు గడించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.466 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.8,606 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ4లో 21.11 శాతం వృద్ధితో రూ.10,337.12 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. ఎఫ్ఎంసిజి విభాగం అమ్మకాల్లో మెరుగైన ప్రగతిని నమోదు చేశామని అవెన్యూ సూపర్‌మార్ట్స్ సిఇఒ, ఎండి నెవిల్లీ నొరొన్హా పేర్కొన్నారు. శుక్రవారం డిమార్ట్ షేర్ విలువ 0.62 శాతం తగ్గి రూ.3,680.25 వద్ద ముగిసింది. ఈ దఫా లాభాలు పెరిగినప్పటికీ.. పలు ఎజెన్సీల అంచనాలను చేరలేకపోయింది.

## దేశంలో ఓలా 500 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు

**న్యూఢిల్లీ :** ఓలా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ తన నెట్‌వర్క్‌ను 500 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లకు విస్తరించింది. శ్రీనగర్‌లో నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ మైలురాయిని చేరింది. హైదరాబాద్‌లోనూ గత కొన్ని వారాల్లో తన నెట్‌వర్క్‌ను మూడింతలు పెంచి.. తొమ్మిది ఎక్స్‌పీరియన్స్ సెంటర్లకు చేర్చినట్లు వెల్లడించింది. దేశ వ్యాప్త డి2సి విస్తరణ ప్రణాళికలో భాగంగా ఓలా ఎక్స్పీరియన్స్ సెంటర్లను గత కొన్ని వారాలుగా చురుకుగా ప్రారంభించుకుంటూ వస్తోన్నట్లు తెలిపింది. గత సంవత్సరం పూణేలో తన మొట్టమొదటి అవుట్‌లెట్‌ను ప్రారంభించినప్పటి నుండి కేవలం ఎనిమిది నెలలలోపు దేశంలోని ఆటోమోటివ్ పరిశ్రమలో అతిపెద్ద బి2సి రిటైల్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ప్రస్తుతం దాదాపు 300 నగరాల్లో ఓలా తన ఉనికిని కలిగివుందని తెలిపింది. ఈ ఏడాది ఆగస్టు నాటికి దేశంలో ఈ సంఖ్యను 1,000కి చేర్చాలని నిర్దేశించుకున్నామని ఓలా ఎలక్ట్రిక్ సిఎంఒ అన్షుల్ ఖండేల్వాల్ పేర్కొన్నారు. ఈ 500వ స్టోర్ ప్రారంభించడం తమ విజయాన్నీ సూచించడంతో పాటు ఇంకా ముందున్న సవాళ్లను కూడా గుర్తు చేస్తుందన్నారు.

## వొడాఫోన్ ఐడియాకు గడ్డుకాలం

**హైదరాబాద్ :** ప్రయివేటు టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా (విఐ) గడ్డుకాలాన్ని ఎదుర్కొంటుంది. క్రమంగా ఖాతాదారులు చేజారిపోతున్నారు. ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో 20 లక్షల మంది విఐని వీడారని ట్రాయ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. జియోలోకి 10 లక్షల మంది చేరగా, ఎయిర్‌టెల్‌లోకి 9,82,554 మంది చేరారు. దేశంలో మొత్తం వైర్‌లెస్ వినియోగదారుల సంఖ్య 10లక్షల మేరకు తగ్గారు. జియోకు 37.41 శాతం, భారతీ ఎయిర్‌టెల్‌కు 32.29 శాతం, విఐకి 20 శాతం, బిఎస్ఎన్ఎల్‌కు 9.37 శాతం చొప్పున వాటాను కలిగి ఉన్నాయి. జియో, ఎయిర్‌టెల్ 5జి సేవల్ని వేగంగా విస్తరిస్తుండగా.. విఐ మాత్రం ఇందులో వెనుకబడి పోవడంతో ఆ సంస్థను ఖాతాదారులు వీడుతున్నారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- త్వరలో వైజాగ్, రాజమండ్రి, తిరుపతిలో శిబిరాలు
- మంత్రులు చెల్లుబోయిన, విడదల రజని

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

సమాజ హితం కోసం అహర్నిశలూ శ్రమించే జర్నలిస్టుల ఆరోగ్యం బాగుండాలనే దృక్పథంతో విజయవాడ లయోలా కళాశాలలో రెండు రోజుల పాటు జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజని వెల్లడించారు. శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, విడదల రజినీ, వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు, ఐఅండ్‌పిఆర్ కమిషనరు తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు సిఇఒ హరీంద్రప్రసాద్ ప్రారంభించారు. అనంతరం మంత్రులు, అధికారులు, రక్తపరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. త్వరలోనే విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి పట్టణాల్లో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. పని ఒత్తిడితో సరైన సమయంలో తినలేక ఆరోగ్యం దెబ్బతినే జర్నలిస్టులు కోకొల్లలుగా ఉన్నారన్నారు. ఉచిత హెల్త్ క్యాంపులో సుమారుగా రూ.10 వేల విలువైన వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. మంత్రి రజినీ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టుల పాత్ర సమాజంలో కీలకమైందన్నారు. జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల కోసం వన్‌స్టాఫ్ సెంటర్లుగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు మాట్లాడుతూ.. ముందస్తుగానే ఆరోగ్య సమస్యలు గుర్తించి పరిష్కరించడం ద్వారా మరింత మెరుగైన జీవనం కొనసాగించవచ్చన్న ఉద్దేశంతో ఏర్పాటుచేసిన ఉచిత హెల్త్ క్యాంపును జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కమిషనరు తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు రోజులపాటు సమాచార, పౌరసంబంధాలశాఖ, వైద్యారోగ్యశాఖ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును అందరూ వినియోగించుకోవాలన్నారు. జర్నలిస్టులు రూ.1250, ప్రభుత్వం తరపున మరో రూ.1250 చెల్లించడం ద్వారా హెల్త్ స్కీమ్ లబ్ధిపొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఆరోగ్య హెల్త్ కేర్ ట్రస్ట్ సిఇఒ హరీంద్రప్రసాద్ పాల్గొన్నారు.





## 'చిత్రావతి'లో ఇద్దరు చిన్నారుల మృతి

**పజాశక్తి-లింగాల (కడప)**

ఈతకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. అనంతపురం జిల్లా ఎల్లనూరు సింగవరం సమీపంలోని చిత్రావతి రిజర్వాయర్ వద్ద శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండల పరిధిలోని పార్లపల్లి గ్రామానికి చెందిన షాకే గంగాదేవి, రవీంద్రబాబు దంపతుల కుమారుడు చరణ్ కుమార్ (13), ముక్తాపురం అంజనమ్మ, పేతురు దంపతుల కుమారుడు కుశ్వంత్ (8). సింగవరం గ్రామంలో బంధువుల గృహప్రవేశానికి తల్లిదండ్రులతో కలిసి ఇద్దరు పిల్లలు వెళ్లారు. ఈత ఆడేందుకు చిత్రావతి రిజర్వాయర్ కుడి కాలువ వద్దకు ఇద్దరు చిన్నారులు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీట మునిగి ఊపిరాడక మరణించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏడాది నుంచే క్రెడిట్ సరాసెలో సమస్యలు

**యుబిఎస్ సిఇఒ సెర్జియో ఎర్మొట్టి**

**జురిచ్ :** స్విజ్జర్లాండ్‌కు చెందిన ప్రముఖ బ్యాంక్ దిగ్గజం క్రెడిట్ సరాసెలో ఏడాది క్రితం నుంచే సంక్షోభం మొదలయ్యిందని యుబిఎస్ సిఇఒ సెర్జియో ఎర్మొట్టి పేర్కొన్నారు. ఇరు బ్యాంక్‌లను విలీనం చేయడానికి క్రెడిట్ సుస్సెపై అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని ఆయన తెలిపారు. సంక్షోభంలోని ఆ బ్యాంక్‌ను నెలన్నర క్రితం యుబిఎస్ స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఆరేడు ఏళ్లుగా జరిగిన అన్ని పరిణామాలపై 360 డిగ్రీల్లో విచారణ జరుపుతున్నామని స్విస్ మీడియాతో ఎర్మొటి అన్నారు. ఇప్పటికీ పరిస్థితులు కఠినంగానే ఉన్నాయన్నారు. గత ఆరు వారాల్లో పరిస్థితిలో వృద్ధి లేదన్నారు. అలాగని.. గత ఆరేడేళ్లుగా అభివృద్ధి ఏమి లేదన్నారు. సమస్యాత్మక క్రెడిట్ సుస్సె బ్యాంక్‌ను యుబిఎస్ స్వాధీనం చేసుకుంటుందని.. ఈ క్రమంలో ఆ బ్యాంక్ సమస్యలకు గల కారణాలపై పూర్తి సమీక్ష ముఖ్యమన్నారు. సాధారణ పరిస్థితులు నెలకొనడానికి ఒక ఏడాది పడుతుందన్నారు. ఈ నెల ముగింపు నాటికి క్రెడిట్ సుస్సె స్వాధీన ప్రక్రియ పూర్తి కానుందన్నారు. అమెరికాలో వరుసగా బ్యాంక్‌లు విఫలం కావడంతో క్రెడిట్ సుస్సెలోనూ లోపాలు బయటపడ్డాయి. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఒక్కో బ్యాంక్ దివాలా తీస్తోంది. ఇటీవల సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి), ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్, సిల్వర్ గేట్ బ్యాంక్, సిగ్నేచర్ బ్యాంక్‌లు దివాళా తీసిన విషయం తెలిసిందే. తాజాగా పసిఫిక్ వెస్ట్రన్ బ్యాంక్ కుదుపు బ్యాంకింగ్ పరిశ్రమను ఆందోళనకు గురి చేస్తోంది.

**జనరల్ నోటీసు**

నా క్లయింటు బాపులపాడు మండలం, కానుమోలు గ్రామకాపురస్తులైన చింతల కోటేశ్వరరావు, భార్య : శివకుమారి గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు చింతల శివకుమారి దంటగుంట్ల గ్రామస్తుడైన చనమల్లు తాతారావు కుమారుడు ఫణీంద్రబాబు గారి స్వాధీన హక్కు భుక్తములలోయున్న ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని కొనుగోలు చేయుటకు సిద్ధపడి, వారితో బేరం కుదుర్చుకొని వారికి నా క్లయింటు కొంత సొమ్మును "బజాన"గా కూడా ఇచ్చియున్నారనియు. నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని కొనుగోలు చేయదలచినందున, సదరు ఆస్తిపై ఎవరికైనా, ఏ విధమైన లావాదేవీలుగాని, తనఖాలు, జప్తులు, అగ్రిమెంట్లుగానీ వున్న యెడల ఈ నోటీసు వెలువడిన 15 రోజులలో ఈ క్రింది అడ్రస్ గలవారికి వ్రాతపూర్వకంగా తెలియజేసుకొనవచ్చును. గడువు దర్మిలా 15 రోజుల తర్వాత వచ్చు ఆక్షేపణలు స్వీకరించబడవనియు 15 రోజుల తర్వాత ఏ విధమైన ఆక్షేపణలు రాని యెడల సదరు ఆస్థి నిర్వివాదమైన ఆస్థిగా భావించి నా క్లయింటు విక్రయదారుని వద్ద సదరాస్థిని క్రయ దస్తావేజు ద్వారా కొనుగోలు చేయగలరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

షెడ్యూలు ఆస్థి ( కొనుగోలు చేయు ఆస్థి)వివరములు : కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, దంటగుంట్ల గ్రామం, ఆర్.యస్.నెం.16/2కు సరిఅయిన సబ్ డివిజన్ నెంబర్ 16-17 దాఖలా య.0.09 1/2 శెంటు అనగా 447.6 చ.గ. ఖాళీ నివేశన స్థలం

హద్దులు :
తూర్పు: సిమెంటురోడ్డు, దక్షిణం : రౌతు రామచంద్ర రావు ఆస్థి, పడమర : పంచాయతీవారి సిమెంటు రోడ్డు, ఉత్తరం : రౌతు శివన్నారాయణగారి ఆస్థి.

హనుమాన్‌జంక్షన్
ది.12-5-2023

లింగంనేని రాజారావు,
అడ్వకేట్ & నోటరీ,
హనుమాన్‌జంక్షన్.
సెల్ : 94401 50986

సంపాదకీయం

# బలగం

ఏ వ్యక్తికైనా బలం... బలగం... తన కుటుంబం. కుటుంబం అంటే పెద్ద బలగం అని, స్నేహితులు, బంధువుల సమూహం అని అర్థం. ఇటీవల వచ్చిన బలగం సినిమా... కుటుంబ ప్రాధాన్యతని, కుటుంబంలోని వ్యక్తులంతా కలిసివుంటే...అదే బలగం అని చెప్పింది. 'నా ఇంటి పేరు ప్రపంచం/ ప్రజలే నా కుటుంబం/ వెదజల్లుతా దిగ్దిగంతం/ అభ్యుదయ సుగంధం అప్పుడు నా జీవితమే ఒక ప్రబంధం' అంటారు సినారె. జననంతో మొదలయ్యే మనిషి జీవనచక్రం మరణంతో ముగుస్తుందని అందరికీ తెలిసిందే. మనిషి చనిపోవడం అంటే... చెట్టు 'కూకటివేళ్లతో సహా కూలిపోవడం'గా గాథా సప్తశతి వ్యాఖ్యానిస్తుంది. చెట్టు ఆధారంగా ఎంత జీవం పెనవేసుకుని వుంటుందో... మనిషి ఆధారంగానూ అంతే జీవితాలు, బంధాలు పెనవేసుకుని వుంటాయి. అందుకే 'సంఘం శరణం గచ్ఛామి' అంటాడు బుద్ధుడు. మనిషి సంఘజీవి. కుటుంబం సమాజానికి ప్రాథమిక కొలబద్ద. మనిషి నలుగురితో కలిసి జీవించాలనుకుంటాడే తప్ప ఒంటరిగా బతకాలనుకోడు. 'మనిషికేం కావాలి... కాసింత దయ, కూసింత ప్రేమ' అంటాడు బుచ్చిబాబు. అవేమీ లేకుండా ఎవరికి వారు బందీలుగా బతకడం... ఎదురెదురుగా వున్నా పలకరించుకోలేనంత బిజీగా కాలం దొర్లించడం ఎడారితనం. ఈ ఎడారితనాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థ మనిషి జీవితంనిండా ఒంపుతోంది.

ఉమ్మడి కుటుంబంలో ఎందరున్నా కలిసే వుండటం, ఉమ్మడి ఆస్తులు, ఆదాయాలు అన్నీ ఒక్కమాట మీద నడుస్తుండేవి. ఆ వ్యవస్థలో కుటుంబ సభ్యులందరికీ సాంఘిక, ఆర్థిక రక్షణ, విలువల పరమైన సౌకర్యాలు సమకూరేవి. ఒకరిపట్ల ఒకరికి ప్రేమాభిమానాలు సమృద్ధిగా వుండేవి. పారిశ్రామికీకరణ, శ్రమ విభజన, ఆధునిక విద్యా విధానం, వ్యక్తిగత గోప్యత, సాంకేతిక రంగంలో మార్పులు, ప్రపంచీకరణ వంటివి ఉమ్మడి కుటుంబ వ్యవస్థపై ప్రభావం చూపింది. మనషుల మధ్య, మనసుల మధ్య ఇరుకుతనం పెంచింది. పాశ్చాత్య సంస్కృతీ, గ్లోబలైజేషన్ మన నట్టింట తిష్ట వేసింది. ఉమ్మడి కుటుంబాలు వ్యష్టి కుటుంబాలుగా రూపాంతరం చెందాయి. ప్రస్తుతం ఆ వ్యష్టి కుటుంబాల స్థానే- నేను, నా కుటుంబం అనే ధోరణి పెరిగింది. వ్యక్తిగత స్వార్థం ప్రబలింది. 'మెదడే పెరిగి, హృదయం తరిగి/ నరుడే ఈనాడు వానరుడైనాడు' అంటాడు దాశరథి. మధురస్మృతులను పోగుచేసుకోలేని వ్యక్తి... సమాజానికి, కుటుంబానికి, చివరకు తనకు తానే భారమవుతాడు. తాను, తన కుటుంబం సంకుచిత తత్వంతో వలసపక్షిలా ఊరు దాటి, రాష్ట్రం దాటి, దేశం దాటి పోతున్నాడు. వృద్ధులైన తల్లిదండ్రులున్నా... లంకంత ఇంటిలో బిక్కుబిక్కుమంటూ వుండాలి. లేదా వృద్ధాశ్రమాల్లో కాలం గడపాలి. 'మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే'నని కారల్ మార్క్స్ ఏనాడో చెప్పాడు. ఆ నిజాన్ని నేటి సమాజం రుజువు చేస్తోంది.

శతాబ్దాలుగా సమాజంలో ఆర్థిక సంబంధాలు, ఉత్పత్తి సంబంధాలు మారుతున్న క్రమంలోనే కుటుంబాల్లోనూ మార్పులు వచ్చాయి. ఈ నేపథ్యంలో కుటుంబ వ్యవస్థ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడానికే ప్రతి ఏడాది మే 15న 'అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలు మంచి పొజిషన్‌లో వుండాలని, చాలా ఎత్తుకెదగాలని కోరుకుంటారు. అయితే, చిన్నప్పటి నుంచి ప్రేమా ఆప్యాయత మధ్య పెరిగిన పిల్లలే తల్లిదండ్రులను పట్టించుకోకపోతే... కంప్యూటర్లు, డాలర్ల మధ్య పెరిగే పిల్లలు వారి తల్లిదండ్రులను ఎలా చూస్తారు? మానవ సంబంధాల మధ్య వచ్చిన ఈ గ్యాప్‌ని తగ్గించుకోగలిగితే... ఈ కుటుంబ దినోత్సవానికి సార్థకత కలిగినట్లే. 'పిల్లల కోసం తల్లిదండ్రులు ఆనందంగా ఎదురు చూడాలిగానీ, బాధతో కాదు. సంక్రాంతికి వచ్చెళ్లండి... మిగతా పదకొండు నెలలు మీతో గడిపిన జ్ఞాపకాలతో సంతోషంగా ఎదురు చూస్తాం. అంతేగానీ, పిల్లలు వస్తారా... అసలు బతికుండగా వస్తారా అని.. గుమ్మంలో ఎదురుచూసే దౌర్భాగ్యం ఎందుకురా తల్లిదండ్రులకి' అని ఓ సినిమాలో చెబుతారు. నిజమే.. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అయిన తర్వాత, పెద్దలు అనాథలు, పిల్లలు కుటుంబంలోని పెద్దల ప్రేమలు, బంధాల విలువలు తెలీకుండా బతికేస్తున్నారు. కుటుంబంలోని వ్యక్తులంతా నెలకో రెండునెల్లకో... కనీసం ఏడాదికో కలిసి... సంతోషంగా గడపగలిగితే... ఆ బంధాల విలువ, అందులోని మాధుర్యం భవిష్యత్తరాలూ చవిచూస్తాయి. కుటుంబంలోని సభ్యులంతా ఒక్కటిగా వుంటే అంతకుమించిన బలగం ఇంకేముంటుంది?

మహనీయుల మాట



మనం చదువుతున్న పుస్తకం తలపై ఓ మొట్టికాయ వేసి మనల్ని మేల్కొల్పాలి. పుస్తకం మనలో గడ్డకట్టిన సముద్రాన్ని గొడ్డలి లాగా పగలగొట్టాలి. లేనిపక్షంలో అసలు చదవడం ఎందుకు?

**కాఫ్కా**
ప్రముఖ రచయిత

# లౌకిక శక్తులకు నూతనోత్సాహం

ప్రస్తుతం

> నిస్సందేహంగా ఇది మతతత్వంపై, అవినీతిపై ప్రజలిచ్చిన తీర్పు. కాంగ్రెస్ నాయకత్వం అనైక్యత నుంచి బయటపడటానికి చాలా కసరత్తు అవసరమైంది. అలాగే గతవారం చెప్పుకున్నట్టు మతపరమైన సమీకరణలను సంతృప్తి పర్చే బదులు సమస్యల పరిష్కారం ప్రజలకు రాయితీలే వాగ్దానాలుగా కాంగ్రెస్ ప్రణాళిక విడుదల చేసింది. అదే ప్రజలను ఆకర్షించింది. ఆదరణ పొందింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ట్రాఫిక్ సమస్యలు, శాంతిభద్రతలు ప్రతిదీ ప్రజల ఆగ్రహానికి కారణమైంది. బిజెపి అమితోత్సాహంతో ముందుంచిన వివాదాస్పద అంశాలు ప్రజలలో ఉద్వేగం పెంచలేకపోయాయి. అలా అని ఒక్కసారిగా కర్ణాటక లౌకిక విధానమే తీసుకుందని కాదు. మతతత్వ ఘర్షణలు, వివాదాలు, విద్వేష వాదనలకు మాత్రం తావు లేదని చెప్పింది.

కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది. ఈ విజయం ప్రత్యేకత ఏమంటే ఇంతవరకూ గత ముప్పై ఐదేళ్లలో ఏ పార్టీ కూడా రాష్ట్రంలో ఇంత పెద్ద విజయం అందుకున్న దాఖలాలు లేవు. 1989లో వీరేంద్ర పాటిల్ నాయకత్వంలో కాంగ్రెస్ 43.76 శాతం ఓట్లతో 178 స్థానాలు సాధించింది. 1999లో 40.84 ఓట్లతో 132 సీట్లు, 2013లో 36.6 శాతంతో 122 సీట్లు పొందింది. ఇప్పుడు 136 స్థానాలు వచ్చాయంటే రాష్ట్రాన్ని పాలిస్తున్న బిజెపి ఎంత ఘోరంగా ఓడిపోయిందో దానిపై ప్రజల వ్యతిరేకత ఏ స్థాయిలో వుందో తెలుస్తుంది. అదే బిజెపి సంగతి చూస్తే ఇంతవరకూ ఒక్కసారి కూడా పూర్తి మెజార్టీ తెచ్చుకోలేదు. ఎప్పుడూ మైనార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఇతర పార్టీల వారిని చేర్చుకోవడం ద్వారానే గట్టెక్కిన పరిస్థితి. జెడిఎస్ మాత్రం దేవెగౌడ నాయకత్వంలో 1994లో 33.54 శాతం ఓట్లతో 115 స్థానాలు తెచ్చుకున్నది. కాని తర్వాత నుంచి దాని బలం క్షీణించి తృతీయ పక్షంగానే పరిణామాలను ప్రభావితం చేయగలిగింది. అదే బిజెపిని తీసుకుంటే యెడియూరప్ప నాయకత్వంలో 2004లో 79 స్థానాలు, 2008లో 110 స్థానాలు, 2018లో 104 స్థానాలు మాత్రమే తెచ్చుకోగలిగింది. అయినా జెడిఎస్ అవకాశవాద కలయిక కారణంగా అధికారం చేయగలిగింది. వరుస ఫిరాయింపులను ప్రోత్సహించడమే గాక పార్టీ మారిన వారందరినీ మంత్రులను చేసి గట్టెక్కగలిగింది. వారిని ఆ తర్వాత రాజీనామా చేయించి గెలిపించుకోవడం గొప్పగా చెప్పుకుంది. ఈ అవకాశం కోసం బిజెపి నేరుగా గాలి జనార్ధనరెడ్డి మైనింగ్ మాఫియాకు వత్తాసునిచ్చింది. మంత్రులను చేసింది. దక్షిణ భారతంలో బిజెపి అధికారంలోకి వచ్చిన ఒకే ఒక రాష్ట్రం వెనక రాజకీయ నేపథ్యం ఇలా వుంది. మధ్యలో గాలి, యెడియూరప్పలపై కేసులు, అరెస్టులు వంటి పరిణామాలు చాలా జరిగాయి. యెడియూరప్ప స్వంత పార్టీ పెట్టుకుని మళ్లీ తిరిగి వచ్చి చేరడం ఒకటైతే గాలి ఇప్పుడు వేరు కుంపటి పెట్టారు.

**తెలకపల్లి రవి**

### కుటిల మత, ధన రాజకీయాలు

కర్ణాటక అధికారం కోసం బిజెపి మత రాజకీయాలను ప్రోత్సహించడం, యెడియూరప్ప కుల రాజకీయాలను పెంచడం అందరికీ తెలుసు. ఆర్థిక, రాజకీయ, పాలనాపరమైన అవినీతికి ప్రతీకగా ఆయన నడిపిన రాజకీయాల చరిత్ర అంతగా తెలియదు. ఎందుకంటే లింగయాత్‌లను సమీకరించి గెలిపించడమే గొప్పగా ప్రచారమవుతుంటుంది. అంతకంటే దారుణమైంది మత రాజకీయాలను రెచ్చగొట్టడం. హిందూత్వ విద్వేష రాజకీయాలకు ప్రవేశం కల్పించడం. వాటివల్ల కర్ణాటక రాజకీయాల స్వరూపమే మారిపోయింది. హిందూ ముస్లిం తగాదాలు, ప్రార్థనా స్థలాల వివాదాలు, టిప్పు తదితరుల చరిత్రలు తిరగదోడి వివాదాలు పెంచడం, గౌరీ లంకేశ్, కల్బుర్గి వంటి వారి హత్యలు, శ్రీరామ్ సేన వంటి వాటితో ప్రేమికులపై దాడులు చేయడం ఒకటేమిటి అదివరకు కర్ణాటకకు తెలియని దారుణాలెన్నిటికో బిజెపి కుటిల వ్యూహాలు కారణమైనాయి. ఈ మధ్యలో మళ్లీ యెడియూరప్ప వ్యక్తిగత రాజకీయ పేరాశలు, కార్పొరేట్ శక్తుల ప్రాబల్యం, కబ్జాలకు కర్ణాటక చిరునామాగా మారింది. రాజకీయ అవసరాల కోసం బిజెపి ఢిల్లీ నేతలు ఈ పోకడలకు వంత పాడారు. ఈ విధంగా మతతత్వ రాజకీయాలు రాష్ట్రాన్ని కల్లోలితం, కలుషితం చేశాయి. ఇందుకు ప్రతిగా ఇస్లామిక్ తీవ్రవాదం కూడా ప్రవేశించింది. ప్రశాంత పారిశ్రామిక సాంకేతిక నగరమైన బెంగళూరు అభద్రతలకు నిలయమైంది. కాంగ్రెస్‌కు ప్రత్యర్థిగా వుండిన జనతాదళ్ దాని తదుపరి రూపాలైన జెడిఎస్ వంటివి కూడా అవకాశవాదానికి పాల్పడ్డం ఈ కుట్రలకు ఊపిరిపోసింది. ప్రధానిగా దేశానికి దేవెగౌడను అందించిన జనతాదళ్ పరివారం ఉత్తరోత్తరా జెడిఎస్ రూపంలో కాంగ్రెస్, బిజెపిల మధ్య దోబూచులాటకు కారణమైంది.

### ఎందుకు విఫలమైంది?

2014లో మోడీ రాజకీయం మొదలైనాక కర్ణాటకలో దాన్ని తీవ్ర రూపంలో అమలు చేయడంతో పరిస్థితి మరీ దిగజారింది. 2023 ఎన్నికలలో బజరంగ్‌దళ్ నిషేధం ఆధారంగా ప్రచారం ముందుకు తేవడం మోడీ సభల్లో అదే నినాదం కావడం ఇందుకు పరాకాష్ట. దీనికి ముందు హిజాబ్ వివాదం, టిప్పుసుల్తాన్ ప్రతిదీ సమస్యాత్మకమైంది. ఇలాంటి నేపథ్యంలోనే 2023 ఎన్నికల తీర్పు విలక్షణమైందిగా చెప్పవలసి వస్తున్నది. సర్వేలు, ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ అన్నిటిలోనూ దాదాపుగా కాంగ్రెస్ పెద్ద పార్టీగా చూపించినా వాస్తవంగా వున్న ఆధిక్యతను చెప్పడానికి బిజెపి భయమే ఆటంకమైంది. ఇప్పుడు ఫలితాలు చూస్తే అసాధారణ విజయంగా గోచరిస్తున్నది. నిస్సందేహంగా ఇది మతతత్వంపై, అవినీతిపై ప్రజలిచ్చిన తీర్పు. కాంగ్రెస్ నాయకత్వం అనైక్యత నుంచి బయటపడటానికి చాలా కసరత్తు అవసరమైంది. అలాగే గతవారం చెప్పుకున్నట్టు మతపరమైన సమీకరణలను సంతృప్తి పర్చే బదులు సమస్యల పరిష్కారం ప్రజలకు రాయితీలే వాగ్దానాలుగా కాంగ్రెస్ ప్రణాళిక విడుదల చేసింది. అదే ప్రజలను ఆకర్షించింది. ఆదరణ పొందింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ట్రాఫిక్ సమస్యలు, శాంతిభద్రతలు ప్రతిదీ ప్రజల ఆగ్రహానికి కారణమైంది. బిజెపి అమితోత్సాహంతో ముందుంచిన వివాదాస్పద అంశాలు ప్రజలలో ఉద్వేగం పెంచలేకపోయాయి. అలా అని ఒక్కసారిగా కర్ణాటక లౌకిక విధానమే తీసుకుందని కాదు. మతతత్వ ఘర్షణలు, వివాదాలు, విద్వేష వాదనలకు మాత్రం తావు లేదని చెప్పింది. బజరంగ్‌దళ్ నిషేధం అంటే ఆంజనేయుడిపై నిషధమేనన్నట్టు ప్రచారం చేస్తే ప్రజలు కొట్టుకుపోలేదు. వాస్తవంలో దీనికి వ్యతిరేకంగా సమీకరణ జరుగుతుందని కూడా కాంగ్రెస్ వ్యూహాత్మక ఆలోచన చేసి ఫలప్రదమైంది. స్థానిక బిజెపి నేతలు, మంత్రులు కూడా ప్రతిష్ట కోల్పోయిన పరిస్థితులలో ప్రచారానికి ప్రధాని మోడీనే ఏకైక ప్రచారకుడుగా తిరగాల్సి వచ్చింది. అయినా ఘోరమైన ఓటమి తప్పలేదంటే మోడీ జనాకర్షణ పరిమితులు కూడా స్పష్టమైనాయి. కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ నిరంతరం మాట్లాడుతుండగా వాస్తవంలో బిజెపి ముక్త దక్షిణ భారత్ అవతరించింది (పాండిచ్చేరి మినహా). దక్షిణాదిన కేరళ, తమిళనాడు, ఎ.పి, తెలంగాణ రాష్ట్రాలలో బిజెపి కాలూనడం పెద్ద రాజకీయ సవాలుగా తయారైంది. ఉత్తర భారతంలో విజయం చేకూర్చిన హిందూత్వ నమూనా రాజకీయాలు దక్షిణాన చెల్లబోవని తేటతెల్లమైంది. మొన్ననే సుప్రీం కోర్టు ఢిల్లీ, మహారాష్ట్ర పరిణామాలపై ఇచ్చిన తీర్పు కూడా కేంద్రం పెత్తనానికి చివాట్లు పెట్టింది. నిజానికి ఆ జాబితాలో కర్ణాటక కూడా ఒకటిగా వుండేది. ఇక్కడ నేరుగా ప్రజలే తమ తీర్పుతో మర్చిపోలేని పాఠం నేర్పారు.

### కాంగ్రెస్ కసరత్తు

కాంగ్రెస్ పునరుద్ధరణ క్రమంలో ఈ తీర్పు మరో మైలురాయి అవుతుంది. రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' నిజంగానే కొంత ఐక్యత పెంచడంతో పాటు ఓటర్లను ప్రభావితం చేసింది. దళిత నేత మల్లిఖార్జున ఖర్గే ఎఐసిసి అధ్యక్షుడు కావడం సానుకూలత పెంచింది. ట్రబుల్ షూటర్‌గా పేరున్న డి.కె.శివకుమార్, గత ముప్పయ్యేళ్లలో పూర్తికాలం బాధ్యత నిర్వహించిన ఒకే ఒక మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్యల సఖ్యత కోసం కూడా రాహుల్ గాంధీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బిజెపి విధానాలు నచ్చక పోవడం, విజయావకాశాలు లేకపోవడం వల్ల చివరి క్షణాల్లో కాంగ్రెస్ తీర్థం తీసుకున్న మాజీ సి.ఎం జగదీశ్ షట్టర్ వంటివారిని కూడా చేర్చుకుని పోటీ చేయించింది. కీలక నేతలు విడివిడిగా చేసిన వాగ్దానాలన్నీ కలిపి అయిదు హామీలుగా ఎన్నికల్లో ప్రచారం చేసింది. ఇవన్నీ సానుకూల ప్రభావం నెరిపాయి. జెడిఎస్ అవకాశవాదానికి విరుగుడుగానూ పనిచేశాయి. పోలింగ్ ముగిసిన మరు రోజునే కుమారస్వామి తనే కింగ్ మేకర్‌నవుతాననీ, కాంగ్రెస్ బిజెపి రెండింటితో మాట్లాడుతున్నానని చెప్పడం ఇందుకు అద్దం పట్టింది. తీరా ఆయనే ఓట్ల లెక్కింపు కన్నా ముందే ఈసారి తన పాత్ర వుండకపోవచ్చని ఒప్పుకోవలసి వచ్చింది. విశ్వసనీయత కోల్పోయిన ఫలితమిది. ఈ ఓట్లు, సీట్లు కూడా కాంగ్రెస్ వైపు మరలడం ఒక కీలక పరిణామం. తొలి ఫలితాల్లో కొంత అస్పష్టత వుండటంతో బిజెపి జెడిఎస్‌తో మంతనాలు ప్రారంభించి భంగపడింది. గాలి జనార్ధనరెడ్డి ఎన్నికవడం, ఇద్దరు రెబల్ అభ్యర్థులు కూడా నెగ్గడం ఈసారి కొత్త పరిణామం. వీరిలో కొందరు కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యంలేదు. ఈ ఎన్నికల గురించిన అనేక అంశాలను ముందు ముందు సమీక్షించుకోవలసే వుంటుంది.

### కీలక కర్తవ్యం

ఇక ఇప్పుడు కొత్త ముఖ్యమంత్రి ఎవరనేదానిపై చర్చ ఉత్కంఠ కేంద్రీకృతమైంది. సిద్దరామయ్య, శివకుమార్‌లలో ఎవరో ఒకరికి ఈ పదవి లభించవచ్చు. అలాగాక ఇద్దరినీ పదవీ కాలం సమంగా విభజించి అవకాశం ఇవ్వొచ్చనేది మరో అంచనా. ఉప ముఖ్యమంత్రి పదవి కల్పించవచ్చు కూడా. అనేక కోణాలలో సీనియారిటీ రీత్యా సిద్దరామయ్యకు అవకాశం రావచ్చు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్‌లలో అనుభవాలు కూడా కాంగ్రెస్ ముందున్నాయి. ఈ వివాదంతో కాంగ్రెస్ చీలిపోతుందని కూడా బిజెపి నేతలు, వారి అనుకూలురు కథలు వదులుతున్నారు. కాంగ్రెస్ సీట్లలో సగం కూడా తెచ్చుకోలేకపోయిన బిజెపి అంత దుస్సాహసం చేయకపోవచ్చు. ఈ ఫలితాల ప్రభావం పక్కనే వున్న తెలంగాణపై తప్పక వుంటుందని కూడా పరిశీలకులు అంచనాలు వేస్తున్నారు. బిఆర్ఎస్ బిజెపిని గట్టిగా వ్యతిరేకిస్తున్న కారణంగా ఇది సానుకూల పరిణామంగా పరిగణించి శుభాకాంక్షలు చెప్పింది. అయితే ఇతర వైరుధ్యాలు కొనసాగుతుంటాయి గనక తమకే మేలు చేస్తుందని కాంగ్రెస్ వారంటున్నారు. ఆ ఊహాగానాల కన్నా మతోన్మాదాన్ని, కేంద్రం నిరంకుశత్వాన్ని ఎదుర్కోవడం కీలకం. ఇప్పటికే వెనకబడి పోయిన బిజెపి ఈ దెబ్బతో మరింత వెనక్కుపోవలసి రావచ్చు.

ఎ.పి లో బిజెపితో అంటకాగుతున్న మూడు ప్రాంతీయ పార్టీలకు కూడా ఇదొక కనువిప్పు కావాలి. ఇక వారితో పొత్తు గురించి కలవరిస్తున్న పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు వంటి వారు కూడా కళ్లు తెరవాల్సి వస్తుంది. 2024 ఎన్నికల పోరాటానికి అవసరమైన అవగాహన కోసం లౌకిక శక్తులు కృషి చేయాల్సి వుంటుంది. కర్ణాటకలో వలె ఒక బలమైన శక్తిగా లేకున్నా కేంద్రాధికారాలతో మత రాజకీయ ప్రభావంతో రాష్ట్రానికి నష్టం చేస్తున్న బిజెపిపై ఉమ్మడిగా పోరాడాల్సిన అవసరాన్ని ఈ తీర్పు మరోసారి గుర్తుచేస్తుంది. పోరాడగలమనే భరోసా ఇస్తుంది. తక్షణమే జరిగే నాలుగు హిందీ రాష్ట్రాలలోనూ బిజెపితో తలపడటానికి అవసరమైన స్థయిర్యం కాంగ్రెస్‌కు పెరుగుతుంది. ఏకపక్ష రాజకీయాల స్థానే బహుళ పక్ష ప్రజాస్వామ్యాన్ని పున:ప్రతిష్టించడం, రాజ్యాంగంలోని లౌకిక, సమాఖ్య విలువలకు పట్టం కట్టడం ఈ తీర్పు అసలైన ప్రాధాన్యత.

★

# రైతుల ఆత్మహత్యలకు అంతం లేదా?

విశ్లేషణ

దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు మరలా పెరుగుతున్నాయి. 2016 నుండి 2021 సంవత్సరాల మధ్య 64,222 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతుల్లో ఎక్కువమంది పేద, దిగువ మధ్యతరగతి, వ్యవసాయ కూలీలు. వీరిలో సామాజికంగా బలహీన వర్గాలకు చెందిన వారు అత్యధికం. ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రచారాలు చేసుకుంటుండగా మరోవైపు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఇది పాలకుల ప్రకటనలకు, ప్రజల అనుభవాలకు మధ్యనున్న అంతరానికి ఓ నిదర్శనం. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే గత ఆరేళ్లల్లో ప్రతి సంవత్సరం సగటున పది వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారిక రికార్డులకు ఎక్కని రైతుల ఆత్మహత్యలు ఇంతకు రెట్టింపు వుంటాయి. వ్యవసాయాధారిత దేశంలో ఇంతమంది అర్థాంతరంగా ఊపిరి తీసుకుంటుంటే పాలకులు సిగ్గు పడాల్సిందిపోయి నిబంధనల చాటున రైతుల ఆత్మహత్యలు రికార్డుల్లోకి ఎక్కకుండా అడ్డుకుంటున్నారు.

### తగ్గుతున్న రైతుల ఆదాయం - పెరుగుతున్న అప్పులు

వ్యవసాయం మీద మాత్రమే ఆధారపడి తమ కుటుంబాన్ని పోషించుకోగలమనే ధైర్యం ఏ రైతు కుటుంబంలోనూ లేదు. అందుకే తమ పిల్లలకు వ్యవసాయం వద్దని గ్రామీణ పెద్దలు చెబుతుంటే, వ్యవసాయ కుటుంబాలతో సంబంధం కలుపుకోవడానికి ఆడపిల్లల తల్లిదండ్రులు అయిష్టత చూపిస్తున్నారు. జాతీయ గణాంకాల శాఖ 2021 సెప్టెంబర్ 10న ప్రకటించిన నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం వ్యవసాయ సాగు ద్వారా రోజుకు రైతుకు వచ్చే సగటు ఆదాయం కేవలం రూ.27 కాగా, నెలకు రూ. 816.50 పైసలు. సగటున ఒక కుటుంబం పంటల సాగు ద్వారా రూ. 3,798 మాత్రమే పొందుతున్నది. 2013 సర్వే నుండి 2019 నాటికి రైతులు వ్యవసాయం మీద సగటున సంవత్సరానికి పొందుతున్న ఆదాయం రూ.6,442 నుండి రూ.10,218కి పెరిగినట్లు ఇది తమ ఘనత అయినట్లు బిజెపి నేతలు చెబుతున్నారు. వాస్తవంగా 2013లో ఒక రైతు కుటుంబం సాగు ద్వారా రూ. 3,081 సంపాదించగా 2012 ధరలతో పోలిస్తే ఈ ఆదాయం రూ. 2,770కి సమానం. 2019లో రైతు కుటుంబ సగటు ఆదాయం రూ.3,798 మాత్రమే. పంటల ఉత్పత్తి ద్వారా వచ్చే ఆదాయం 2013 నుండి 2019 నాటికి 5 శాతం పైగా తగ్గింది. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, విద్య, వైద్యం, ఇతర ఖర్చుల ధరలతో పోలిస్తే వాస్తవ ఆదాయం మరింతగా తగ్గిపోవడమే కాక తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయారు. 2019 సర్వే ప్రకారం దేశంలోని 50 శాతం రైతాంగ కుటుంబాలకు సగటున రూ. 74,121 అప్పులు వున్నాయి. బ్యాంకులు వ్యవసాయ రుణాలు పెంచాల్సిన పరిస్థితి నుండి తీవ్రమైన పతనం వైపు సాగాయి. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకు రుణాలు అందకుండా చేయడంతో వడ్డీ వ్యాపారుల ధనదాహానికి రైతాంగం బలైపోయింది. 1990 నుండి 2011 మధ్య వ్యవసాయదారులకు ప్రత్యక్షంగా రూ. 20 వేల కన్నా తక్కువ వుండే బ్యాంకు రుణాలు 92 శాతం నుండి 48 శాతానికి తగ్గిపోగా ఇదే సమయంలో రూ.10 లక్షల కన్నా ఎక్కువ మొత్తంలో ఇచ్చే రుణాలు 4 శాతం నుండి 23 శాతానికి పెరిగాయి. పేద రైతులకు రుణ సదుపాయం కల్పించే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్)ను దెబ్బతీసే విధానాలను కేంద్ర ప్రభుత్వమూ, రిజర్వు బ్యాంకు చేపట్టాయి. దేశవ్యాప్తంగా 90 వేల సహకార సంఘాలు మూతపడే ప్రమాదం ఏర్పడింది.

**వి. రాంభూపాల్**

### సంపన్నుల అనుకూల ప్రభుత్వ విధానాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పేరుతో అమలు చేస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకం వాస్తవ సాగు సమస్యలను పరిష్కరించడంలేదు. కేంద్ర ప్రభుత్వ రైతు పథకాల్లో సాయిల్ హెల్త్ కార్డు పథకం, పరంపరాగత్ కృషి వికాస్ యోజన, ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన, నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్, ప్రధాన మంత్రి ఫసల్ బీమా, వడ్డీ రాయితీ పథకం ముఖ్యమైనవి. ఇవి కాకుండా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రైతు భరోసా, రైతు బంధు లాంటి అనేక పేర్లతో వివిధ పథకాల పేర్లతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నాయి. ఈ పథకాల వల్ల రైతుల పరిస్థితి మెరుగుపడకపోగా, మరింత దిగజారుతున్నది. స్వాతంత్ర్యానంతరం వ్యవసాయ అభివృద్ధికి పాలకులు కొన్ని చర్యలు చేపట్టినా, ఈనాటికి రైతుల కోసం కొన్ని పథకాలు అమలు అవుతున్నాయన్నా అవి రైతుల మీద ప్రేమతోనో, రైతులను ఆదుకోవాలనే చిత్తశుద్ధితోనో చేపట్టినవి కావు. ప్రభుత్వాలను ఎన్నుకునే ఓటర్లలో అత్యధికమంది గ్రామీణ భారతంలో నివసిస్తూ వుండడం ఒక కారణమైతే, స్వాతంత్రోద్యమంలో రైతాంగ పోరాటాలు నిర్వహించిన పాత్ర మరో కారణం. స్వదేశీ పాలన ప్రారంభ కాలంలో దేశీయ ఆహార ధాన్యాల ఉత్పత్తి తక్కువగా వుండి విదేశాల మీద ఆధారపడే పరిస్థితి వుండడం కూడా రైతు పథకాలకు కారణం. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రభుత్వ మద్దతు ధరలు-మార్కెటింగ్ వ్యవస్థ, బ్యాంకుల రుణ సదుపాయం, సహకార వ్యవస్థ, వ్యవసాయ పరిశోధనలు, అధిక దిగుబడి వంగడాల ఉత్పత్తి ఇవన్నీ పాలకుల అవసరాల కోసం చేపట్టిన విధానాల్లో భాగమే.



> ప్రభుత్వ విధానాల మార్పులు రైతుల ఆత్మహత్యలను పెంచుతున్నాయి. ప్రభుత్వ రుణ సదుపాయం తగ్గిపోవడం, సహకార వ్యవస్థ పూర్తిగా మూతపడడం, ప్రస్తుత బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలు, విధానాలు, విద్యుత్ చట్టాలు రైతాంగాన్ని భూముల నుండి తరిమివేసేలా లేదా ఆత్మహత్యలను పెంచే విధంగా వున్నాయి. వీటికి తోడు ప్రకృతి వైపరీత్యాలు రైతులను ముంచేస్తున్నాయి. గత రెండు సంవత్సరాల్లో అధిక వర్షాల వల్ల రాష్ట్రంలోని 14 జిల్లాల్లో కోట్ల రూపాయల రైతుల పెట్టుబడులు మట్టిపాలు కావడం చూస్తూనే వున్నాం.

1991 నుండి అమలు చేసిన ప్రపంచీకరణ విధానాలు వ్యవసాయాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. సాంప్రదాయికంగా వాడే విత్తనాలు, ఎరువుల స్థానంలో బహుళజాతి కంపెనీలవి వాడాల్సిన పరిస్థితి అనివార్యమైంది. గ్రామీణ ప్రాంతంలో నివసిస్తూ, వ్యవసాయం మీద ఆధారపడిన 85 శాతం మందికి 2 ఎకరాల కన్నా తక్కువ భూమి వున్న పరిస్థితుల్లో ప్రభుత్వాలు చేపట్టే చర్యలేవైనా వీరిని ఆదుకునేలా వుండాలి. కాని మన పాలకులు (పార్టీలు ఏవైనా) అనుసరిస్తున్న విధానం వైరుధ్యాలతో కూడుకొని వుంది. చిన్న, సన్నకారు రైతులను విస్మరించి, ధనిక రైతాంగం, భూస్వామ్య ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలు మారుతూ వచ్చాయి. ఇవి వ్యవసాయ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేశాయి. రైతులను ఆదుకోవడంలో కొంత మేరకు ఉపయోగపడిన జాతీయ ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ), మద్దతు ధరల ప్రకటన, రుణ సదుపాయం లాంటి అన్నింటిని సమూలంగా మార్చివేస్తున్నారు.

### ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు

గత మూడు దశాబ్దాల్లో వ్యవసాయ పెట్టుబడులు ఎన్నడూ లేనంత భారీగా పెరిగిపోయాయి. విత్తనాలు మొదలుకొని ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు, యంత్రాల వినియోగం పెరిగిపోయింది. నగదు చేతిలో వుంటే తప్ప వ్యవసాయం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇది సహజంగానే చిన్న, సన్నకారు రైతులకు గుదిబండగా మారింది. వ్యవసాయ సాగు భూములకు నీటి పారుదలను కల్పించాల్సిన ప్రభుత్వాలు క్రమంగా ఆ బాధ్యత నుండి తప్పుకున్నాయి. వర్షాధార సాగు రైతుల జీవితాలను కుంగదీసింది. దీనివల్ల బోర్లపై ఆధారపడటం ఎక్కువైంది. మెట్ట ప్రాంతాల్లో బోర్ల కింద సాగుచేయడం పెరిగింది. ప్రభుత్వాలు ఇస్తామన్న డ్రిప్, స్ప్రింక్లర్ల సహాయం బోర్ల వ్యవసాయాన్ని పెంచేసింది. అనేక కష్టాలకోర్చి సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. 2010-11లో క్వింటా పత్తి ధర రూ. 6,500 కాగా ప్రస్తుతం రూ. 3.500 నుండి రూ. 4 వేల లోపు వుంది. పసుపు, కందులు, మినుములు, జొన్న, మొక్కజొన్న ఇలా అన్ని రకాల పంటల ధరలు గత దశాబ్దంతో పోలిస్తే పెరుగుదల లేకపోగా తగ్గాయి. దిగుబడి సుంకాలను సరళీకరించడం ఇందుకు ప్రధాన కారణం. పెట్టుబడి ఖర్చులు మాత్రం మూడింతలు పెరిగాయి. ప్రభుత్వ విధానాల మార్పులు రైతుల ఆత్మహత్యలను పెంచుతున్నాయి. ప్రభుత్వ రుణ సదుపాయం తగ్గిపోవడం, సహకార వ్యవస్థ పూర్తిగా మూతపడడం, ప్రస్తుత బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలు, విధానాలు, విద్యుత్ చట్టాలు రైతాంగాన్ని భూముల నుండి తరిమివేసేలా లేదా ఆత్మహత్యలను పెంచే విధంగా వున్నాయి. వీటికి తోడు ప్రకృతి వైపరీత్యాలు రైతులను ముంచేస్తున్నాయి. గత రెండు సంవత్సరాల్లో అధిక వర్షాల వల్ల రాష్ట్రంలో 14 జిల్లాల్లో కోట్ల రూపాయల రైతుల పెట్టుబడులు మట్టిపాలు కావడం చూస్తూనే వున్నాం.

### కేరళ వామపక్ష ప్రభుత్వ ప్రత్యామ్నాయ విధానాలు

కేరళలోని వామపక్ష ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు త్రిముఖ వ్యూహం అనుసరిస్తూ వచ్చింది. ఇందులో భాగంగా రుణాల ఊబిలో వున్న రైతులకు తక్షణం ఉపశమనం అందించడం, వ్యవసాయోత్పత్తుల ధరలను స్థిరీకరించడం, వ్యవసాయ ఉత్పాదకతను, ఆదాయాలను పెంచడం వంటివి చేసింది. రుణ విమోచన కమిషన్ ద్వారా రైతుల రుణాలను మాఫీ చేసింది. రాయితీతో కూడిన వ్యవసాయ పెట్టుబడి సహాయాలు అందించడం ద్వారా ఉత్పత్తి ఖర్చులను తగ్గించే చర్యలను అమలు చేస్తుంది. పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తున్నది. వరి ధాన్యానికి 2006లో కేంద్రం క్వింటాల్‌కు రూ. 570 మద్దతు ధర ప్రకటించగా, కేరళ ప్రభుత్వం ప్రోత్సాహక బోనస్ పేరుతో ఆ సంవత్సరం రూ.707కు కొనుగోలు చేసి, 2011 నాటికి రూ.1140, 2020-21లో కేంద్రం మద్దతు ధర రూ.1868 కాగా కేరళ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనంతగా క్వింటాల్ రూ.2,800లకు కొనుగోలు చేసింది. వ్యవసాయ కూలీలకు అమలవుతున్న 'కుడుంబశ్రీ' పథకం అద్భుతాలను సృష్టిస్తున్నది. రాష్ట్రానికి ఉన్న పరిమిత వనరులతో కూడా రైతులను, కూలీలను ఎలా ఆదుకోవచ్చునడానికి ఒక నమూనాగా కేరళ వామపక్ష ప్రభుత్వ విధానాలు వున్నాయి. మన రాష్ట్రంలో అధికారంలో వున్న పార్టీ పేరులో రైతు వుంది గాని రైతులకు వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వ విధానాలనన్నింటిని అమలు చేస్తూ రైతు ఆత్మహత్యల్లో దేశంలో నాలుగో స్థానంలో వుంది. రైతు ఆత్మహత్య అంటే ఒక వ్యక్తి ఆత్మహత్య కాదు, దేశానికి కీలకమైన వ్యవస్థ ఆత్మహత్య కాబడడం. అందుకే నిజమైన దేశభక్తులంతా రైతు ఆత్మహత్యలకు వ్యతిరేకంగా గళం విప్పాలి, గర్జించాలి.

**/వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు/**

# పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట

## పదహారేళ్లలో 11 ఏనుగులు, 18 మంది ప్రజల మృత్యువాత

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

అటు ఏనుగుల సంరక్షణ, వాటి నుంచి ప్రజల ప్రాణాల రక్షణ విషయంలో పాలకుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. గడిచిన పదహారేళ్లలో 11 ఏనుగులు, 18మంది మనుషులు, పదుల సంఖ్యలో పశువులు చనిపోవడం ఇందుకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. అయినా పాలకులు చలించకపోవడం పట్ల జనం ఆగ్రహించ కుంటున్నారు. అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా శ్రావణం విద్యుదాఘాతంతో ఒకేసారి నాలుగు ఏనుగులు మృత్యువాత పడిన సంఘటన చర్చనీయాంశగా మారింది. ఇంత జరిగినా నేటికీ ఏనుగుల సమస్య రాజకీయ అజెండా కాలేకపోయింది. నవ్విపోదురుగాక నాకేంటి అన్న చందంగా వ్యవహరించడమే ఇందుకు కారణమని జనం చర్చించు కుంటున్నారు. వాస్తవానికి ఏనుగుల సమస్య ఈ నాటిది కాదు. 2007లోనే ఒడిశాలోని లకేరి అటవీ ప్రాంతం నుంచి ఏనుగుల గుంపు అప్పటి ఉమ్మడి జిల్లా నేటి పార్వతీపురం జిల్లాలోకి ప్రవేశించాయి. అక్కడ శత్రువులు ఎక్కువగా ఉండడంతో ఇటువైపు తరలి వచ్చినట్లుగా అప్పటి నుంచి అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. నాగావళి నదితోపాటు మన్యం జిల్లాలోని కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ, అటు భామిని, సీతంపేట, వీరఘట్టం తదితర మండలాల్లో తోటపల్లి, పట్టిగెడ్డ తదితర జలాశయాలు, ఏజెన్సీలు నిత్యం పారే సెలయేళ్లు ఉండడంతో పాటు చెరకు, అరటి, జీడితోటలు వరి, మొక్కజొన్న వంటి పంటలు విరివిరిగా సాగవుతున్నాయి. ఇవన్నీ ఏనుగులకు అడ్డాగా మారాయి. పంటలు తినేయడం, ధ్వంసం చేయడం, నదులు, సెలయేళ్లలో నీరుతాగడం, దట్టమైన అటవీ ప్రాంతంలో సేదదీరడం అలవాటుగా మారింది. ఈ క్రమంలో ఇటు మనుషులు, అటు ఏనుగులు చనిపోతున్నాయి. పంట నష్టంతో రైతులు తీవ్రంగా నష్టపోయినా, మనుషుల ప్రాణాలు పోయినా బతికేసున్నప్పుడు పాలకులు పట్టించుకోవడం లేదు. ఎట్టకేలకు 2010లో అప్పటి రాష్ట్ర అటవీశాఖ మంత్రి హయాంలో ఆపరేషన్ గజేంద్ర పేరిట ఏనుగుల తరలింపు కార్యక్రమం చేపట్టింది. ఏనుగులు ఒడిశా వెళ్లాక చనిపోవడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో, ఆ కార్యక్రమాన్ని నిలిపివేశారు. ఆ తరువాత స్థానికంగానే ఎలిఫేంట్ జోన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ ఆచరణలో అమలుకు నోచుకోలేదు. దీంతో, ఏనుగుల గుంపు రాక ప్రారంభం నుంచి నేటి వరకు మొత్తం 18మంది ఏనుగుల దాడిలో ప్రాణాలు కోల్పోయారు.


దక్షిణమధ్య రైల్వే

ఇ-టెండర్ నోటీసు ఆహ్వానం (http://ireps.gov.in ద్వారా) PUB/0493

భారత రాష్ట్రపతి మరియు సిఇ/సి-I/ఎస్‌సి, సిఇ/సి-III/ఎస్‌సి, సిఇ/సి-వి/ఎస్‌సి, సిఇ/సి-III/ఎస్‌సి మరియు సిఇ/సి-II/ఎస్‌సి కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ఎస్.సి.రైల్వే, సికింద్రాబాద్, తరపున క్రింది విధమైన పనుల కొరకు ఇ-టెండర్‌లు ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 01. నిట్ నం.: 18-సిఎఓ-సి-ఎస్‌సి-2023, తేది: 03/05/2023, పని పేరు: ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-గుంతకల్లు డివిజన్- నంద్యాల మరియు బేతంచర్ల స్టేషన్ల మధ్య డోబ్లింగ్ : 1. బుగ్గనిపల్లి సెమెంట్‌నగర్ క్రాసింగ్ స్టేషన్, కృష్ణమ్మకోన హాల్ట్ స్టేషన్ మరియు పన్యం క్రాసింగ్ స్టేషన్ల వద్ద స్టేషన్ భవనముల ప్రతిపాదిత నిర్మాణం తో పాటు ప్లాట్‌ఫాములు, ప్లాట్‌ఫామ్ ఫెన్సింగ్ గోడ, ప్లాట్‌ఫాములు మరియు సిఓపిలు, ఆర్‌ఆర్ తాపీపని, కాంపౌండ్ గోడ, ప్రసరణ ప్రాంతం మరియు రోడ్డు వేయడం కొరకు ఎర్త్ పనులు. 2) బుగ్గనపల్లి మరియు పన్యం స్టేషన్ల వద్ద ఎఫ్ఓబిల ప్రతిపాదిత నిర్మాణం. 3) బేతంచర్ల మరియు నంద్యాల మధ్య ఎల్‌సి గేట్ లాడ్జస్, ఐబి హట్స్, ఎండ్ గూమిటీస్‌లు మరియు ఇతర పనుల ప్రతిపాదిత నిర్మాణం. వివరాలు: అంచనా ఖరీదు : రూ.25,98,72,465.98/-, ఇఎమ్‌డి : రూ.14,49,400.00/-, పూర్తి కాలం: 12 (పన్నెండు) నెలలు, ప్రారంభ తేది: 26.05.2023, 15.00 గం.

క్ర.సం.: 2, నిట్ నం.: 19-సిఎఓ-సి-ఎస్‌సి-2023, తేది: 03.05.2023, పని పేరు: ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-కోటిపల్లి-నర్సాపూర్ న్యూ బిజి లైన్- అమలాపురం-చించినాడ స్టేషన్ల మధ్య నుండి 58 కి.మీ. నుండి 90.40 కి.మీ. సవరించబడిన ఎఫ్ఎల్ఎస్. వివరాలు: అంచనా ఖరీదు: రూ.78,84,510.51/-, ఇఎమ్‌డి : 1,57,700.00/-, పూర్తికాలం: 03 (మూడు) నెలలు, ప్రారంభ తేది: 26.05.2023, 15.00 గం.

క్ర.సం. : 3, నిట్ నం.: 20-సిఎఓ-సి-ఎస్‌సి-2023, తేది: 03.05.2023, పని పేరు: ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-సికింద్రాబాద్ డివిజన్- సికింద్రాబాద్-ఖాజీపేట సెక్షన్: చర్లపల్లి స్టేషన్ వద్ద కొత్త కోచింగ్ టెర్మినల్ సౌకర్యాల అభివృద్ధితో చర్లపల్లి స్టేషన్ వద్ద పిట్ లైన్ల వాతావరణం మొత్తం కప్పబడిన ఉన్న ఓవర్ షెడ్ ప్రతిపాదిత నిర్మాణం. వివరాలు: అంచనా ఖరీదు: రూ.17,67,16,190.00/- ఇఎమ్‌డి : రూ.10,33,600.00/-, పూర్తి కాలం: 06 (ఆరు) నెలలు, ప్రారంభ తేది: 26.05.2023, 15.00గం.

క్ర.సం.: 4, నిట్ నం.: 21-సిఎఓ-సి-ఎస్‌సి-2023 తేది: 11.05.2023, పని పేరు: ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-గుంటూరు-గుంతకల్లు (డోబ్లింగ్): ఆమోదించబడిన నాణ్యత కలిగిన రబ్బరైజ్డ్ లెవెల్ క్రాసింగ్ ప్యాడ్‌ల తయారీ, సరఫరా మరియు సంస్థాపన మరియు "లెవల్ క్రాసింగ్‌ల వద్ద రబ్బరైజ్డ్ ఉపరితలం కోసం ఫంక్షనల్ స్పెసిఫికేషన్" (జూలై-2019లో ఆర్‌డిఎస్‌ఓ జారీ చేసిన విధంగా) లెవెల్ క్రాసింగ్‌ల వద్ద రైల్వే ట్రాక్ వద్ద, తగిన క్లెయిమ్ ఏర్పాట్ల ద్వారా నిర్ధారించడం రబ్బరైజ్డ్ రోడ్డు. 3.50 మీటర్ల వెడల్పు గల రహదారి ఉపరితలం ట్రాక్ వెంట ఆమోదించబడిన పొడవు మరియు వెడల్పు గల రబ్బరు ప్యాడ్‌లను ఉపయోగించి సిద్ధం చేయాలి. ట్రాక్ లోపల రబ్బరు ప్యాడ్‌లను రెండు రన్నింగ్ రైల్స్ మధ్య మరియు రన్నింగ్ రైల్స్ వెలుపల రన్నింగ్ రైల్స్ మరియు ఆర్‌సిసి ఎడ్జ్ బీమ్ మధ్య ఉంచాలి. వికెఎన్ యార్డ్ యొక్క 82/9-83/0 కి.మీ. వద్ద ఎల్‌సి నం.264 వద్ద ఆమోదించబడిన డ్రాయింగ్ ప్రకారం అసెంబ్లీని నిలుపుకోవడానికి అంచు వద్ద ఎమ్-35 గ్రేడ్ ఆర్‌సిసి ఎడ్జ్ బీమ్‌ను కలిగి ఉంటుందిబీ ఎన్‌ఆర్‌టి యార్డ్ యొక్క 44/9-45/0 కి.మి. వద్ద ఎల్‌సి నం.283 మరియు ఎస్‌టియుఆర్ యార్డ్ యొక్క 35/3-4 కి.మీ. వద్ద ఎల్‌సి. నం.291. వివరాలు: అంచనా ఖరీదు: రూ.94,88,182.00/-, ఇఎమ్‌డి : రూ.1,89,800.00/-, పూర్తి కాలం: 04 (నాలుగు) నెలలు. ప్రారంభ తేది: 02.06.2023, 15.00 గం.

క్ర.సం.: 6, నిట్ నం.: 22-సిఎఓ-సి-ఎస్‌సి-2023 తేది: 11.05.2023, పని పేరు: ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- ఖాజీపేట-బల్లార్షా స్టేషన్ల మధ్య విద్యుద్దీకరణతో ప్రతిపాదిత 3వ లైన్, పొట్కపల్లి మరియు ఉప్పల్ స్టేషన్ల (రెండు యార్డ్‌లతో సహా) మధ్య సిహెచ్ : 312691.00మీ. నుండి సిహెచ్: 343751.00మీ. కొత్తగా ప్రారంభించిన 3వ లైన్ ట్రాక్ నిర్వహణ. వివరాలు: అంచనా ఖరీదు: రూ.1,69,01,460.40/-, ఇఎమ్‌డి : రూ.2,34,500.00/-, పూర్తి కాలం : 12 (పన్నెండు) నెలలు, ప్రారంభ తేది: 02.06.2023, 15.00 గం.

క్ర.సం.: 6, సవరణ నం.: 1,2 మరియు 3, తేది 28.04.2023, 01.05.2023 మరియు 11.05.2023, ఉద్దేశించిన బిడ్డర్లు దయచేసి సవరణను గమనించగలరు.

1) బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కొరకు https://ireps.gov.in లాగిన్ అవ్వండి.

2) టెండర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు టెండర్ వ్యవధి కాలం ముగింపుకు పదిహేను రోజుల ముందు సమర్పించాలి.

3) ఏదైనా సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండర్ సమర్పణ కాలం ప్రారంభం వరకు టెండరర్లు చూసుకోవాలి.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్.

తేది: 09.05.2023, ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.డిఆర్ఎమ్/వర్క్స్/ఎస్‌సి/72-75/2023/ఓటి PUB/0494

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారుని తరఫున 07.06.2023, 14.00గం. వరకు క్రింది విధమైన పనులు కొరకు ఇ-టెండర్ ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 1 ఇ-టెండర్ నం.: 72-సిఆర్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: డబ్ల్యుడి-ఎస్‌సి-కెజెడ్‌జె సెక్షన్: 1) 5.093 కి.మీ.లు. బల్లాస్ట్ మొత్తం పొడవు కొరకు డీప్ స్ర్కీనింగ్ చేయడం మరియు బల్లాస్ట్ కుషన్‌కు 30 సెం.మీ. పెంచడం మరియు సిటిఆర్ (పి) తో పాటు తిరిగి చెల్లించడం. 2) 5.773 కి.మీ.ల. మొత్తం పొడవు క ఒరకు టిఆర్‌ఆర్ (పి). 3) డిఇఎన్-సెంట్రల్/ఎస్‌సి సెక్షన్ కింద 2.79 కి.మీ.లు. బల్లాస్ట్ యొక్క మొత్తం పొడవు కొరకు డీప్ స్ర్కీనింగ్ మరియు బల్లాస్ట్ కుషన్‌కు 35 సెం.మీ. పెంచడం మరియు టిఎస్ఆర్ (పి) తో పాటు తిరిగి చెల్లించడం. సుమారు టెండర్ విలువ రూ.లో: 1,86,69,236/-, ఇఎమ్‌డి (రూ.) : 2,43,400/- పూర్తి కాలం నెలల్లో : 09, నిర్వహణ కాలం నెలల్లో: 45 (రోజులు)

క్ర.సం.: 2, ఇ-టెండర్ నం.: 73-డబ్ల్యూ-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: 1) ఎస్‌సి-డబ్ల్యుడి సెక్షన్: 0.555 కి.మీ.లు. బల్లాస్ట్ కొరకు మొత్తం పొడవు డీప్ స్ర్కీనింగ్ మరియు బల్లాస్ట్ కుషన్‌కు 35 సెం.మీ. పెంచడం మరియు టిఎస్ఆర్ (పి) తో పాటు తిరిగి చెల్లించడం. 2) వికెబి-పిఆర్ఎల్ఐ(ఎస్ఎల్) : 40.815 కి.మీ.లు. మొత్తం పొడవు కొరకు టిఆర్‌ఆర్(పి). 3) డిఇఎన్/వెస్ట్/ఎస్‌సి సెక్షన్ కింద 1.33 కి.మీ.లు బల్లాస్ట్ కొరకు మొత్తం పొడవు డీప్ స్ర్కీనింగ్ మరియు బల్లాస్ట్ కుషన్‌కు 35 సెం.మీ. పెంచడం మరియు టిఎస్ఆర్ (పి)తో పాటు తిరిగి చెల్లించడం. సుమారు టెండర్ విలువ రూ.లో: 1,92,18,279/-, ఇఎమ్‌డి (రూ.) : 2,46,100/-, పూర్తి కాలం నెలల్లో: 09, నిర్వహణ కాలం నెలల్లో: 45 (రోజులు).

క్ర.సం.: 3, ఇ-టెండర్ నం.: 74-ఎన్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: ఎస్ఆర్.డిఇఎన్/నార్త్/ఎస్‌సి అధికార పరిధిలో ట్రిప్లింగ్ పనుల ఫండ్స్‌తో 144 సంఖ్యల క్వార్టర్స్ నిర్మాణం. సుమారు టెండర్ విలువ రూ.లో: 38,72,23,840/-, ఇఎమ్‌డి (రూ.) : 20,86,200/-, పూర్తి కాలం నెలల్లో : 24, నిర్వహణ కాలం నెలల్లో : 36.

క్ర.సం.: 4, ఇ-టెండర్ నం.: 75-ఎన్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: బిపిక్యూ-కెజెడ్‌జె సెక్షన్: ఎస్‌డబ్ల్యూ 1) 14.407 కి.మీ.లు. పొడవు కొరకు రైలు ద్వారా పునరుద్ధరణ. ఎస్‌డబ్ల్యూ 2) 6.646 కి.మీ.లు యొక్క పొడవు కొరకు స్లీపర్ ద్వారా పునరుద్ధరణ. ఎస్‌డబ్ల్యూ 3) 8.245 కి.మీ.లు యొక్క మొత్తం పొడవు కొరకు లూప్ లైన్ కొరకు సిటిఆర్ (ఎస్) ఎస్‌డబ్ల్యూ 4) 11.275 కి.మీ.లు యొక్క పొడవు కొరకు లూప్ లైన్ కొరకు రైల్ ద్వారా పునరుద్ధరణ(లు). ఎస్‌డబ్ల్యూ 5) 4.857 కి.మీ.లు. యొక్క పొడవు కొరకు బిసిఎమ్‌తో టిబిఆర్. ఎస్‌డబ్ల్యూ 6) 8.093 కి.మీ.లు. పొడవు కొరకు లూప్ లైన్ కొరకు మాన్యువల్ డీప్ స్ర్కీనింగ్ తో టిబిఆర్, ఎస్‌డబ్ల్యూ 7) 134.62 కి.మీ.లు పొడవు కొరకు టిఎఫ్ఆర్. ఎస్‌డబ్ల్యూ 8) ఎస్ఆర్.డిఇఎన్/నార్త్/ఎస్‌సి సెక్షన్ కింద డైరెలింగ్ స్విచ్‌లు-8 సెట్లు మరియు వంగిన మరియు సిఎమ్ఎస్‌సి-31 సెట్లు, మరియు టిడబ్ల్యూఎస్-8 సెట్లు. తో టిటిఆర్. సుమారు టెండర్ విలువ రూ.లో : 7,29,33,486/-, ఇఎమ్‌డి (రూ.): 5,14,700/-, పూర్తి కాలం నెలల్లో: 12, నిర్వహణ కాలం నెలల్లో : 45 (రోజులు).

1. టెండరర్లు ఇ-టెంటరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లు ఏవీ పరిగణించబడవు.

2. భావి టెండరర్లందరూ ఆన్‌లైన్ చెల్లింపులు/బిజి ద్వారా మాత్రమే ఇఎమ్‌డి చెల్లించాలని అభ్యర్థించడమైనది.

3. ఏ విధమైన కారణం చెప్పకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వే కు ఉంది.

4. భావి టెండరర్లందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపు నం.లు. పొందాలని మరియు వారి ఆఫర్‌తో పాటు సమర్పించాలని సూచించబడ్డారు.

సీనియర్.డిఇఎన్/కో-ఆర్డినేషన్/ సికింద్రాబాద్

టెండర్ నోటీసు PUB/0495

భారత రాష్ట్రపతి మరియు సీనియర్. డివిజినల్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్, సికింద్రాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ తరపున క్రింది విధమైన పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా 11.05.2023, 15.00గం వరకు ఓపెన్ టెండర్లను ఆహ్వానించడమైనది.

టెండర్ నం.మరియు తేది: సి-ఎస్‌జి-36-435, తేది: 11.05.2023, బాక్స్ పుషింగ్ పద్ధతి ద్వారా పిపిజెడ్-ఎమ్‌సిఐ మధ్య నం.261/1 కి.మీ.-260/45 (ఎమ్‌సిఐ యార్డ్) వద్ద మనుషులు నడిపే ఎల్‌సి నం.56 బదులుగా సైజ్ 2×5.5×3.40 మీ. యొక్క ప్రీ-కాస్ట్ ఆర్‌సిసి బాక్స్ గా నం.260/41-43 కి.మీ. వద్ద వంతెన నం.145బి (ఆర్‌యుబి) యొక్క ప్రతిపాదిత నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 2. బాక్స్ పుషింగ్ పద్ధతి ద్వారా ఆర్‌ఇసిహెచ్-బిపిఎ స్టేషన్ల మధ్య నం.231/14-16 కి.మీ. (ఆర్‌ఇసిహెచ్ యార్డ్) వద్ద మనుషులు నడిపే ఎల్‌సి.నం.65 కి బదులుగా ప్రీ-కాస్ట్ ఆర్‌సిసి బాక్సు సైజ్ 1×5.5×5.0మీ. గా నం.231/26-28 వద్ద కొత్త వంతెన నం.184బి (ఆర్‌యుబి) యొక్క ప్రతిపాదిత నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 3. ఎస్ఆర్.డిఇఎన్/సెంట్రల్/ఎస్‌సి సెక్షన్ కింద ఇఎల్ఎస్/కెజెడ్‌జె కి చేరుకోవడానికి ఇఎల్ఎస్ సిబ్బంది కొరకు ఎల్‌హెచ్ఎస్ ప్రతిపాదిత నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 4. %+-జన్గ% స్టేషన్ల మధ్య కి.మీ.నెం: 209/23-26 వద్ద కొత్త వంతెన నెం.282/ఎ యుపి మరియు డిఎన్ ప్రతిపాదిత నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 4. జిటి-సిహెచ్‌జెడ్ స్టేషన్ల మధ్య కి.మీ.నెం: 209/23-26 వద్ద కొత్త వంతెన నెం.282/ఎ యుపి మరియు డిఎన్ ప్రతిపాదిత నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 4×5.0×1.50మీ (ఓపెన్ కట్ మరియు ఆర్‌హెచ్ గిర్డర్ పద్ధతిలో యుపి మరియు డిఎన్ లైన్‌లలో వాస్తవ పరిమాణం లేదా ఆర్‌సిసి బాక్స్ మరియు 622 మీ.మీ. బెడ్‌ను తగ్గించడం ద్వారా ఉదా. బ్రిడ్జ్ నెం.283 కోసం అదనపు నీటి మార్గాన్ని అందించడం కోసం పొడిగింపు కొరకు ప్రతిపాదన. 5. కెజెడ్‌జె-బిపిక్యూ సెక్షన్: 1) ఎఎస్ఎఎఫ్-ఆర్ఎల్‌డబ్ల్యూ సెక్షన్ మధ్య 220/1-219/29 కి.మీ. వద్ద వంతెన నం. 192 అప్, 2) పిఆర్‌పిఐ-జిడిసిఆర్ సెక్షన్ 24.865 వద్ద వంతెన నం.53 ఎస్ఎల్, 3) ఎమ్ఎజిహెచ్-ఆర్‌జెయుఎ సెక్షన్ మధ్య 1.788 కి.మీ. వద్ద వంతెన నం.1 ఎస్ఎల్ యొక్క పునర్నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదిత సిగ్నలింగ్ ఏర్పాట్లు. సుమారు విలువ (రూ.) : రూ.2,79,70,330/-, ఇఎమ్‌డి (రూ.) : రూ.1,59,400/-, టెండర్ పుస్తకం ఖరీదు: రూ.0/-

జిసిసి 2022 ప్రకారం ఇఎమ్‌డి/బిడ్ సెక్యూరిటీ చెల్లించాలి. తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in ను సందర్శించండి.

ఐఆర్ఎస్‌జిసిసి-2022 ప్రకారం, మొత్తం టెండర్‌దారులకు ఖర్చు లేకుండా ఇ-టెండర్ ఫారములను జారీ చేయడమైనది. (రెఫ్: ఐఆర్‌జిసిసి2022 భాగం-1, నిబంధన-3

సీనియర్.డివిజినల్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్, సికింద్రాబాద్.

ఇ-టెండర్ నోటీసు ఆహ్వానం (http://ireps.gov.in ద్వారా) PUB/0496

భారత రాష్ట్రపతి మరియు చీఫ్. ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ తరపున టెండరింగ్ యొక్క సింగల్ పాకెట్ సిస్టం లో క్రింది విధమైన పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

తేది: 12.05.2023, నిట్ నం.ఇ(జిఎస్)/సిఎన్/2023-2024

క్ర.సం.: 1, పని పేరు: టెండర్ నం.03-2023-2024-ఇ-జిఎస్‌సిఎన్: 24 నెలల వ్యవధిలో విద్యుత్ ఆస్తుల నిర్వహణ- రైలు నిర్మాణ నిలయం మరియు ఓఆర్‌హెచ్ (నిర్మాణం) కు అనుబంధం. వివరాలు: అంచనా ఖరీదు: రూ.33,95,526.00/-, ఇఎమ్‌డి : రూ.67,900.00/-, డాక్యుమెంట్ ఖరీదు: లేదు, పూర్తి కాలం: 24 (నెలలు), ముగింపు తేది: 05.06.2023, 15.00 గం.

2. టెండర్ నం.04-2023-2024-ఇ-జిఎస్‌సిఎన్ చర్లపల్లి : కొత్త స్టేషన్ భవనం యొక్క విద్యుదీకరణ-ఇన్వర్టర్ వేరియబుల్ రిఫ్రిజెరాంట్ ఫ్లో సిస్టమ్ (ఐవిఆర్ఎఫ్), ఎయిర్ కూలింగ్ సిస్టమ్‌తో కూడిన కేంద్రీకృత గాలి వెంటిలేషన్ మరియు కనెక్ట్ చేయబడిన విద్యుత్ పనులు. అంచనా ఖరీదు: రూ.4,42,16,843.00/- ఇఎమ్‌డి: రూ.3,71,100.00/-, డాక్యుమెంట్ ఖరీదు: లేదు, పూర్తి కాలం : 12 (నెలలు), ముగింపు తేది: 05.06.2023, 15.00 గం. వద్ద.

1) బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.in లాగిన్ అవ్వండి.

2) ధరావత్తు మొత్తం చెల్లింపు టెండర్ డాక్యుమెంట్ డిపాజిట్ మరియు ఖర్చు నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే/ ఐఆర్ఇపిఎస్ లో చెల్లింపు గేట్‌వే సౌకర్యాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి.

3) టెండర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు టెండర్ వ్యవధి కాలం ముగింపుకు పదిహేను రోజుల ముందు సమర్పించాలి.

4) ఏదైనా సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండర్ సమర్పణ కాలం ప్రారంభం వరకు టెండరర్లు చూసుకోవాలి.

డివై.చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సికింద్రాబాద్

టెండర్ నోటీసు PUB/0497

భారత రాష్ట్రపతి మరియు డివై.చీఫ్ మెకానికల్ ఇంజనీర్/ఆర్‌వైపిఎస్, సౌత్ సెంట్రల్ రైల్వే, వాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521 241 తరపున ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

టెండర్ నోటీసు నం.: 03/డబ్ల్యుడబ్ల్యుఎస్/ఆర్‌వైపిఎస్/2023-24, తేది: 11.05.2023, టెండర్ నం.: జిఆర్/ఎమ్/195/ఆర్ఎస్‌పి/డిఐవి/03/2023. వివరణ: అన్ని బిఓఎక్స్ఎన్ వేరియంట్లు మరియు బిఓఎక్స్ఎన్‌హెచ్ఎల్ రకం వ్యాగన్‌లపై ప్రత్యేక మరమ్మతులు / సవరణలు క్యూటీ: ఎస్‌సిఆర్ జోన్‌లోని 04 డిపోలలో 2200 డోర్స్ యాక్టివిటీ వారీగా మరియు జివై డిపోలో 900 సంఖ్యలు సైడ్ స్టాన్చన్స్ 06 నెలల కాలానికి భర్తీ''. పరిమాణం: కార్యాచరణ వారీగా పరిమాణం, పూర్తి కాలం : 06 నెలలు, టెండర్ విలువ: రూ.4,14,31,124/- (నాలుగు కోట్ల పద్నాలుగు లక్షల ముప్పై ఒక వేల ఒక వందా ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే), ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.3,57,200/- (మూడు లక్షల యాభై ఏడు వేల రెండు వందల రూపాయలు మాత్రమే), టెండర్ డాక్యుమెంట్ ఖరీదు: ఉచితంగా, ఆఫర్ చెల్లుబాటు: ప్రారంభ తేది నుండి 60 రోజులు, టెండర్ రకం: ఐఆర్‌జిసిసి-2022 ద్వారా పనుల టెండర్లు నిర్వహించబడ్డాయి, టెండరింగ్ సిస్టం : ఓపెన్ టెండర్-సింగిల్ ప్యాకెట్, బిడ్ ముగింపు తేది మరియు సమయం: 05.06.2023, 15.00గం. బిడ్ ప్రారంభం తేది మరియు సమయం : 05.06.2023, 15-15గం. టెండర్ డాక్యుమెంట్ సవరణ (ఏదైనా ఉంటే) : వెబ్‌సైట్ http://www.ireps.gov.in సందర్శించండి.

డెప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, డబ్ల్యుడబ్ల్యుఎస్/గుంటుపల్లి.

A0693

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.


# మస్తర్ల మాయాజాలం

**ఉపాధి కార్మికుల కష్టాన్ని కాజేస్తున్నారు • పేపర్లపై వేస్తున్న హాజరుకు, డిజిటల్ మస్తర్లకు తేడా**

**కాసులు ఇస్తేనే కనీస కూలి • ప్రశ్నించిన వేతనదారులపై వేధింపులు**

ప్రజాశక్తి- పార్వతీపురం మన్యం కలెక్టరేట్

ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కార్మికుల కష్టాన్ని ఉపాధి సిబ్బంది కాజేస్తున్నారు. ప్రతి వారం ఒక్కో కార్మికునికి రూ.100 చెల్లిస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనం దక్కుతుందని, లేని పక్షంలో ఆరు రోజుల పనికి గానూ కూలి డబ్బులు రూ.500 నుంచి రూ.600 మాత్రమే చెల్లిస్తున్నారని కూలీలు ఆవేదన చెందుతున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో వంద రూపాయలు ముట్టజెప్పాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ఇదేమని ప్రశ్నించిన వేతనదారులపై సిబ్బంది వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ మేరకు సీతానగరం, పాచిపెంట తదితర మండలాల్లో వేతనదారులు ఆందోళనలకు కూడా దిగిన సంఘటనలు ఉన్నాయి.

పార్వతీపురం మన్యం జిల్లాలో 1.68లక్షల మందికి జాబ్‌కార్డులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో కోత విధించడంతో పాటు రెండు పూటలా పని చేయాలనే కొత్త నిబంధనలను అమలు చేస్తోంది. దీంతో తీవ్ర ఎండల్లోనూ కూలీలు రెండుపూటలా పనిచేయాల్సి వస్తోంది. ఇదే అదునుగా ఉపాధి హామీ సిబ్బంది కూలీల పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారు. కూలీలను అన్ని దశల్లోనూ ఇబ్బందులు గురిచేస్తున్నారు. కూలీలకు కొత్తపని పుస్తకం పంపిణీ నుంచి పేమెంట్ వరకు అన్ని స్థాయిల్లో డబ్బులు చెల్లిస్తే తప్ప పనులు జరగని పరిస్థితి జిల్లాలో నెలకొంది. మస్తర్లు వేసే విషయంలో సిబ్బంది కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. డబ్బులు ముట్టచెబితే కనీస వేతనం, లేదంటే తక్కువ వేతనం వచ్చేలా చేస్తున్నారని కూలీలు ఆవేదన చెందుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో పని పుస్తకం మొదలు పని కూలి వేతనం వరకు డబ్బులు ఇచ్చి పని చేయించుకోవాల్సి వస్తోందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉపాధి కూలీలు తమ సమస్యలను అధికారుల వద్ద ప్రస్తావించినా ఎటువంటి ఫలితం లేకపోగా ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపుగా పని డిమాండ్ పెట్టకపోవడం, తక్కువ కూలి వచ్చేలా మస్తర్లు వేయడం చేస్తున్నారని కూలీలు అంటున్నారు.

జిల్లాలో పలు చోట్ల కూలీలు వారంలో ఆరు రోజులు పని చేయగా పేమెంట్ వివరాల్లో మాత్రం కేవలం రెండు లేదా మూడు రోజులు పని చేసినట్లుగా చూపిస్తూ ఆయా రోజులకు సరిపడా వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఆరు రోజులు పని చేసినట్లుగా సంతకాలు చేసినప్పటికీ క్షేత్రస్థాయ సహాయకులు మాత్రం తమ మొబైల్ ఫోన్లలో రెండు, మూడురోజులకు డిజిటల్ మస్తర్‌లో హాజరు వేస్తున్నారన్నారు.

ఉపాధి కూలీలు చాలామంది వరకు నిరక్షరాస్యులు ఉండడంతో తాము ఎన్ని రోజులు పని చేస్తున్నాం, ఎన్ని రోజులకు కూలి చెల్లిస్తున్నారో తెలియని పరిస్థితిలో కూలీలు ఉన్నారు. తాము సంతకాలు చేసిన పేపర్ మస్తర్లకు ఎటువంటి ప్రాముఖ్యత లేని పక్షంలో తమ వద్ద సంతకాలు తీసుకోవడం ఎందుకని కూలీలు ప్రశ్నిస్తున్నారు. కనీస కూలి డబ్బులు కూడా రావడం లేదని ఫీల్డు అసిస్టెంట్లను ప్రశ్నించగా కూలీలు చేసిన పనికి మాత్రమే వేతనం చెల్లిస్తున్నామని చెబుతున్నారు. ఆరు రోజులు పని చేస్తే రెండు, మూడు రోజుల చెల్లింపుల వివరాలు ఆన్‌లైన్‌లో చూపిస్తున్నారని ప్రశ్నించగా వారి నుంచి ఎటువంటి సమాధానమూ రావడం లేదు. పనుల పర్యవేక్షణలో భాగంగా పైస్థాయి అధికారులు పని ప్రదేశాల్లో సందర్శించినప్పటికీ కూలీలకు ఏమాత్రం ప్రయోజనం చేకూరడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పేపర్ మస్తర్లను, డిజిటల్ మస్తర్లను పరిశీలించాలని కూలీలు కోరుతున్నారు.

**కనీస వేతనం రూ.256 చొప్పున చెల్లించాలి**

ఉపాధి హామీ చట్టం నిర్దేశించిన ప్రకారం రోజుకు కనీస వేతనం రూ.256 చొప్పున చెల్లించాలి. వారంలో ఆరు రోజులు పని చేయగా రెండు లేదా మూడు రోజులు పని చేసినట్లుగా హాజరు ఎందుకు వేస్తున్నారో చెప్పాలి. కూలీలు ఫిర్యాదు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కూలీలకు వేసవి అలవెన్సులను పునరుద్ధరించాలి. ఒక్కపూట మాత్రమే పని చేయించాలి. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం అమలు చేయాలి.

**కొల్లి గంగునాయుడు,**
**వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి.**

### జింబాబ్వే మాజీ కెప్టెన్

## హీత్ స్ట్రీక్ ఆరోగ్యం పరిస్థితి విషమం

**హరారే:** జింబాబ్వే మాజీ కెప్టెన్ హీత్ స్ట్రీక్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. హీత్ స్ట్రీక్ ఆరోగ్య పరిస్థితిపై ఆ దేశ మాజీ క్రీడల శాఖ మంత్రి డేవిడ్ కోల్టార్ట్ శనివారం ట్విట్టర్‌లో ఒక పోస్ట్ పెట్టారు. స్ట్రీక్ త్వరగా కోలుకుని రావాలని దేశ ప్రజలు ప్రార్థనలు చేస్తున్నారని అందులో వెల్లడించారు. జింబాబ్వే క్రికెట్‌కు స్వర్ణయుగంగా చెప్పుకునే 90వ దశకంలో జట్టులోకి వచ్చిన హీత్ స్ట్రీక్. 1993లో జట్టు తరఫున అంతర్జాతీయ కెరీర్‌ను మొదలుపెట్టాడు. 65టెస్టులు ఆడిన హీత్ స్ట్రీక్.. సుదీర్ఘ ఫార్మాట్‌లో 216 వికెట్లు తీయడంతో పాటు 11 అర్ధ సెంచరీలు బాదాడు. వన్డేల్లోనూ గొప్ప ఆల్‌రౌండర్‌గా పేరు తెచ్చుకున్నాడు హీత్ స్ట్రీక్. కెరీర్‌లో 189 వన్డేలు ఆడి 239 వికెట్లు తీశాడు. అలాగే బ్యాటింగ్‌లోనూ 13అర్ధ సెంచరీలు చేశాడు. అతడు తన చివరి మ్యాచ్‌ను 2005లో ఆడాడు. 21టెస్టుల్లో, 68వన్డేల్లో హీత్ స్ట్రీక్ జింబాబ్వేకు సారథ్యం వహించాడు. గొప్ప కెప్టెన్‌గా, ఆల్‌రౌండర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అయితే 2021లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆయన.. ఎనిమిది సంవత్సరాలు పాటు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసిసి) నిషేధం విధించింది.

## ఈ పంజాబ్ క్రికెటర్ ఆటతీరు ఆకట్టుకుంది: గవాస్కర్

**జైపూర్:** ఆరంభంలో దూకుడుగా ఆడిన పంజాబ్ కింగ్స్ బౌలర్ల జోరికి కట్టి డీలాపడుతూ వచ్చింది. గత రెండు మ్యాచుల్లోనూ ఓడి ప్లేఆఫ్ అవకాశాలను క్లిష్టతరంగా చేసుకుంది. కీలక సమయంలో ఢిల్లీపై గెలిచి రేసులోకి వచ్చింది. ఈ క్రమంలో పంజాబ్ యువ ఆటగాడు జితేశ్ శర్మ ఆటతీరును టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసించాడు. పంజాబ్ జట్టులో కీలక ఆటగాడిగా అతడు ఎదుగుతాడని పేర్కొన్నాడు. "పంజాబ్ కింగ్స్ జట్టులో జితేశ్ శర్మ సహకారం అద్భుతం. మంచి స్ట్రైక్‌రేట్‌తో పరుగులు రాబడుతున్నాడు. అని పేర్కొన్నాడు. జితేశ్ శర్మ 11 మ్యాచుల్లో 165.97 స్ట్రైక్‌రేట్‌తో 239 పరుగులు సాధించాడు.


ఫారం G

మెషినరీ మరియు ఇక్విప్‌మెంట్ తయారీ వ్యాపారంలో ఇబిసి బేరింగ్స్ ఇండియా లిమిటెడ్ ఆపరేటింగ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రీజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఏ(1) క్రింద)

సంబంధిత వివరాలు

| | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ పేరు PAN/ CIN/ LLP నెం.తోసహా | ఇబిసి బేరింగ్స్ (ఇండియా)లిమిటెడ్ |
| 2. | రిజిష్టర్డు ఆఫీసు చిరునామా | ప్లాట్ నెం.10, ఐడిఏ బొల్లారం, జిన్నారం మండలం, జిన్నారం, హైదరాబాద్, టిజి-502325, ఇండియా. |
| 3. | వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్ | Nil |
| 4. | స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు | హైదరాబాద్ (కూల్చివేసిన మెషినరీ) |
| 5. | ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం | కంపెనీలో ఏలాంటి ఆపరేషన్లు లేవు, సైటులో కేవలం కూల్చివేసిన మెషినరీ ఉంది |
| 6. | గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ | Nil |
| 7. | ఉదోగ్యులు/ కార్మికుల సంఖ్య | 0 |
| 8. | రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులోగల ఆర్థిక నివేదికలు(షెడ్యూళ్లతో)సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేది ఇక్క లభించును. | సంప్రదించండి ముమ్మనేని వజ్రలక్ష్మి, రిజొల్యూషన్ ప్రొఫెషనల్: emailtolak@gmail.com and at ebilcirp@gmail.com |
| 9. | కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజొల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును | సంప్రదించండి ముమ్మనేని వజ్రలక్ష్మి, రిజొల్యూషన్ ప్రొఫెషనల్: emailtolak@gmail.com and at ebilcirp@gmail.com |
| 10. | ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది | 27-05-2023 |
| 11. | నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజినల్ జాబితా జారీ తేది | 05-06-2023 |
| 12. | ప్రొవిజినల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది | 11-06-2023 |
| 13. | ఇఓఐ సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి | ebilcirp@gmail.com |

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-05-2023

ముమ్మనేని వజ్ర లక్ష్మి
రిజొల్యూషన్ ప్రొఫెషనల్ ఆఫ్
మెసర్స్ ఇబిసి బేరింగ్స్ (ఇండియా) లిమిటెడ్
IBBI/IPA-001/IP-P00919/2017-2018/11526
ఫ్లాట్ నెం.107, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ,
సోమాజిగూడ, హైదరాబాద్-500082


# రేసులోకి పంజాబ్..

## ఢిల్లీపై 31పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ప్లే ఆఫ్స్ ఛాన్స్ దక్కడం కష్టమే అనుకున్న దశలో పంజాబ్ జట్టు ఢిల్లీపై 31 పరుగుల తేడాతో గెలిచి ప్లే-ఆఫ్ రేసులోకి వచ్చింది. తొలుత ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(103) సెంచరీతో కదం తొక్కడంతో పంజాబ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 167 పరుగులే చేసింది. ఛేదనలో హర్‌ప్రీత్ బ్రార్, రాహుల్ చాహర్ స్పిన్ ధాటికి ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 8 వికెట్లు కోల్పోయి 136పరుగులే చేసి పరాజయాన్ని చవిచూసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్‌కు శుభారంభం దక్కలేదు. రెండో ఓవర్లోనే శిఖర్ ధావన్(7) ఔటయ్యాడు. ఇషాంత్ తన రెండో ఓవర్లో లివింగ్‌స్టోన్(4)ను బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత అక్షర్ పటేల్, జితేశ్ శర్మ(5)ను బౌల్డ్ చేశాడు. దాంతో, పవర్ ప్లే ఓవర్లు ముగిసే సరికి పంజాబ్ జట్టు మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(103) సెంచరీతో చెలరేగాడు. 61 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో సెంచరీ చేశాడు. మిగతా ఆటగాళ్లంతా విఫలమైనా అతను సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ప్రభ్‌సిమ్రాన్‌కి తోడు సామ్ కరన్(20) ఆదుకున్నాడు. దూకుడుగా ఆడిన ప్రభ్‌సిమ్రాన్ ఐపీఎల్‌లో తొలి సెంచరీ బాదాడు. సికిందర్ రాజా(11 నాటౌట్) పంజాబ్ స్కోర్ 160 దాటించాడు. ఢిల్లీ బౌలర్లలో ఇషాంత్ శర్మ రెండు, కుల్దీప్ యాదవ్, ముఖేశ్ కుమార్, అక్షర్ పటేల్, ప్రవీణ్ దూబె తలా ఒక వికెట్ పడగొట్టారు. ఛేదనలో ఢిల్లీ ఓపెనర్ డేవిడ్ వార్నర్(54) ఒక్కడే రాణించాడు. ఓపెనర్ ఫిలిఫ్ సాల్ట్(21), మిచెల్ మార్ష్(3), రిలే రస్సో(5), అక్షర్ పటేల్(1), ఇంపాక్ట్ ప్లేయర్ మనీశ్ పాండే(0) విఫలమయ్యారు. హర్‌ప్రీత్ బ్రార్ నాలుగు, ఎల్లిస్, రాహుల్ చాహర్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

ప్రభ్‌సిమ్రాన్ సింగ్(103)

**స్కోర్‌బోర్డు..**

**పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్:** ప్రభ్‌సిమ్రన్ (బి)ముఖేశ్ కుమార్ 103, ధావన్ (సి)రోషా (బి)ఇషాంత్ 7, లివింగ్‌స్టోన్ (బి)ఇషాంత్ 4, జితేశ్ శర్మ (బి)అక్షర్ 5, సామ్ కర్రన్ (సి)హకీమ్ ఖాన్ (బి)ప్రవీన్ దూబె 20, హర్‌ప్రీత్ బ్రార్ (సి)మిచెల్ మార్ష్ (బి)కుల్దీప్ యాదవ్ 2, షారుక్ ఖాన్ (రనౌట్)సాల్ట్/ఖలీల్ అహ్మద్ 2, సికిందర్ రాజా (నాటౌట్) 11, రిషీ ధావన్ (నాటౌట్) 0, అదనం 13. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 167పరుగులు. **వికెట్ల పతనం:** 1/10, 2/32, 3/45, 4/117, 5/129, 6/154, 7/165 **బౌలింగ్:** ఖలీల్ అహ్మద్ 4-0-36-0, ఇషాంత్ 3-0-27-2, అక్షర్ పటేల్ 4-0-27-1, ప్రవీన్ దూబె 3-0-19-1, కుల్దీప్ యాదవ్ 4-0-32-1, మిచెల్ మార్ష్ 1-0-21-0, ముఖేశ్ కుమార్ 1-0-3-1.

**ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్:** ధావన్ (ఎల్‌బి)హర్‌ప్రీత్ బ్రార్ 54, ఫిలిప్ సాల్ట్ (బి)హర్‌ప్రీత్ బ్రార్ 21, మిచెల్ మార్ష్ (ఎల్‌బి)రాహుల్ చాహర్ 3, రోషా (సి)రాజా (బి)హర్‌ప్రీత్ బ్రార్ 5, అక్షర్ పటేల్ (ఎల్‌బి)రాహుల్ చాహర్ 1, మనీష్ పాండే (బి)హర్‌ప్రీత్ బ్రార్ 0, హకీమ్ ఖాన్ (సి)హర్‌ప్రీత్ బ్రార్ (బి)నాథన్ ఎల్లీస్ 16, ప్రవీన్ దూబె (బి)నాథన్ ఎల్లీస్ 16, కుల్దీప్ యాదవ్ (నాటౌట్) 10, ముఖేష్ కుమార్ (నాటౌట్) 6, అదనం 4. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 136పరుగులు. **వికెట్ల పతనం:** 1/69, 2/74, 3/81, 4/86, 5/86, 6/88, 7/118, 8/123 **బౌలింగ్:** రిషీ ధావన్ 1-0-10-0, సామ్ కర్రన్ 2-0-18-0, హర్‌ప్రీత్ బ్రార్ 4-0-30-4, నాథన్ ఎల్లీస్ 4-0-26-2, అర్షదీప్ సింగ్ 4-0-32-0, రాహుల్ చాహర్ 4-0-16-2, సికిందర్ రాజా 1-0-3-0.



**ఐపిఎల్‌లో నేడు..**

రాజస్తాన్ × బెంగళూరు
(వేదిక: జైపూర్; రా.3.30గం॥లకు)
చెన్నై × కోల్‌కతా
(వేదిక: చెన్నై, రా.7.30గం॥లకు)


**పంజాబ్ & సింద్ బ్యాంక్**
(భారత ప్రభుత్వం చేపట్టడమైనది)

బ్రాంచ్: విజయవాడ, నెం.29-13-7/1
గ్రౌండ్ ఫ్లోర్ ఎల్‌ఏ, రెసిడెన్సీ, కాలేశ్వరరావు రోడ్,
గవర్నర్‌పేట్, విజయవాడ-520002.
Ph : 0866-2432861/2434193

**స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన**

తాకట్టుపెట్టిన ఆస్తి తనిఖీచేయు చివరి తేది & సమయం: 15.06.2023న సా.5.00గం.ల వరకు

ధరావత్తు & పత్రాలు సమర్పించుటకు చివరి తేది & సమయం: 16.06.2023న సా.4.00గం.ల వరకు

ఇ-వేలం తేది మరియు సమయం: 17.06.2023న మ.3.00గం.ల నుండి సా.5.00గం.ల వరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ("సర్ఫేసి")యాక్ట్ 2002 (నెం.54 ఆఫ్ 2002) క్రింద బ్యాంకుకు తాకట్టుపెట్టిన స్థిరాస్తుల అమ్మకం. ఏదైతే క్రింది **పంజాబ్ & సింద్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ("సర్ఫేసి") యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసును అనుసరించి దిగువ ఆస్తి/లు లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి. మా బ్రాంచ్‌తో దిగువ ఖాతాలలోని బ్యాంకుయొక్క బకాయిలను రాబట్టుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే' ప్రతిపాదికన వాటిని విక్రయించు హక్కు ఉంది. అమ్మకం అనునది క్రింది సంకతందారుచే వెబ్‌సైట్: https://www.bankeauctions.com వద్ద ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ప్రొవైడర్ ద్వారా నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత/ హామీదారు పేరు | బాకీపడిన మొత్తం | ఆస్తి వివరణ (అందుబాటులోఉన్న వివరాల ప్రకారం) | రిజర్వు ధర | ధరావత్తు | బిడ్ పెంపుదల మొత్తం(రూ.) |
|---|---|---|---|---|---|---|
| 01 | శ్రీ ఉప్పుతల కృష్ణారావు, ఫ్లాట్ టి2, 4వ అంతస్తు, కీర్తన అపార్ట్‌మెంట్, టీచర్స్ కాలనీ రోడ్, పటమట, విజయవాడ-520008 మరియు శ్రీమతి ఉప్పుతల రాజేశ్వరి, ఫ్లాట్ టి2, 4వ అంతస్తు, కీర్తన అపార్ట్‌మెంట్, టీచర్స్ కాలనీ రోడ్, పటమట, విజయవాడ-500008. | రూ.40,01,969.42 (రూపాయలు నలభై లక్షల ఒకవెయ్యి తొమ్మిది వందల అరవై తొమ్మిది & నలభైరెండు పైసలు మాత్రమే), 31.01.2023 వరకు వర్తించు వడ్డీ ప్లస్ దానిపై 01.02.2023 నుండి వర్తించు వడ్డీ మరియు చార్జీలతో. | పత్రం నెం.5445/2019 తేది.17.06.2019 ఆధారంగా మెమోరండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డిపాజిట్స్ ఆధారంగా డోర్ నెం.59ఏ-18/1-2, ఫ్లాట్‌నెం.టిఎఫ్-2, 3వ అంతస్తు, కీర్తన అపార్ట్‌మెంట్స్, టీచర్స్ కాలనీ రోడ్, పటమట, విజయవాడ, పిన్-520008 వద్దగల నివాసిత ఆస్తి నివాసిత స్థిరాస్తి మొత్తం భాగం. ఈ ఆస్తి పటమట, విజయవాడ పరిధిలోకి వస్తుంది (యజమాని: శ్రీ.ఉప్పుతల క్రిష్ణారావు, వైడ్ సేల్ డీడ్ 3543/2019 తేది.16.04.2019 సబ్ రిజిస్ట్రార్ పటమట) మరియు ఆస్తి సరిహద్దులు: తూర్పు ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉమ్మడి కారిడార్ (దగ్గరలోని ఫ్లాట్ నెం.టిఎఫ్-1), ఉత్తరం: ఒపెన్ టెర్రస్. | Rs. 48,52,800/- | Rs. 4,85,280/- | 25000/- |

**నియమ & నిబంధనలు :**

1. ఇ-వేలం అమ్మకం అనునది "ఎక్కడ ఎలా ఉన్నది" మరియు "అది అక్కడ అలాగే" ప్రాతిపదికన నిర్వహించబడును.
2. అధీకృత అధికారికి ఉన్నంత సమాచారం మేరకు ఆస్తిపై రుణభారాలు లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు బిడ్‌ను సమర్పించుటకు ముందు ఆస్తికి క్లెయిం/హక్కులు/బకాయిలు మరియు వేలంకుపెట్టబడిన ఆస్తి/ల టైటిల్, రుణభారాల గురించి వారు స్వంతగా విచారణ చేసుకోవాలి. ఇ-వేలం ప్రకటన ఏదని కాన్‌స్టిట్యూట్ ఇవ్వదు మరియు ఏదేని కామిట్‌మెంట్ లేదా రిప్రజంషన్‌ను ఉండదు. బ్యాంకు తెలిసిన మరియు తెలియని ప్రస్తుతం మరియు భవిష్యత్ రుణబారాలతో ఆస్త విక్రయించబడును. ఏదేని థర్డ్ పార్టీ క్లెయిం/హక్కులు/బాకాయిలకు ఏదేని రూపంలో అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటార్ బాధ్యులు కాదు.
3. బిడ్ దాఖలుకుముందు ఆస్తి & ఇతర వివరాల గురించి తనిఖీ చేసి సంతృప్తికి సంబంధించినది బిడ్డరుదారుల బాధ్యత.

4) ఆసక్తిగల బిడ్డరుదారులు ధరావత్తు డిపాజిట్ చేయాలి మరియు ఇ-బిడ్డింగ్ ప్రాసెస్‌పై శిక్షణ, బిడ్ సమర్పించుట, అప్‌లోడ్‌డాటా, లాగిన్ ఐడి& పాస్‌వర్డ్ క్రియేట్‌చేయుటలో ఏదేని సహాయానికి సంప్రదించండి: శ్రీ ధరణి, సంప్రదించు నెం.9948182222, హెల్ప్‌లైన్ ఇమెయిల్ ఐడి: support@bankeauctions.com మరియు ఆస్తికి సంబంధించి ఏదేని సందేహాలకు సంప్రదించండి: **పంజాబ్ & సింద్ బ్యాంక్, బ్రాంచ్ : గవర్నర్‌పేట్ బ్రాంచ్, 29-13-7/1, గ్రౌండ్ ఫ్లోర్ ఎల్‌ఏ, రెసిడెన్సీ, కాళేశ్వరరావు రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ-520002. ఫోన్ నెం.0866-2432861/2434193 మరియు సెల్ +91 8508 57234/ 6304555267** వారిని ఏదేని పనిరోజు కార్యాలయపు పనివేళల్లో సంప్రదించండి.

5) వ్యాలిడ్ యూజర్‌ఐడి /పాస్‌వర్డ్‌ను కలిగిన మరియు ఎన్ఇఎఫ్టీ/ఆర్టీజిఎస్ ద్వారా చెల్లింపు నిర్ధారణగల కొనుగోలుదారులు మాత్రమే ఇ-వేలం ప్రాసెస్‌లో పాల్గొనుటకు అర్హులు.

6) ఆసక్తిగల బిడ్డరుదారులు **16.06.2023**న సా.4.00గం.లలోపు ఆన్‌లైన్ విధానం ద్వారా రిజర్వు ధరలో 10% తక్కువ కాకుండా వారి ధరావత్తును సమర్పించాలి. పైన పేర్కొన్న ఆస్తుల యొక్క ఇ-వేలం ఖచ్చితంగా బిడ్డర్‌ల మధ్య ఇంటర్-సె బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడుతుంది. బిడ్డర్లు ప్రతి ఆస్తికి ఎదురుగా 'బిడ్ పెంపు మొత్తం'లో తమ ఆఫర్‌ను మెరుగుపరుస్తారు. చివరి 5 ముగింపు సమయంలో బిడ్‌ను ఉంచినట్లయితే, ఇ-బిడ్‌ను మూసివేసిన తర్వాత అత్యధిక బిడ్ మొత్తాన్ని (రిజర్వ్‌ధరకంటే తక్కువ కాకుండా) సమర్పించిన వారి గరిష్ట స్థాయికి లోబడి ఆటోమేటిక్‌గా 5 నిమిషాలు పొడిగించబడుతుంది మరియు ఆ ప్రభావానికి సంబంధించిన కమ్యూనికేషన్ ఉంటుంది. ఎలక్ట్రానిక్ మోడ్ ఆఫీసర్/సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా జారీ చేయబడింది.

7) సఫలీకృత బిడ్డరుదారు యొక్క ధరావత్తును అమ్మకంలోకి పరిగణలోకి తీసుకోబడును మరియు సఫలీకృతంకాని బిడ్డరుదారుకు రీఫండ్‌చేయబడును. ధరావత్తుకు ఏలాంటి వడ్డీ ఉండదు. సఫలీకృత బిడ్డరుదారు అమ్మకపు ధరలో 25%ను డిపాజిట్‌చేయాలి, అధీకృతఅధికారిచే బిడ్‌ధరను అనుతించిన 48 గంటల్లోపు ఇదివరకుచెల్లించిన ధరావత్తు సర్దుబాటుచేయబడును మరియు అధీకృత ఆఫర్ యొక్క అభీష్టానుసారం మాత్రమే అమ్మకంలో మిగిలిన 75%ను సదరు పొడగించిన వ్యవధి లేదా అమ్మకపు 15వ రోజున లేదా ముందుగా చెల్లించాలి. సఫలీకృత బిడ్డరుదారు చెల్లింపులో డిఫాల్ట్ చెందితే, అఫర్‌చే ఇదివరకు చెల్లించిన మొత్తం జప్తుచేయబడును మరియు ఆస్తి మళ్లీ-వేలం పెట్టబడును మరియు డిఫాల్టింగ్ బిడ్డరుదారు ఆస్తి/మొత్తాలకు సంబంధించి ఏలాంటి క్లెయిం/హక్కు ఉండదు.

8) నిర్ణీత క్వాలిఫైడ్ బిడ్డరుదారులు ఇ-వేలం తేదికి ముందుగా మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందచ్చును. అధీకృత అధికారి/బ్యాంక్/ లేదా మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారు ఏదేని ఇంటర్నెట్ సమస్యలకు బాధ్యులుకారు. ఆసక్తిగల బిడ్డరు ఇ-వేలం ఈవెంట్‌లో పాల్గొనుటకు ముందుగా సాంకేతిక సమస్యలు రాకుండా చూసుకోవాలి.

9) కొనుగోలుదారు ముందు & భవిష్యత్తులో ఏదేని సంస్థలకు బకాయిఉన్న వర్తించే చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, రేటు, మదింప చార్జీలు, ఫీజులు మరియు వర్తించు స్టాండ్యూటి/ అదనపు స్టాంప్ డ్యూటి/ ట్రాన్స్‌ఫర్ చార్జీల ఫీజులను కొనుగోలుదారు భరించాలి.

10) అధీకృత అధికారి అత్యధిక ఆఫర్‌ను ఆమోదించుటకు కట్టుబడి ఉండదు మరియు ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఇ-వేలంను వాయిదావేయు/ రద్దుచేయు లేదా ఏదేని లేదా అన్ని అఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు సంపూర్ణ అధికారం అధీకృత అధికారికి ఉంటుంది.

11) ఇ-వేలంలో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను సమర్పించుటకుముందుగా **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (https://www.bankeauctions.com) లో లభించు ఇ-వేలం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అనుసరించాల్సిందిగా బిడ్డరుదారులను కోరతున్నాము.

**చట్టబద్ధమైన సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 8(6) రూ 9(1) క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు ప్రకటన**

**గమనిక:** ఒకవేళ రుణగ్రహీతలు అతని/వారి బకాయిలు పూర్తిగాచెల్లించకపోతే పై పేర్కొన్న తేదిన సెక్యూర్డు ఆస్తుల అమ్మకానికి ఇ-వేలం గురించిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ("సర్ఫేసి") యాక్ట్ 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) క్రింద రుణ గురించిన రుణగ్రహీత/హామీదారులు/ తాకట్టుదారులకు ఈ ఇది నోటీసుగా భావించబడును.

Ac No 03185040050001, IFSC code PSIB0000318

ప్రదేశం: విజయవాడ
తేది: 12-05-2023

సం/- అధీకృత అధికారి,
పంజాబ్ & సింద్ బ్యాంక్

## ఎన్‌సిసితో క్రమశిక్షణ

- తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వరరావు

**ప్రజాశక్తి- పెద్దాపురం**

ఎన్‌సిసితో విద్యార్థులకు దేశభక్తి, క్రమశిక్షణ, నిబద్ధత అలవడతాయని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వరరావు అన్నారు. స్థానిక నవోదయ విద్యాలయలో గత 12 రోజులుగా జరుగుతున్న ఆంధ్ర, తెలంగాణ ఎన్‌సిసి డైరెక్టరేట్ ఐ డిఎస్ ఎస్ సి-2023 కొరకు ఎంపికైన క్యాడెట్ ల శిక్షణా శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్ఫెక్ట్ పర్సనాలిటీకి ఎన్‌సిసి ఒక గొప్ప అవకాశం అన్నారు. క్రమ శిక్షణతో కృషి చేస్తే గొప్ప భవిష్యతుత ఉంటుందన్నారు. ఎటిసి 1 కమాండెంట్ కల్నల్ వివేక్ సావన్ గౌడర్ క్యాంపు గురించి ఆయనకు వివరించారు. కార్యక్రమంలో కమాండర్ కల్నల్ రిషి, నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి ,క్యాంపు అడ్జటెంట్ కిషోర్, 540 మంది క్యాడెట్లు పాల్గొన్నారు.

## అత్త హత్య కేసులో కోడలు అరెస్ట్

**ప్రజాశక్తి-ఆత్రేయపురం**

అత్తను హత్య చేసిన కోడలును పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కోర్టులో హాజరు పర్చగా ఆమెకు 14 రోజుల రిమాండ్‌ను న్యాయమూర్తి విధించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆత్రేయపురం దళితపేటలో నక్క మహాలక్ష్మి నివాసం ఉంటుంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పిల్లల ముగ్గురికీ ఆమె వివాహం చేసింది. కుమార్తెలు వారి అత్తారింట్లో ఉంటున్నారు. మహాలక్ష్మి కుమారుని వద్ద ఉంటోంది. ఇటీవల కాలంలో మహాలక్ష్మికి ఆమె కోడలు బుజ్జమ్మకు తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో అత్తను హతమార్చాలని బుజ్జమ్మ పథకం వేసింది. ఈనెల 9న ఇంట్లో నిద్రిస్తున్న అత్తను హత్య చేసింది. అనంతరం ఏమీ తెలియనట్టుగా వ్యవహరించింది. మహాలక్ష్మి కుమార్తెలు బుజ్జమ్మపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెను పోలీసులు అదుపులో తీసుకొని విచారించారు. హత్య చేసినట్లుగా అంగీకరించడంతో సిఐ రజనీకుమార్ ఆధ్వర్యంలో ఆమెను శనివారం అరెస్ట్ చేసి కొత్తపేట కోర్టులో హాజరు పరిచారు. 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు

## ఆదుకోవాలని 104 ఉద్యోగుల నిరసన

**ప్రజాశక్తి- నల్లజర్ల**

అందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు గ్రామ గ్రామానికీ పరుగులు పెడుతున్న తమను తక్షణమే ఆదుకోవాలని 104 ఉద్యోగులు శనివారం నిరసన తెలిపారు. ప్రకాశరావుపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ముగిసిన అనంతరం ఫ్లెకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 104 ఉద్యోగులను కాంట్రాక్టు లేదా ఆప్కాస్‌లో కలిపి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. నెల జీతం మీదనే ఆధారపడి బతుకుతున్న చిరుద్యోగులమైన తమకు నెలవారీ అందాల్సిన జీతం కూడా సక్రమంగా అందకపోవడంతో అర్థాకలితోనే తమ కుటుంబాలు కాలం గడుపుతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతినెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలని, ఇప్పటివరకూ పేరుకుపోయిన వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని కోరారు. 104 పైలట్ బి.నరేష్, డిఇఒ జి.సుమలత ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జివివి.ప్రసాద్ మద్దతు తెలిపారు.

## తల్లి మందలించిందని ఆత్మహత్యాయత్నం

**ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్**

తల్లి మందలించిందని మనస్థాపానికి గురైన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పార్వతీపురం మండలంలో చోటు చేసుకుంది. స్థానిక జిల్లా కేంద్రాసుపత్రి ఔట్‌పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని డోకిశిల పంచాయితీ, చల్లంవలసకు బొద్దల మాధురి తన స్నేహితులతో కలిసి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేస్తుంది. దీంతో ఆమె తల్లి మందలించడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న మాత్రలను అధికసంఖ్యలో మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. స్పందించిన కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్‌పోస్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఐదో రోజూ ఇజ్రాయిల్ దాడులు

**గాజా సిటీ :** గాజాపై వరుసగా ఐదు రోజుల నుండి ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతూనే వున్నాయి. శనివారం కూడా గాజాలోని లక్ష్యాలపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు దాడులు కొనసాగించాయి. అయితే ఈ దాడుల్లో ఎవరూ మరణించినట్లు ఇంతవరకు వార్తలందలేదు. కానీ, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను గుర్తుచేస్తూ, నబ్లస్‌కి సమీపంలోని బలాటా శరణార్ధ శిబిరంపై ఇజ్రాయిల్ మిలటరీ దాడిజరిగింది. శుక్రవారం జరిగిన ఈ దాడిలోనే ఇద్దరు పాలస్తీనియన్లు మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారు. కాల్పుల విరమణ ఒప్పందం కోసం జరుగుతున్న యత్నాలు కొనసాగుతున్నాయని ఇజ్రాయిల్ అధికారులు మీడియాకు తెలిపారు. ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు సాగించిన నష్టాన్ని, ధ్వంసాన్ని అంచనా వేసేందుకు శనివారం పాలస్తీనియన్లు ప్రయత్నించారు. జన సమ్మర్ధంగా వుండే ప్రాంతాల్లో బాంబు దాడులతో నాలుగు ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి.

# అమూల్ అల్లేస్తోంది...

- తేలని కార్మికుల బకాయిల పరిస్థితి
- ఆగమేఘాలపై సాగుతున్న పనులు
- నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్**

సహకార విజయ డెయిరీ కాస్తా అమూల్‌గా మారిపోనుంది.. రాష్ట్ర క్యాబినేట్ విజయ సహకార పాల డెయిరీ ఆస్తులు అమూల్‌కు కట్టబెడుతూ జీవోను పాస్ చేసింది. 99 సంవత్సరాలకు లీజుకు ఇవ్వనున్నట్లు కోఆపరేటివ్ అధికారులు చెబుతున్నారు.. దీంతో ఆగమేఘాలపై అమూల్‌కు అప్పగించేందుకు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలో అత్యంత విలువైన చిత్తూరు - వేలూరు జాతీయ రహదారి జిల్లా కలెక్టరేట్‌కు సమీపంలోని 28 ఎకరాల భూమిని అమూల్‌కు కట్టబెటేందుకు జేసీబిలతో శుభ్రం చేస్తున్నారు. రోజుకో ప్రజాప్రతినిధులు, అధికారులు పనులు నిత్యం పరిశీలిస్తూనే ఉన్నారు. ఇదంతా చూస్తున్నా బయటి వ్యక్తులు ఎంతోకాలం తరువాత ప్రజాప్రతినిధులు, అధికారుల అత్యుత్సాహం ఏమిటని ముక్కున వేలేసుకుంటున్నారు.

1945లో చిత్తూరు- వేలూరు జాతీయ రహదారిలో 28 ఎకరాల్లో పాడి రైతుల సహకారంతో 3వేల లీటర్ల పాలసేకరణతో చిత్తూరు విజయ సహకార డెయిరీ ప్రారంభమైంది. అచలంచెలుగా ఎదుగుతూ జిల్లాలోని పాడి రైతులకు అండగా నిలిస్తూ 1980 -90 మధ్య 3 లక్షల లీటర్ల పాలు సేకరించి దేశంలో అతిపెద్ద రెండో సహకార డెయిరీగా అభివృద్ధి చెందింది. విజయ డెయిరీ పేరు దేశంలో మారుమోగింది. పాల ఉత్పత్తులు తయారుచేసి దేశవిదేశాలకు ఎగుమతి చేసింది. నెయ్యి అమ్మకం ద్వారా టిటిడి నుంచి కోటి రూపాయలకుపైగా అమ్మకం జరిగేది. కోట్లాది రూపాయల టర్నోవర్‌తో లాభాల భాటలో పయనిస్తున్న విజయ సహకార డెయిరీకి జిల్లాలోని పాడిరైతులు 90శాతం పాలు పోసేవారు. నాడు 350 నుంచి 400మంది డెయిరీలో వివిధ కేటగిరిల్లో పని చేసేవారు. డెయిరీ పాలకవర్గం అవకతవకలకు నాటి ప్రభుత్వ నిరాధరణతో 2002 ఆగస్టులో సహకార విజయ డెయిరీ మూతపడింది.

డెయిరీలో పనిచేస్తున్న వందలాంది మంది కార్మికుల్లో 150 మంది నాటి నుండీ విజయ డెయిరీని తెరిపించాలంటూ విఆర్ఎస్ తీసుకోకుండా పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. వీరికి అండగా పాడి రైతుల సంఘాలు నిలబడితే డెయిరీ కోసం పెనుమూరుకు చెందిన రైతు వెంకటాచలం నాయుడు ఒంటిపై ఉన్న చొక్కా.. కాళ్ళకున్న చెప్పులు వదిలి నాటి నుండీ నేటి సుదీర్ఘకాలం పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. కోట్లాది రూపాయలు విలువ చేస్తే డెయిరీ ఆస్తులను అమూల్‌కు అప్పగించిన ప్రభుత్వం డెయిరీలో భాగస్వాములుగా ఉన్న పాడిరైతులు అభిప్రాయం తీసుకోకపోవడం పట్ల పాడిరైతులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కార్మికుల జీతాల పరిస్థితి ఏమిటి...**

అమూల్‌కు అప్పగించారు.. సరే ఏనాటికైనా విజయ డెయిరీని తెరుస్తారని విఆర్ఎస్ తీసుకోకుండా పోరాడిన 150 మంది కార్మికుల్లో కొందరు కాలంచేస్తే ప్రస్తుతం వంద మందికి పైగా కార్మికులు ఏనాటికైనా చట్టపరం తమకు అందాల్సిన వేతన బకాయిలు అందుతాయని ఎదురు చూస్తున్నారు. విజయ డెయిరీ ఎదుట చిన్నపాటి అలికిడైనా అక్కడికి చేరుకొని జీతాల బకాయిలపై అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. టిటిడి తీసుకుంటుంది... ప్రభుత్వమే పున్నప్రారంభిస్తుదంటూ అమూల్‌కు అప్పగించడంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**శరవేగంగా అప్పగింత పనులు..**

అమూల్‌కు విజయ డెయిరీ ఆస్తులను అప్పగించేందుకు 28ఎకరాల విజయ డెయిరీ ఆవరణంలో ఏపుగా పెరిగిన మొక్కలను శుభ్రంచేసే పనిలో కోఆపరేటివ్ అధికారులు నిమగ్నమయ్యారు. ఈ పనులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, వ్యవసాయశాఖ అధికారులు, కోఆపరేటివ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. విజయ డెయిరీ ఆస్తులను అమూల్‌కు అప్పగించేందుకు శరవేగంగా పనులు చేస్తున్న అధికారులు కార్మికుల జీతాల బకాయిల విజయం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పెండింగ్ జీతాలు ఎవ్వరు చెల్లిస్తారనే విషయం అటు అధికారులు, ఇటు ప్రభుత్వం తెచ్చకపోవడంతో 21 సంవత్సరాలుగా జీతాల బకాయిల కోసం ఎదురు చూస్తున్న కార్మికుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అమూల్‌కు ఎన్ని సంవత్సరాలు లీజుకు ఇచ్చారు, సహకార విజయ డెయిరీలో భాగస్వాములగా ఉన్న పాడి రైతుల పరిస్థితి ఏమిటి, కార్మికుల జీతం బకాయిల పరిస్థితెమిటి అనే విషయాలను తెచ్చాలని కోరుతున్నారు. ప్రస్తుతానికి ఏమి చెప్పలేమంటూ కోఆపరేటివ్ జిల్లా అధికారి వనజ సమాధానం ఇస్తున్నారు.

## 'నన్నయ' విసిగా పద్మరాజు బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి-రాజానగరం**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఐదో విసిగా ఆచార్య కె.పద్మరాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. శనివారం యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆచార్య కె.పద్మరాజుకు ఘనంగా స్వాగతం పలికారు. విశ్వవిద్యాలయంలోని నన్నయ విగ్రహాలకు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పద్మరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి విసి జివిఆర్.ప్రసాదరాజు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ సమక్షంలో కె.పద్మరాజు బాధ్యతలు స్వీకరించారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాల అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అనుబంధ కళాశాలల యాజమాన్యాలు పద్మరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. తరువాత ఇసి హాల్లో ఇన్‌ఛార్జి విసిగా సేవలందించిన జెఎన్‌టియుకె విసి ప్రసాదరాజును నన్నయ విశ్వవిద్యాలయ అధికారులంతా సన్మానించి వీడ్కోలు తెలిపారు. అనంతరం పద్మరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు కతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి విద్యకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై చేస్తున్న ఖర్చును ఖర్చుగా కాకుండా రాష్ట్ర భవిష్యత్‌కు పెట్టుబడిగా భావిస్తున్నారని, దానికి తగినట్టుగా నాణ్యమైన విద్యనందించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కువ అనుబంధ కళాశాలలతో పెద్ద విశ్వ విద్యాలయంగా పేరుపొందిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివద్ధి పథంలో నడిపేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. ఎటువంటి తారతమ్యాలు లేకుండా సమష్టి కషితో పని చేస్తేనే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివద్ధి చెందుతుందని అన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఎన్నో వనరులు, వసతులు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుంటూ విశ్వవిద్యాలయాన్ని ముందుకు తీసుకువెళ్దామన్నారు. విశ్వవిద్యాలయ సిబ్బంది అంతా క్రమశిక్షణతో విశ్వవిద్యాల అభివద్ధే ధ్యేయంగా పని చేయాలన్నారు.. విశ్వవిద్యాలయం నుండి బయటకు వెళ్ళే విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సంపాదించుకొని తీసుకువెళ్లాలని అన్నారు.

## వసతి, విద్యా దీవెన నిధులు ఎగ్గొట్టిన జగన్

- టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

జగనన్న వసతిదీవెన, విద్యాదీవెన పథకాల అమల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హోరంగా విఫలమయ్యారని టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. పథకాలకు సంబంధించి 4 విడతల సొమ్మును నిలిపేశారన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2021-22లో ఒక విడత, 2022-23లో మూడో విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును జగన్ ఎగ్గొట్టారని విమర్శించారు. ఒక్కో విడతలో రూ.600 కోట్ల చొప్పున మొత్తంగా నాలుగు విడతల్లో రూ.2,400 కోట్లు విద్యార్థుల తరపున చెల్లించలేదని తెలిపారు. సిఎం చేసిన తప్పుకు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయని అన్నారు. 2 లక్షల మంది విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నానని చెప్పిన సిఎం మాటలన్నీ పచ్చి అబద్ధాలేనని అన్నారు. బకాయిలు అడిగిన విద్యాసంస్థల యాజమాన్యాలను ప్రభుత్వం బెదిరిస్తోందని ఆరోపించారు. ఫీజురీయింబర్స్‌మెంట్ సొమ్ము 40 శాతం మంది తల్లుల ఖాతాల్లో పడలేదని, ఈ పద్ధతి మార్చుకోవాలని హైకోర్టే స్వయంగా చెప్పిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని సక్రమంగా అమలు చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. మూతపడిన పాఠశాలలు, కళాశాలలను తెరవాలని, ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలోనే జరగాలని, డిఎస్‌సి నిర్వహించి ఉపాధ్యాయుల్ని నియమించాలని డిమాండ్ చేశారు.

## ఖర్చులు త్రిపురాంతకస్వామికి ఎరుక

- కళావిహీనంగా నీలకంఠేశ్వర ఆలయం
- కల్యాణానికీ ఆలయానికి రంగులు కరువు
- 20 ఏళ్లుగా ఖర్చులు చెప్పని ఇఒ

**ప్రజాశక్తి-రామచంద్రపురం**

కె.గంగవరం మండలం లోని శివల గ్రామంలో బాలా త్రిపుర సుందరి సమేత నీలకంఠేశ్వర త్రిపురాంతకస్వామి ఆలయానికి 13 ఎకరాలు పంట భూమితో పాటు ధూప దీప నైవేద్యాలకు మరో ఐదున్నర ఎకరాలు వెరసి మొత్తం 18 ఎకరాలు పంట భూములు ఉన్నాయి. గత 20 ఏళ్లగా దేవస్థానం ఇఒ సత్యనారాయణ జమా ఖర్చులు చెప్పడం లేదని కనీసం ట్రస్ట్ బోర్డు కు కూడా ఖర్చులు చెప్పడం లేదని గ్రామ సర్పంచ్ అనసూరి సాయి బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయానికి కనీసం రంగులు కూడా వేయలేదన్నారు. స్వామివారి కల్యాణానికి కూడా రంగులు వేయకపోవడంతో ఆలయం పాతబడిపో యినట్లు కళావిహీనంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పై అధికారులకు ఫిర్యాదు చేశానని ఆయన 'ప్రజాశక్తి'కి వివరించారు. ఎప్పటికైనా ఇఒ స్పందించి ఆలయం జమా ఖర్చులు తేల్చాలని ఆలయానికి రంగులు వేయించాలని ఆలయ అభివద్ధికి కషి చేయాలని గ్రామ సర్పంచ్ సూరిబాబుతో పాటు పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

**రూ.4 లక్షల బకాయిలు అందాలి : ఇఒ**

శివల దేవస్థానం ఇఒ ఎంవివి.సత్య నారాయణ ఆలయ ఖర్చులు పైన ఆదాయం పైన జమా ఖర్చులు 20 ఏళ్లుగా చెప్పకపో వడంపై వివరణ కోరగా.. గ్రామంలోని రైతులు వద్ద నుంచి సుమారు రూ.4 లక్షలు బకాయిలు ఉన్నాయన్నారు. బకాయిలు వసూలైతేనే ఖర్చులు చెప్పడం వీలవుతుందని వివరించారు. అదేవిధంగా పండగలకు తానే స్వయంగా ఖర్చులు పెడుతున్నానని దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు బకాయిల వసూల్లో సహకరించాలని ఇఒ తెలియజేశారు. అదేవిధంగా రంగుల కోసం అంచనాలను వేశామని ఆమోదం కోసం చూస్తున్నట్లు ఆయన చెప్పారు.

# ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం...

- పండిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

– ఎపి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరభద్రారెడ్డి

**ప్రజాశక్తి - కాకినాడ**

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్ర రెడ్డి అన్నారు. శనివారం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాళ్వా సాగు చేతికందే సమయంలో అకాల వర్షాలు కారణంగా రైతుల తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆర్బికేలు ద్వారా ప్రతి గింజ కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి దానికి ప్రత్యేక అధికారిని కూడా నియమించినట్టు తెలిపారు. ఆర్‌బికెల నుండి కొనుగోలు చేసిన ధాన్యాలు చెల్లింపులకు సంబంధించి ఒకటి నాలుగు నిష్పత్తి బ్యాంకు గ్యారంటీ సౌకర్యం రైస్ మిల్లర్లకు కలిగించినట్టు తెలిపారు. ప్యాడీ కి సంబంధించి తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడానికి అలాగే బాయిల్డ్ రైస్ సంబంధించి ఐదు లక్షల టన్నులకు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఆర్‌బికెల ద్వారా స్వీకరించిన ధాన్యం తిరిగి లెవీ రూపంలో ప్రభుత్వానికి అందజేయడంలో మన రాష్ట్రం ముందంజలో ఉందని తెలిపారు. సరిహద్దు రాష్ట్రం తెలంగాణలో 50 లక్షల టన్నులు బకాయిలు ఉన్నాయని వాటితో పోలిస్తే మన రాష్ట్రంలో సేకరించిన ప్రతి గింజ సద్వినియోగం చేయడం జరుగుతుందని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ఈ కొత్త వ్యవస్థ ద్వారా రైతులు ఎవరూ మిల్లర్లను సంప్రదిం చాల్సిన అవసరం లేకుండా నేరుగా తమ ధాన్యాన్ని ఆర్ బి కే లకు అమ్ముకునే అవకాశం ఉందని అలాగే దళారీలను ఆశ్రయించొద్దని సూచించారు. దళారీ వ్యవస్థ పూర్తిస్థాయిలో నిర్మూలన చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధక్షుడు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, తూర్పుగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లమిల్లి బుల్లి మోహన రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్నికల విజయం అనంతరం బెంగళూరులో నిర్వహించిన మీడియా సమావేశం అనంతరం అభివాదం చేస్తున్న రణదీప్‌సింగ్ సుర్జేవాలా, డికె శివకుమార్, మల్లికార్జున ఖర్గే, సిద్ధరామయ్య, కెసి వేణుగోపాల్

## డబ్బు, అధికారం పనిచేయలేదు: ఖర్గే

**బెంగళూరు :** కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే సంతోషం వ్యక్తం చేశారు. ఫలితాల వెల్లడి తరువాత ఖర్గే మీడియాతో మాట్లాడుతూ 'ప్రజలు స్వయంగా వచ్చి, మాకు మద్దతు తెలిపారు. అవినీతి పాలనకు వ్యతిరేకంగా వారు ఓటేశారు. ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చి ఇక్కడ ప్రచారం నిర్వహించారు. అధికారం, డబ్బు ఉపయోగించారు. కానీ ప్రజలు మాత్రం కలిసికట్టుగా మాకే ఓటేశారు. ఇది సమిష్టి విజయం' అని ఖర్గే సంతోషం వ్యక్తం చేశారు.

## ఇఎపిసెట్-23కు సర్వం సిద్ధం

- 15 నుంచి ఇంజినీరింగ్, 22 నుండి అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు
- ఇఎపిసెట్ ఛైర్మన్ ఆచార్య రంగజనార్ధన్

**ప్రజాశక్తి-అనంతపురం**

అనంతపురం జెఎన్‌టియు, ఎపి ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఇఎపి సెట్ -23) ఈ నెల 15 నుండి 19 వరకు, అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు 22 నుండి23 వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అనంతపురం జేఎన్టీయూ ఉపకులపతి, ఈఏపీ సెట్ చెర్మన్ ఆచార్య రంగజనార్ధన పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానికి వర్శిటీ ఉపకులపతి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అందుకు సంబందించిన వివరాలను వెల్లడించారు. శనివారం వరకు ఈఏపీసెట్ పరీక్షలకు 3,37,733 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు, ఇందులో ఇంజనీరింగ్ కు 2,71,193 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశానికి 99,557 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఈ రెండింటికీ కలిపి 983 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ప్రవేశపరీక్షలకు గాను ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలకు కలిపి 136 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన పరీక్ష కేంద్రాలనే 97 శాతం కేటాయించామన్నారు. ఉదయం, సాయంత్రం జరిగే ఈ పరీక్షలకు ఒక్కో సెషన్ 27 మంది విద్యార్థులు పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్లోడ్ చేసుకుంటున్నారన్నారు. అందులో కేటగిరీలు, గ్రూపులు తదితర వాటిలో ఏమైనా తప్పులు ఉంటే ఈఏపీసెట్ హెల్ప్‌లైన్ సెంటర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు. ఇక పరీక్ష హాలుకు గంటన్నర ముందే చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్ష కేంద్రంలో ఇన్‌విజిలేటర్ చెప్పే సూచనలు తప్పక పాటించాలన్నారు. విద్యార్థులు పరీక్ష హాలు లోకి కేవలం హల్ టికెట్, బ్లూ,బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే తీసుకెళ్లాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు వారి కేటగిరీలకు సంబంధించి గెజిటెడ్ అధికారితో ధ్రువీకరణ పత్రాలు తీసుకెళ్లి సమర్పించాల్సుంటుందన్నారు. అలా చేయని విద్యార్థులు ఫలితాలు హోల్డ్‌లో పెడతామని చెప్పారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరేందుకు బస్సులు నడపాలని రీజనల్ మేనేజర్లకు, కలెక్టర్లుకు సమాచారం ఇచ్చామన్నారు. ఈకార్యక్రమంలో ఈఏపీసెట్ కన్వీనర్ ఆచార్య శోభాబిందు, రిజిస్టార్ శిశిధర్, భానుమూర్తి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ముగ్గురు అరెస్టు

**ప్రజాశక్తి-సుండుపల్లి (అన్నమయ్య జిల్లా)**

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో రాయవరం సెక్షన్ రోళ్లమడుగు వద్ద 12 ఎర్రచం దనం దుంగలతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ పోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం టాస్క్ ఫోర్స్ డిఎస్‌పి చెంచుబాబు ఆదేశాల మేరకు ఆర్ఐలు సురేష్ కుమార్‌రెడ్డి, చిరంజీవులు టీమ్‌లు సానిపాయ, తిరుపతి బేస్ క్యాంపుల నుంచి కూంబింగ్ చేపట్టారు. ఆర్ఎస్ఐ రాఘవేంద్ర సానిపాయ నుంచి బయలుదేరి గొల్లపల్లి, మల్లిమడుగు పాయింట్లు తనిఖీ చేసుకుంటూ రాయవరం సెక్షన్ వానరాసిపల్లి ఫారెస్టు బీట్ వద్ద రోళ్లమడుగు మార్గంలో వెళుతుండగా, శనివారం తెల్లవారుజామున ఊటగుంట వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు.వారిని హెచ్చరించి చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు దుంగలను పడేసి పారిపోయారని అన్నారు. తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన భాగ్యరాజ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో పడేసిన 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి ఆచూకీ కోసం తిరుపతి బేస్ క్యాంపు అనుపల్లి వద్ద కూంబింగ్ చేస్తున్న ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ బందానికి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. వీరు ఆ మార్గంలో తనిఖీలు చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిళ్లతో కనిపించారని, వారిని విచారించడంతో, ఊటగుంట నుంచి తప్పించుకున్నవారిగా గుర్తించినట్లు తెలిపారు. తమిళనాడు తిరువన్నామలై జిల్లా ఓంశివన్(32), చిత్తూరు జిల్లా ఇరువారంకు చెందిన మొయినుల్లా(40) కనుగొని అరెస్టు చేసి, వీరినుంచి రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన 12 ఎర్రచందనం విలువ రూ.10లక్షల వరకు ఉండవచ్చునని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. ఎస్ఐ బి.మోహన్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దళిత సర్పంచ్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

**ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం (అనంతపురం జిల్లా)**

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని దుర్గం దళిత సర్పంచి సాకే రామాంజనేయులుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నలప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్ధరాచర్లలో దళిత సర్పంచి రామాంజనేయులుపై అగ్రవర్ణాలు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటీవల కాలంలో దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. దుర్గం గ్రామానికి చెందిన దళిత సర్పంచి రామాంజనేయులుపై గ్రామానికి చెందిన కొంతమంది అగ్రవర్ణాల వారు దాడి చేయడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. వెంటనే దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే దళితులపై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఫోరం నెరమెట్ల యల్లన్న,అప్పా టీం చిన్న ఆంజనేయులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు నార్పల పుల్లన్న, కెవిపిఎస్ జిల్లా నాయకులు కుళ్లాయప్ప, బాణా శీన, సర్పంచి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోరాటాలకు సిద్ధంకండి

**పోలవరం నిర్వాసితులకు సిపిఎం నేత బొప్పెన కిరణ్ పిలుపు**

**ప్రజాశక్తి-కూనవరం (అల్లూరి సీతారామరాజు జిల్లా)**

పోలవరం ప్రాజెక్ట్ కోసం తమ భూములు, గ్రామాలు, జీవితాలను త్యాగం చేసిన నిర్వాసితులు తమకు జరుగుతున్న అన్యాయంపై పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పిలుపునిచ్చారు. మండలంలోని బొజ్జరాయిగూడెంలో వైస్ ఎంపిపి కొమరం పెంటయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ళ తరబడి సర్వేలు చేస్తూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఇస్తేనే ప్యాకేజీ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతూ ప్రజలను అయోమయ పరిస్థితిలోకి నెట్టివేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సర్వేల ద్వారా కాలయాపన చేయకుండా, కాంటూరు లెక్కలు చెప్పకుండా వరదల వల్ల నష్టపోయిన ప్రతి నిర్వాసితునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రతి పంచాయితీలో మంచి నీటి సమస్య ఉందని, తాగనీటి ఎద్దడిని నివారించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఈ వేసవిలోనైనా తాగునీటి సమస్య తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, నాయకులు సీసం సురేష్, ఎంపిటీసీలు అమ్మాజీ, జయసుధ, సర్పంచ్ నాగమణి, ఆవుల ఉపేంద్ర, ఆవుల మురళి, కర్నాటి శ్రీనివాసరావు, నానుపల్లి వెంకటేశ్వరావు, మడకం పొద్దయ్య, జోడే రాజు తదితరులు పాల్గొన్నారు.

# బలమైన ప్రతిఘటనతోనే
# మెజార్టీ వాదానికి చెక్ !

**న్యూఢిల్లీ :** ప్రభావవంతమైన ప్రాంతీయ నేతలు ప్రజల మౌలిక సమస్యలను తెరపైకి తీసుకురాగలిగినట్లైతే మోడీ అయినా ఓడిపోక తప్పదని కర్ణాటకలో బిజెపి ఓటమి రుజువు చేసింది. కాంగ్రెస్ 136 స్థానాలు గెలుచుకుని తిరుగులేని విజయాన్ని సాధించింది. కేవలం 65స్థానాలకే బిజెపి పరిమితమైంది. కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఉదయమే ఓటమిని అంగీకరించారు. "స్వయంగా ప్రధాని మోడీ, బిజెపి కార్యకర్తలు తీవ్రంగా కృషి చేసినా, మేం కనీసం సగం సీట్లను కూడా సాధించలేకపోయాం. ఈ ఫలితాలపై కచ్చితంగా సవివరమైన విశ్లేషణ చేయాలి." అని బొమ్మై వ్యాఖ్యానించారు.

**పెద్ద ఎత్తున ప్రభుత్వ వ్యతిరేకత**

కర్ణాటకలో బిజెపి నుండి కాంగ్రెస్ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని చాలా మంది భావించారు. అయితే, ఇక్కడ దీని జాతీయ పర్యవసానాలు మరింత కీలకం కానున్నాయి. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల కొరకు జరిగే ఎన్నికల ప్రచారాన్ని కర్ణాటక ఫలితాలు ప్రభావితం చేస్తాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగి అవిశ్రాంతంగా ప్రచారం చేసినప్పటికీ, ముంచుకొస్తున్న ప్రభుత్వ వ్యతిరేకతను బొమ్మై, బిజెపిలు అధిగమించలేకపోయాయి. పలుమార్లు రోడ్ షోలు నిర్వహించడం ద్వారా మోడీ పార్టీకి ఎక్కువ ఓట్లు తీసుకువస్తారని బిజెపి గట్టిగా నమ్మింది. కానీ అందుకు విరుద్ధంగా ఆయన ఎన్నికల ప్రచారం సాగింది. హనుమాన్‌ను బజరంగ్‌దళ్‌తో కలగా పులగం చేసి 'జై భజరంగ్ భళీ' అంటూ ఓట్లు దండుకోవడానికి చేసిన వికృత చేష్టలు రోత పుట్టించాయి. మతపరమైన నినాదాలను రాజకీయాలతో మేళవించేందుకు నిస్సిగ్గుగా ప్రయత్నించారు. ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో 'జై బజరంగ్‌భళి' అని నినదించాలంటూ మోడీ ఓటర్లను కోరడం దీనిలో భాగమే. వాస్తవానికి కర్ణాటకలో బిజెపికి ఇప్పటికీ తగినంత ఓటింగ్ శాతం వుంది. కానీ నిర్ణయాత్మకమైన ప్రజా తీర్పును కాంగ్రెస్ గెలుచుకుంది.

**మతపరమైన నినాదాలతో ఫలితం లేదు**

బిజెపికి ఓట్లు రాబట్టడానికి మోడీ లేవనెత్తిన మతపరమైన నినాదం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, 1951నాటి ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘించింది. రాజకీయ నేతలు, పార్టీలు మతం పేరుతో ఓట్లు అడగడాన్ని ఆ చట్టం నిషేధిస్తున్నది. మోడీ మతపరమైన నినాదాలు లేవనెత్తడానికి వ్యతిరేకంగా వచ్చిన ఫిర్యాదులపై భారత ఎన్నికల కమిషన్ నిష్క్రియాపరత్వంతో, చెవిటివాని ముందు శంఖం ఊదిన తరహాలో వ్యవహరించడం చాలా ఆందోళన కలిగిస్తోంది.

మోడీ పదే పదే 'జై బజరంగ్ భళి' నినాదాన్ని ఉచ్ఛరిస్తున్నారంటే మతాన్ని, రాజకీయాలతో ముడి పెట్టినట్లే. ఇది, చట్టం, లౌకికవాదానికి పూర్తి విరుద్ధమైన, దారుణమైన చర్య. బ్రిటీష్ వారు "భారత రాజకీయాల్లోకి మతాన్ని ప్రవేశపెట్టారు" అంటూ 1946 డిసెంబరు 17న రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీలో మాట్లాడిన జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దార్శనికతను కూడా ఇది తిరస్కరిస్తోంది.

'బొమ్మై ప్రభుత్వానికి మరో అవకాశాన్ని ఇవ్వరాదు" అని 67శాతం మంది ఓటర్లు అభిప్రాయపడినట్లు ఎడినా పోల్ సర్వే వెల్లడించింది. ప్రభుత్వ వ్యతిరేకతను ఇది బలంగా ప్రతిబింబిస్తోంది. ముఖ్యమంత్రిని కూడా పక్కకు నెట్టేసేలా, బి.ఎస్.యడ్యూరప్ప వంటి ప్రధాన నేతలకు కూడా తగిన ప్రాముఖ్యత ఇవ్వకుండా మోడీ ప్రధానంగా సాగిన ప్రచారం విఫలమైందని రుజువు చేసింది.

బిజెపి ఓటమి వెనుక గల అత్యంత ప్రధానమైన కారణాల్లో ప్రభుత్వ వ్యతిరేకత పవనాలు ఒకటవడంలో ఎలాంటి సందేహం లేదని ఈ ఎన్నికల తీర్పు రుజువు చేసింది. దీనికి తోడు కాంట్రాక్టర్ల నుండి 40శాతం ముడుపులు తీసుకున్న ప్రభావం బొమ్మై ప్రభుత్వాన్ని చాలా బలంగా దెబ్బ కొట్టింది. ఈ కారణాలకు తోడు పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇవన్నీ కలిసి ప్రభుత్వ సంక్షోభాన్ని మరింత ముదిరేలా చేశాయి.

**కింది స్థాయిలోని ఓటర్లతో కాంగ్రెస్ సంబంధాలు**

అట్టహాసంగా రోడ్ షోలతో మోడీ ఒకపక్క ఉధృతంగా ప్రచారం సాగిస్తుంటే, మరోపక్క కాంగ్రెస్ నేతలు ముఖ్యంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా వంటి నేతలు అట్టడుగు స్థాయిలోని ఓటర్లను కలిశారు, వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ప్రాంతీయ సమస్యలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అనుసరించిన కీలకమైన వ్యూహాల్లో ఇదొకటిగా వుంది.

డెలివరీ బాయ్ స్కూటర్ వెనకాల ఎక్కి రాహుల్ గాంధీ దాదాపు రెండు కిలోమీటర్లు ప్రయాణించిన తీరు ఆయన ప్రజలతో మమేకమైన తీరును స్పష్టం చేసింది. వీటికి తోడు బిజెపి ప్రభుత్వ వైఫల్యం, ధరల పెరుగుదల, అవినీతి, పాలన పూర్తిగా కుప్పకూలడం వంటి అంశాలు కాంగ్రెస్‌కు కలిసొచ్చాయి.

కాంగ్రెస్, నెహ్రూ దార్శనికతకు మహిళల మద్దతు

కాంగ్రెస్ ఎదుగుదల వెనుక మహిళల మద్దతు చాలా కీలక పాత్ర పోషించింది. బిజెపి కన్నా కాంగ్రెస్‌కే ప్రాధాన్యతనివ్వాలని 40శాతం మంది మహిళా ఓటర్లు భావించినట్లు ఇండియా టుడే-యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ వెల్లడించింది. మహిళల మద్దతును పొందడంలో బిజెపికి ఆరు పాయింట్లు వస్తే కాంగ్రెస్‌కు 11పాయింట్లు వచ్చాయని ఆ ఎగ్జిట్ పోల్ తెలిపింది.

ఎన్నికలను శాస్త్రీయంగా అధ్యయనం చేసే వ్యక్తి, స్వరాజ్ ఇండియా సహ వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్ విశ్లేషణ ప్రకారం, కాంగ్రెస్ గ్యారంటీ కార్డ్‌లో ప్రజలకు చేసిన పలు వాగ్దానాల్లో - మహిళలు కుటుంబ పెద్దగా వున్న కుటుంబాలకు నెలవారీ రూ.2 వేలు, అన్న భాగ్య యోజన కింద ప్రతి కుటుంబ సభ్యుడికి 10కిలోల బియ్యం వంటివి మహిళల మద్దతు కాంగ్రెస్ చూరగొనడంలో కీలకంగా మారాయి. వీటికి తోడు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ కూడా ఆ పార్టీకి అదనంగా ఓట్లను సమీకరించి పెట్టింది.

అనేక ఏళ్లుగా, దేశవ్యాప్తంగా మహిళలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించుకోవడం సర్వసాధారణంగా మారింది. భారత రాజకీయాల డైనమిక్స్‌ను, కర్ణాటకలో కాంగ్రెస్ ఆవిర్భావాన్ని అర్థం చేసుకోవాలంటే విస్మరించబడుతున్న ఎన్నికల ప్రజాస్వామ్యంలో నిర్ణయాత్మకంగా వున్న జెండర్ అంశాన్ని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం వుంది.

1952 సార్వత్రిక ఎన్నికల తర్వాత, అదే ఏడాది మే 18న రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాస్తూ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, లోక్‌సభ, రాజ్యసభలకు కేవలం అతి కొద్దిమంది మహిళలు మాత్రమే ఎన్నికయ్యారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రజా జీవితంలో మహిళలు వారి వంతు పాత్రను పోషించడానికి పూర్తి అవకాశం వచ్చినపుడే మనకు వాస్తవికమైన, మౌలికమైన పురోగతి సాధించాలని నేను కచ్చితంగా చెప్పగలను." అని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. "ఎక్కడ వారికి ఈ అవకాశం వచ్చినా, వారు సగటు పురుషుని కన్నా బాగా వ్యవహరించగలరని నేను చెప్పదలిచాను." అని ఆయన పేర్కొన్నారు.

"పురుషుల కన్నా మహిళలపైనే బహుశా భారతదేశ భవితవ్యం ఎక్కువగా ఆధారపడివుంది." అని నెహ్రూ ఉద్ఘాటించారు. 1953 సెప్టెంబరు 20న ముఖ్యమంత్రులకు రాసిన మరో లేఖలో కూడా ఆయన ఇదే వైఖరి పునరుద్ఘాటించారు. "భారతీయ స్త్రీత్వం ప్రమాణాలు చాలా ఉన్నతంగా వుంటాయి. భారతీయ మహిళలు, పురుషుల కన్నా ఎక్కువగా అంతర్జాతీయ స్థాయిలో మనకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారు. ఏ దేశమైనా మహిళలకు పూర్తి స్థాయి అవకాశాలు ఇవ్వకపోతే ముందుకు వెళ్లలేదు." అని నెహ్రూ ఆ లేఖలో పేర్కొన్నారు.

కర్ణాటక సర్వేలో కాంగ్రెస్‌కు చాలా పాయింట్లు వచ్చాయి, అనేక అంశాల్లో మహిళలకు వారి రోజువారీ జీవితాలను ప్రభావితం చేయగల హామీలు ఇచ్చింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ విజయం సాధించడంలో నిర్ణయాత్మక పాత్ర పోషించాయి. సామాన్యులతో ముఖ్యంగా మహిళలతో మాటామంతి కలపడానికి ,వారి సాధక బాధకాలు తెలుసుకోవడానికి కనివినీ ఎరుగని రీతిలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు కూడా క్రెడిట్ ఇవ్వాలి. కర్ణాటకలో ఈ యాత్ర సాగిన సమయంలో వారి సమస్యలను రాహుల్ లేవనెత్తారు.

కుప్పకూలిన హిందూత్వ వ్యూహం

హిజాబ్, హలాల్ మాంసం, అజాన్, కర్ణాటక పశు వధ నివారణ చట్టం, 2020, రాష్ట్ర జనాభాలో 12 నుండి 14శాతంగా వున్న ముస్లింలను సామాజికంగా, ఆర్థికంగా బహిష్కరించాలన్న పిలుపు వీటి చుట్టూ తిరిగిన బిజెపి హిందూత్వ వ్యూహం కర్ణాటకలో పూర్తిగా కుప్పకూలిపోయింది. పార్టీ ఓటమికి ఇదొక ముఖ్యమైన కారణంగా వుంది.

బజరంగ్ దళ్‌పై రాష్ట్రవ్యాప్తంగా నిషేధం విధిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన తర్వాత, 'జై బజరంగ్ భళీ' అని నినాదాన్ని మోడీ ఇవ్వడం పార్టీకి అనుకూలంగా పరిస్థితి మారుతుందనే ఆశ కల్పించింది.

ప్రభావవంతులైన ప్రాంతీయ నేతలు ప్రజల మౌలిక సమస్యలపై గళమెత్తితే మోడీ అయినా ఓడిపోక తప్పదని బిజెపి ఓటమి రుజువు చేసింది. హిందూత్వ మరియు సంకుచిత జాతీయవాదం పేరుతో మోసగించడం, దీనికి తోడు దూకుడుతో కూడిన మెజారిటీవాదాన్ని అనుసరించడం కూడా ఓటమికి కారణాలయ్యాయి.

**మెజారిటీవాదం ఓటమి**

కర్ణాటకలో బిజెపికి 35శాతం ఓటు వున్నా, మెజారిటీవాదం ఓడిపోయింది. మెజారిటీ వాదాన్ని ఓడించడంలో కర్ణాటక మహిళలు నిర్ణయాత్మక పాత్ర పోషించారు. ఈ ఫలితాలు యావద్దేశంలో చారిత్రక ప్రాముఖ్యత కలిగివున్నాయి. భారతదేశపు ఈ ఆలోచనను పరిరక్షించుకోవడం, దానిని కాపాడుకోవడంపైనే దీని ప్రాముఖ్యత దాగివుంది.

**(రచయిత ఎస్.ఎన్.సాహు మాజీ రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ వద్ద ఒఎస్‌డి -ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ - గా పనిచేశారు. )**

## ఉప ఎన్నికల్లో అధికార పార్టీల అభ్యర్థులదే గెలుపు

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఈ నెల 10న జరిగిన ఒక లోక్‌సభ, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల ఫలితాలను శనివారం ప్రకటించారు. మేఘాలయలో మినహా మిగిలిన స్థానాల్లో ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షాల అభ్యర్థులే గెలిచారు. పంజాబ్‌లోని జలంధర్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి కరంజిత్ చౌధురిపై ఆప్ అభ్యర్థి సుశీల్ కుమార్ రింకు గెలిచారు. ఒడిషాలోని ఝూర్సుగుడ అసెంబ్లీ నియోజకవర్గాన్ని బిజు జనతాదళ్ నిలబెట్టుకుంది. ఇక్కడ బిజెపి అభ్యర్థి టంకాధర్ త్రిపాఠిపై దీపాలీదాస్ విజయం సాధించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఛాన్‌బే, స్వార్ అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి మిత్రపక్షం అప్నాదళ్ (సోనేలాల్) అభ్యర్థులు విజయం సాధించారు. ఛాన్‌బే నుంచి రింకీ కోల్ విజయం సాధించగా, స్వార్ నుంచి షఫీక్ అహ్మద్ అన్సారీ గెలుపొందారు. మేఘాలయలో సోహియాంగ్ అసెంబ్లీ నియోజవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎన్‌పిపి అభ్యర్థిపై యుడిపి అభ్యర్థి స్నిహర్ కుపార్ రాయ్ తాబా విజయం సాధించారు.

ఈ నియోజకవర్గాల్లో స్వార్ నియోజకవర్గం మినహా అన్ని స్థానాలకు ఆయా స్థానాల సిట్టింగ్ అభ్యర్థులు మరణించడంతో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. స్వార్‌లో మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్దుల్లా అజంఖాన్‌పై అనర్హత వేటు పడటంతో అక్కడ ఉప ఎన్నిక జరిగింది.

## పవన్ వ్యాఖ్యలపై చర్చిస్తాం

- సోము వీర్రాజు

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

వచ్చే ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన కలసి పోటీ చేస్తాయని, మూడు పార్టీల మధ్య ఎన్నికల పొత్తు ఉంటుందని చెప్పిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలపై తమ పార్టీ కేంద్ర నాయకత్వంతో చర్చిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు అన్నారు. గుంటూరులో నెలకొన్న పలు సమస్యలపై మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ తన ఆలోచనలను చెప్పారని, టిడిపితో పొత్తు అంశం తమ స్థాయిలో తీసుకునే నిర్ణయం కాదన్నారు. పవన్ కల్యాణ్ తమతో ఉంటారని మాత్రం చెప్పారని ఇతర పార్టీలతో పొత్తు అంశం ఇప్పుడే తీసుకునే నిర్ణయం కాదని తెలిపారు. వైసిపి ప్రజా ప్రతినిధుల అవినీతి అక్రమాలపై అభియోగాలు స్వీకరిస్తామని తెలిపారు. పేదల కోసం నిర్మించిన ఎయిమ్స్‌కు తాగునీరు ఇవ్వడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.

## గెలిచిన ప్రముఖులు

**బెంగళూరు :** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు గెలిచారు. కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై షిగ్గావ్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగోసారి గెలిచారు. బొమ్మై తన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్‌ఖాన్ పఠాన్‌పై 35 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. కర్ణాటక మాజీ సిఎం సిద్ధరామయ్య వరుణ నియోజకవర్గం నుంచి బిజెపికి చెందిన సోమన్నపై 26 వేల మెజార్టీతో గెలుపును సొంతం చేసుకున్నారు.

కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్ కనకపుర నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. బిజెపి నేత, మంత్రి ఆర్ అశోకకు 3,813 ఓట్లు మాత్రమే లభించాయి. జెడిఎస్ అభ్యర్థి బి. నాగరాజుకు 4,804 ఓట్లు వచ్చాయి. శివకుమార్ అత్యధికంగా 25,406 వేల ఓట్లతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు.

జెడిఎస్ నేత హెడి కుమారస్వామి బిజెపినేత సిపి యోగేశ్వరప్పపై స్వల్ప ఆధిక్యంతో గెలిచారు. ఈయన చెన్నపట్టం నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కుమారస్వామికి 34,322 ఓట్లు రాగా, యోగేశ్వరప్పకి 30,712 ఓట్లు వచ్చాయి.

గాలి జనార్ధనరెడ్డి గంగావతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈయన తన ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి ఈశ్వరప్ప మునవల్లిపై 50 వేల మెజార్టీతో గెలుపొందారు.

## యుపి స్థానిక ఎన్నికల్లో 17 స్థానాలు బిజెపికే

**లక్నో :** ఈ నెల 4, 11 తేదీల్లో రెండు విడతలుగా నిర్వహించిన ఉత్తరప్రదేశ్‌లోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపొందింది.

17 మేయర్ పదవులతో పాటు నగర పాలక పరిషత్‌లకు 198 మంది చైర్‌పర్సన్‌లు, 5,260 మంది సభ్యులు, నగర పంచాయతీలకు 542 మంది చైర్మన్‌లు, 7,104 మంది నగర పంచాయతీల సభ్యులను ఎన్నికలు జరిగాయి. మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్లతోపాటు 199 మున్సిపాలిటీల్లో 99 చోట్ల బిజెపి, 38 చోట్ల ఎస్పీ, 4 చోట్ల కాంగ్రెస్, 18 చోట్ల బిఎస్‌పి, ఇతరులు 40 చోట్ల విజయం సాధించారు. ఇక 544 నగర పంచాయతీల్లో 192 చోట్ల బిజెపి, 83 చోట్ల ఎస్‌పి, ఏడు చోట్ల కాంగ్రెస్, 42 చోట్ల బిఎస్‌పి, 176 చోట్ల ఇతరులు ఆధిక్యం/విజయం సాధించారు.

## వసతి, విద్యా దీవెన నిధులు ఎగ్గొట్టిన జగన్ : టిడిపి నేత రఫీ

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

జగనన్న వసతిదీవెన, విద్యాదీవెన పథకాల అమల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. పథకాలకు సంబంధించి 4 విడతల సొమ్మును నిలిపేశారన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2021-22లో ఒక విడత, 2022-23లో మూడో విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును జగన్ ఎగ్గొట్టారని విమర్శించారు. ఒక్కో విడతలో రూ.600 కోట్ల చొప్పున మొత్తంగా నాలుగు విడతల్లో రూ.2,400 కోట్లు విద్యార్థుల తరపున చెల్లించలేదని తెలిపారు.

# కాలువల ఆధునీకరణ ప్రశ్నార్థకం

- తూడు తొలగింపునకే నిధుల మంజూరు
- ప్రభుత్వ తీరుపై రైతుల్లో వ్యతిరేకత

**ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి**

కోనసీమలో గోదావరి కాలువ

గోదావరి కాలువల ఆధునీకరణ ప్రశ్నార్థకంగా మారింది. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు అధికారులు టెండర్ల ప్రక్రియకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే కాలువల ఆధునీకరణ సరిగా లేక రైతులు ఏటా నష్టాలను చవిచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆధునీకరణ పనులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై రైతుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ ఏడాది జూన్ ఒకటి నుంచే సాగునీటి కాల్వలకు నీరు విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం అవుతోంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాల పరిధిలో 10 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఆయకట్టు శివారు ప్రాంతాలకు సాగునీరు అందించాలంటే కాలువల పూడిక తీతతో పాటూ, లాకుల మరమ్మతులు, కాలువ గట్ల పటిష్టత తదితర ఆధునీకరణ పనులు తప్పనిసరి. కేవలం కాలువల్లో తూడు తొలగింపు పనులను మాత్రమే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది కాలువల ఆధునీకరణ, కాలువల పూడికతీత పనులకు రూ.100 కోట్లతో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ ఏడాది కాలువల్లో తూడు తొలగింపునకు రూ.17 కోట్లను మాత్రమే మంజూరు చేసింది. ఈ మేరకు టెండర్లను పిలిచేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. నవంబరులో భారీ వర్షాలు, వరదల నుంచి రైతులను రక్షించేందుకు ఖరీఫ్ సాగుకు వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో జూన్ 1న కాల్వలకు నీటి విడుదలకు రంగం సిద్ధం చేసింది. పూడిక తీత పనులకు 17 రోజులు మాత్రమే సమయం ఉంది. టెండర్ల ప్రక్రియతో పాటు తూటు కాడ తొలగింపు పనులు సైతం ఈలోగా పూర్తి చేయాలి. ఆచరణలో ఇది సాధ్యమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది.

**ముందుకు రాని కాంట్రాక్టర్లు**

నీటి పారుదల శాఖలో ఒకసారి పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ రెండో సారి ముందుకు రాని పరిస్థితి ఉంది. గత ప్రభుత్వ హయాంలో నీరు- చెట్టు పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఇప్పటికీ బకాయిలు చెల్లించలేదు. దీంతో టెండరు వేసేందుకు ముందుకు రాలేకపోతున్నామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. మూడేళ్ల నుంచి చేపట్టిన పనులకు సుమారు రూ.100 కోట్లు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీని కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకపోయిందని వారంటున్నారు.

**ఆధునీకరణ లేకుంటే అవస్థలే...**

కాలువల ఆధునీకరణ పనులు లేకుంటే రైతులకు కష్టాలు తప్పేలా లేవు. ఖరీఫ్ కాలంలో తుపానులు ఎక్కువగా ఉంటాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సమయంలో గోదావర వరదలు కూడా వస్తాయి. ప్రతిఏడూ కాలువల ఆధునీకరణ పనులు జరగకపోవడంతో రైతులు తమ పంటలను కోల్పోతున్నారు. ఈ ఏడాది తూడు తొలగింపు పనులు మాత్రమే చేపడితే ఎలాంటి లాభమూ ఉండదని రైతులు అంటున్నారు.

**టెండర్ల ప్రక్రియ ప్రారంభం**

తూర్పు, మధ్య డెల్టా కాల్వల పరిధిలో రూ.17 కోట్లతో తూడు తొలగింపునకు ప్రభుత్వం తాజాగా అనుమతులు జారీ చేసింది. టెండర్ల ప్రక్రియను ప్రారంభించాం. త్వరలోనే పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండటంతో నీరు విడుదల చేసినప్పటికీ తూడు తొలగింపునకు ఇబ్బందులు ఉండవు. జూన్ 1 నుంచి కాల్వలకు నీరు విడుదల చేస్తాం.

**- జి. శ్రీనివాసరావు ఎస్ఇ, నీటి పారుదల శాఖ, తూర్పుగోదావరి జిల్లా**

## రెజ్లర్లకు ప్రముఖుల మద్దతు

- బాసటగా ఉంటామన్న ప్రభాత్‌పట్నాయక్, ప్రొఫెసర్లు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అగ్రశ్రేణి రెజ్లర్లు చేస్తున్న ఆందోళన 21 రోజులు పూర్తి చేసుకుంది. జంతర్ మంతర్ వద్ద ధర్నా శిబిరాన్ని శనివారం జెఎన్‌యు ప్రొఫెసర్లు ప్రభాత్ పట్నాయక్, రాజేంద్ర ప్రసాద్, మాణిని ఛటర్జీ సందర్శించి మద్దతు తెలిపారు. రెజ్లర్ సాక్షి మాలిక్‌తో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న రెజ్లర్లను దేశంలోని ప్రధాన విద్యార్థి సంఘాల అఖిల భారత నాయకుల ప్రతినిధి బృందం కలుసుకుని తమ సంఘీభావాన్ని తెలియజేసింది. ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూఖ్ బిశ్వాస్, సహాయ కార్యదర్శి ఆదర్శ్ ఎం సాజీ, ఎఐఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి విక్కీ మహేశ్వరి, డిఎంకె విద్యార్థి ఫ్రంట్ నాయకుడు సివిఎంకె ఎజిలరసన్, పిఎస్‌యు ప్రధాన కార్యదర్శి నౌఫల్ మహ్మద్ సఫివుల్లా తదితరులు మద్దతు తెలిపారు. ఆదివారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన ఉత్తరాది రాష్ట్రాల నుంచి వందలాది మంది విద్యార్థులను సమీకరిస్తామని ఎస్‌ఎఫ్‌ఐ నేతలు తెలిపారు.

## రైతుల చారిత్రాత్మక విజయానికి అభినందనలు

- ట్రేడ్ యూనియన్ ఇంటర్నేషనల్ ఇన్ అగ్రికల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

ఆల్ ఇండియా అగ్రికల్చరల్ వర్కర్స్ యూనియన్ (ఎఐఎడబ్ల్యుయు), ఆల్ ఇండియా కిసాన్ సభ (ఎఐకెఎస్), ట్రేడ్ యూనియన్ ఇంటర్నేషనల్ ఇన్ అగ్రికల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ప్యారిస్‌లో ప్రారంభమైంది. దేశంలోని వ్యవసాయ కార్మికులు, రైతులకు ప్రాతినిధ్యం వహిస్తున్న అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) అధ్యక్షుడు ఎ.విజయరాఘవన్, అఖిల భారత కిసాన్‌సభ (ఎఐకెఎస్) ప్రధాన కార్యదర్శి విజూకృష్ణన్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ ఉపాధ్యక్షులైన విజూ కృష్ణన్ ఎఐకెఎస్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ సమావేశంలో ప్రసంగించారు. ఫ్రాన్స్, ఇతర ప్రాంతాల్లో కార్మికులు, కర్షకుల పోరాటాలకు సంఘీభావం తెలిపారు. ఏప్రిల్ 4న కన్నుమూసిన ఎఐఎడబ్ల్యుయు మాజీ కార్యవర్గ సభ్యుడు సునీత్ చోప్రాకు సమావేశం నివాళులర్పించింది. కార్యనిర్వాహక కమిటీ సమావేశం ప్రపంచ రాజకీయ పరిణామాలు, కార్మికులు, రైతులపై జరుగుతున్న దాడులు, వాటిని ఎదుర్కొనేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రజల మధ్య మరింత సంఘీభావం గురించి చర్చించింది. నవంబర్‌లో ఈజిప్ట్‌లోని కైరోలో జరగనున్న 5వ అంతర్జాతీయ సమావేశానికి సన్నాహకంగా ఈ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్పొరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా చారిత్రాత్మక ఐక్య పోరాటంలో విజయం సాధించినందుకు రైతులు, కార్మికులను సమావేశం అభినందించింది. ఈ సమావేశం పాలస్తీనాపై సామ్రాజ్యవాద, జియోనిస్ట్ హింసను, క్యూబాపై తీవ్రమైన ఆంక్షలను ఖండించింది. ఆయా దేశాల ప్రజలకు సంఘీభావం తెలిపింది.

## అలాంటి నిర్ణయాలపై తొందర పడకూడదు

- మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్

**ముంబయి :** ఏది రాజకీయ పార్టీ అని నిర్ణయించడం, విప్, అనర్హత పిటిషనలన్నింటిపైనా విచారణ జరపడం.. వంటి ప్రక్రియలపై తొందరపడకూడదని మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ వ్యాఖ్యానించారు. ఇలాంటి ప్రక్రియలను పూర్తి చేయడానికి కచ్చితమైన సమయాన్ని చెప్పలేమని అన్నారు. ఈ నెల 11న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పందిస్తూ స్పీకర్ శనివారం ఈ వ్యాఖ్యలు చేశారు. శివసేన లెజిస్లేటర్ పార్టీ నాయకుడిగా అజయ్ చౌదరి ఆమోదాన్ని రద్దు చేస్తూ స్పీకర్ నర్వేకర్ తీసుకున్న నిర్ణయం చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. శివసేన అధికారిక విప్ ఎవరు, నాయకుడు ఎవరనేది గుర్తించాలని, 16 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కూడా నర్వేకర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై నర్వేకర్ మీడియాతో మాట్లాడుతూ 'ముందుగా రాజకీయ పార్టీకి ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నదే ముఖ్యమైన ప్రశ్న. దీని ఆధారంగానే ఏది రాజకీయపార్టీ అని నిర్ణయించడం, దాని విప్‌ను గుర్తించడం చేయాల్సి ఉంటుంది' అని స్పీకర్ చెప్పారు. ఈ తరువాత వివిధ అనర్హత పిటిషన్లను విచారణ చేయాల్సి ఉంటుందని స్పీకర్ తెలిపారు. 'ఇలాంటి విచారణకు సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని అన్ని నిబంధనలు వర్తిస్తాయి' అని చెప్పారు. సాక్ష్యాలను పరిశీలించడం, అధ్యక్షులను ఎగ్జామినేషన్ చేయడం, క్రాస్ ఎగ్జామినేషన్ చేయడం, ధ్రువీకరణ చేయడం వంటివన్నీ ఉంటాయని తెలిపారు. 'అందరికీ తగిన అవకాశం ఇచ్చిన తరువాతే ఒక నిర్ణయానికి రాగలుగుతాను' అని స్పీకర్ చెప్పారు. విచారణ త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు. 'కేంద్ర ఎన్నికల సంఘం సుమారు నాలుగు నెలల సమయం, కోర్టులు సుమారు తొమ్మిది నెలల సమయం తీసుకున్నాయి. మేం కూడా వేగంగా పూర్తి చేయలేం' అని చెప్పారు.

## ఆ వ్యాఖ్యలు అమెరికా నేతల వ్యాఖ్య

- మెక్సికో అధ్యక్షుడు

**మెక్సికో సిటీ :** మెక్సికన్ల వలసలపై అమెరికా రాజకీయ నేతలు స్వార్థపూరిత ప్రయోజనాల కోసం చేస్తున్న ప్రకటనలు క్రూరంగా వుంటున్నాయని మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయల్ లోపెజ్ ఒబ్రాడర్ తీవ్రంగా విమర్శించారు. అహంకారంతో వ్యవహరించే అమెరికా ప్రతినిధులకు ఓటు వేయొద్దని స్పానిష్ మాట్లాడే ప్రజలను కోరారు. అమెరికన్లను మోసం చేసేందుకు. మెక్సికో సిటీలోని నేషనల్ ప్యాలెస్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రిపబ్లికన్ సెనెటర్ జాన్ కెనడీ చేసిన ప్రకటనను ఒబ్రాడర్ ఖండించారు. "అమెరికా మద్దతు లేకుండానే మెక్సికో పిల్లిలా ఆహారాన్ని తినేస్తోంది," అని కెనడీ వ్యాఖ్యానించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.. కెన్నడీ చాలా అహంకారం గల వ్యక్తి అని మెక్సికో విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. మెక్సికో, అమెరికా మధ్య సరిహద్దు గోడ నిర్మాణాన్ని పూర్తి చేయడంతో సహా సరిహద్దు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసేందుకు గురువారం ప్రతినిధుల సభలో బిల్లును ఆమోదించారు. వచ్చే ఏడాది ఎన్నికలను దృష్టిలో వుంచుకునే ఇదంతా చేస్తున్నారని విదేశాంగ మంత్రి ఎబ్రార్డ్ విమర్శించారు. ఇటువంటి ఆలోచనలన్నింటికీ మూలం మెక్సికన్లు, స్పానిష్ మాట్లాడేవారికి వ్యతిరేకంగా అమలు చేసే వర్ణ వివక్షేనని ఆయన విమర్శించారు.

- కె. సంధ్యా, 4వ తరగతి,
-కె. హాసిని, 2వ తరగతి,
విజ్ఞాన్ టాలెంట్ స్కూలు,
రాజరాజేశ్వరి పేట, విజయవాడ.

## అత్యాశ

సుబ్బయ్య ఒక పాల వ్యాపారి. పాలని ఎలాంటి కల్తీ చేయకుండా అమ్మేవాడు. దాంతో ఊరి ప్రజలందరూ సుబ్బయ్య దగ్గరే పాలను కొనుక్కునేవారు. కొన్ని రోజుల్లోనే సుబ్బయ్య దగ్గర పాలు కొనేవారు పెరిగారు. దాంతో సుబ్బయ్యకి పాలల్లో నీళ్ల కలపాలనే దురాలోచన వచ్చింది. పాలలో నీళ్ల కలిపి అమ్మేవాడు. ఇది గుర్తించిన వినియోగదారులు సుబ్బయ్యను నిందించేవారు. పాలు చాలా పలచగా ఉన్నాయంటూ తిట్టుకోసాగారు. దాంతో సుబ్బయ్యకి చాలా కోపం వచ్చేది. పట్టణం వెళ్లి మార్కెట్లో దొరికే పాలపొడి కొని, దాన్ని పాలల్లో కలిపి, నీళ్ల ఎక్కువ పోసేవాడు. అప్పుడు మరిన్ని పాలు అయ్యేవి. పాలు చిక్కగా, చాలా రుచిగా ఉండడంతో జనం ' మంచి పాలు అమ్ముతున్నాడు' అనుకోసాగారు.

కొంతకాలానికి ఊరిలో పెద్దలు, పిల్లలు అందరూ అనారోగ్యం బారిన పడసాగారు. ఇలా ఎందుకు జరుగుతుందో ఎవరికి అర్థమయ్యేది కాదు. రాజు అనే యువకుడు సుబ్బయ్య చేసే మోసాన్ని వీడియో తీసి, జనానికి చూపించాడు. దాంతో ఊరి పెద్దలు సుబ్బయ్యను పంచాయతీకి పిలిచి మందలించారు. అతనికి శిక్ష కూడా విధించారు. ఆ రోజు నుంచి సుబ్బయ్య వద్ద ఊరి ప్రజలందరూ పాలు కొనడం మానేశారు. దీనికంతటికీ తన అత్యాశే కారణం అని భావించిన సుబ్బయ్య తన తప్పును తెలుసుకొని పశ్చాత్తాపం చెందాడు.

నేస్తాలు చూశారా! 'అత్యాశ వల్ల మన చుట్టూ ఉన్న జనం దగ్గర నమ్మకాన్ని కోల్పోతాం. జీవితంలో నష్టపోతాం.'

**- ఎం. హర్షియ,**
**10వ తరగతి, ఎం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల,**
**మహానంది (మం), నంద్యాల జిల్లా.**

## బొమ్మరిల్లు

**- కె. చరణ్ రవి రాఘవేంద్ర,**
**7వ తరగతి,**
**జెడ్‌పిహెచ్ స్కూలు, ఉండ్రాజవరం,**
**తణుకు,**
**తూర్పు గోదావరి జిల్లా.**

## బీచ్‌లో ఇసుక గూళ్లు కట్టాం

హాయ్ ఫ్రెండ్స్!

ఎలా ఉన్నారు? ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నేను మా స్కూలు టీచర్స్, పిల్లలు అందరూ విహార యాత్రకు వెళ్లాం. వెళ్లేటప్పుడు బస్సులో బాగా గోల చేశాం. కేరింతలు కొడుతూ, పాటలు పాడుతూ ప్రయాణించాం. మొదట నెల్లూరు జిల్లా రాజ రాజేశ్వరి ఆలయానికి వెళ్లాం. అక్కడ నుండి శ్రీ నరసింహ స్వామి కొండ ఎక్కాం. ఎక్కేటప్పుడు ఇబ్బందిగా ఉన్నా..ఎక్కాక చాలా బాగుంది. చుట్టూ ప్రదేశం ప్రశాంతంగా అనిపించింది. పక్క ఆంజనేయ స్వామిని బండరాయిపై చెక్కి ఉన్నారు. అక్కడ అందరం ఫోటోలు తీసుకున్నాం. అక్కడ నుంచి మైపాడు బీచ్‌కి వెళ్ళాం. బీచ్‌లో చాలా సేపు ఆనందంగా గడిపాం. రకరకాల గవ్వలు ఏరుకుని, ఇసుకలో ఇళ్ళు కట్టు కుని సరదాగా అందరం ఆడుకున్నాం. మా ఉపాధ్యాయులు బాలసుబ్రమణ్యం సార్, భార్గవి మేడం, వాళ్ళ అబ్బాయి సుజయ్ చాలా జాగ్రత్తగా మమ్మల్ని చూసుకున్నారు. సాయంత్రం కాగానే తిరుగు ప్రయాణంలో వెంకయ్య స్వామి గుడి దర్శించుకుని అక్కడే అన్నదానంలో అందరం భోజనాలు, పులిహోర ప్రసాదాలు తిన్నాం. రకరకాల బొమ్మలు కొనుక్కుని ఇంటికి చేరాం. నేస్తాలు మరి మీరూ ఏమైనా కొత్త ప్రదేశాలు చూశారా? అయితే వేసవి విడిదిలో చెప్పండి.

**- సి. వీణ,**
**5 వ తరగతి, పెన్నలపాడు,**
**తొట్టంబేడు మండలం,**
**తిరుపతి జిల్లా.**

**పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com**

## మీ కోసం

ఒక గ్లాసు వేడినీళ్లలో కొంచెం నిమ్మరసం, నాలుగు చుక్కల విమ్ లిక్విడ్, కొంచెం వంటసోడా కలుపుకుని గ్యాస్ బర్నర్లు వేసి బ్రష్‌తో తోముకుంటే మురికిపోయి రంధ్రాలు శుభ్రపడతాయి.

## జీవనసౌరభం

మన ఆలోచనా సరళే మనం చేసే పనులను నిర్ణయిస్తుంది.

JEEVANA
జీవన
the family

# తల్లి చదువు .. బిడ్డలకు వెలుగు ...

**ఓ కుటుంబంలో పిల్లలు బాగా చదువుతున్నా, మార్కులు బాగా వస్తున్నాయంటే అందుకు వారి తల్లి విద్యావంతురాలై అయ్యి ఉంటుందని ఇంటర్‌జెనరేషన్ మొబిలిటీపై జరిగిన సర్వేలో నిపుణులు వెల్లడించారు. ప్రపంచ దేశాల్లో సంవత్సరం పాటు జరిపిన ఈ పరిశోధనలో నిపుణులు ఊహించని ఫలితాలు కనిపించాయి. పిల్లల విద్యాభివృద్ధికి తండ్రి సహకారం ఉన్నా- చదువుకున్న తల్లి చూపే చొరవ వల్లే పిల్లలు క్లాసులో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని సర్వే తేల్చి చెప్పింది. అంటే కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి స్త్రీ ఉన్నత విద్య ఏ విధంగా ఉపయోగపడుతుందో పరిశోధనలు వెల్లడించాయి.**

సహజంగా పుట్టిన బిడ్డ పట్ల తండ్రి కన్నా తల్లే ఎక్కువగా జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటుంది. అది ఆమె బాధ్యత, పని అనుకుంటారు అందరూ. తల్లుల విద్య వారి పిల్లల భవిష్యత్తును కూడా రూపొందించడంలో శక్తివంతమైన పాత్రను కలిగి ఉందని ఇంటర్‌జెనరేషన్ మొబిలిటీపై గ్లోబల్ డేటాసెట్ పరిశోధనలో తేలింది.

పదేళ్ల క్రితం ఇదే అంశం మీద జరిపిన సర్వేలో తండ్రి బాగా చదువుకున్నట్లయితే అతని బిడ్డ విద్యాపరంగా కూడా విజయం సాధించే అవకాశం ఉందని చూపించింది. కానీ ఇప్పటి పరిస్థితుల్లో దీని ప్రభావం చాలా తక్కువగా ఉంది. దీనికి విరుద్ధంగా, తల్లుల విద్యా స్థితే వారి పిల్లల విద్యా స్థితిపై ఎక్కువ ప్రభావం చూపుతోంది.

అంతేకాకుండా పురుషుల కన్నా మహిళలే ఎక్కువ సంఖ్యలో చదువుకుంటున్నారని సర్వే వివరించింది. యునైటెడ్ స్టేట్స్‌లో, 2019-2020లో విద్యలో 58 శాతం పురుషులు ఉండగా, 61 శాతం మహిళలు ఉన్నారు. 55 శాతం బ్యాచిలర్స్, మాస్టర్స్, డాక్టరేట్ డిగ్రీలను వరుసగా పొందారు. కెనడాలోనూ 2020లో మహిళలు పురుషుల కన్నా 60 శాతం ఎక్కువ బ్యాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీలను పొందారు. మహిళల విద్యలో పెరుగుదల తో విద్యావంతులైన తల్లులు తమ పిల్లలకు విజ్ఞానాన్ని, ఆర్థిక వనరులను సమకూర్చు తున్నారు. ఒంటరి తల్లులైనా తమ బిడ్డల చదువుకోసం లక్ష్య సాధనలో ముందుకెళ్లేలా ప్రోత్సహిస్తున్నారు. విద్యా జ్ఞానాన్ని కూడా అందజేస్తారు. ఇవన్నీ వారి పిల్లల విద్యా స్థితిని పెంపొందించడానికి సహాయపడతాయని సర్వే వివరించింది. ఉన్నత స్థాయిలో స్థిరపడిన వ్యక్తులను ప్రశ్నించగా...తమ తల్లులే మార్గదర్శులని సమాధానం చెప్పారు. వారి చదువుకు అమ్మలు ఏ విధంగా కష్టపడ్డారో వివరించారు.

### పెద్ద గ్లోబల్ డేటాసెట్

ఇంటర్‌జెనరేషన్ ఎడ్యుకేషనల్ మొబిలిటీకి తల్లులు ఎలా ముఖ్యమో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ డేటా సర్వే జరిపారు. ఆఫ్రికా, ఆసియా మరియు పసిఫిక్, యూరప్, లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్, ఉత్తర అమెరికాలోని 106 సొసైటీల నుండి సర్వే చేయగా వచ్చిన ఫలితం, అప్పటికే ఉన్న 545 పెద్ద-స్థాయి సర్వేల డేటాను కలిపారు. 1956-1990 మధ్య జన్మించిన 18 లక్షల మంది వ్యక్తులు వారి తల్లి-తండ్రి విద్య ఆధారంగా తమ చదువు సాగిందని తెలిపారు. 2022లో 106 సంస్థలు ప్రపంచ జనాభాలో దాదాపు 70 శాతం మందిని సర్వే చేయగా ఎక్కువగా తల్లి చదువు చెప్పినట్లు వెల్లడైంది.

డేటాసెట్‌ను విశ్లేషిస్తూ.. తల్లులు, తండ్రులు వారి పిల్లల విద్యా స్థితిని ఎలా ప్రభావితం చేస్తారో వారు పోల్చారు. తండ్రుల విద్య, వృత్తి, వనరులు ఆధారంగా కుటుంబ నేపథ్యం ఏర్పడుతుందని, సమాజంలో ఓ హోదా కోసం కృషి చేస్తారని చెప్పింది. అదే తల్లి అయితే తన బిడ్డల విద్యకు ఎంతో సహకరిస్తుందని, అందులోనూ ఉన్నత విద్య చదువుకున్న తల్లులు పిల్లల చదువుకు అన్ని విధాలా సహకరిస్తారని, మార్గదర్శకత్వానికి ఎక్కువ సమయం కేటాయిస్తారని వెల్లడైంది. బిడ్డల చదువు ద్వారా వారి భవిష్యత్తుని, తద్వారా మెరుగైన సమాజాన్ని ఆవిష్కరిస్తున్న అమ్మలందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు.

## వేడిని తగ్గించే సబ్జా నీళ్లు

**వేసవిలో చెమటలు బాగా పట్టి నీరసం వస్తుంది. త్వరగా అలిసిపోతాం. దానికి కారణం శరీరం డీ హైడ్రేషన్ గురికావడమే. ఈ సమస్యలకు సబ్జా గింజలు చక్కని పరిష్కారం చూపుతాయి. వీటిలో చాలా రకాల ప్రోటీన్స్ ఉన్నాయి.**

- సబ్జా గింజలకు నీరు తగలగానే 10 రెట్లు లావుగా తయారయ్యి జెల్‌లా తయారవుతాయి. వేసవి తాపాన్ని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి.
- సబ్జా గింజల్లో ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ వల్ల కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. బరువూ తగ్గుతారు.
- సబ్జా గింజలను నిమ్మకాయి నీరు, షర్బత్, మిల్క్‌షేక్‌ల వంటి రిఫ్రెష్ డ్రింక్స్‌లలో వేసుకుని రోజుకు మూడు, నాలుగు గ్లాసులు తీసుకుంటే వడదెబ్బ నుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చు.
- సబ్జా గింజల్లో పీచు ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్య నుంచి బయటపడొచ్చు. శరీరంలో ఉన్న వ్యర్థాలు కూడా బయటికి వెళ్లిపోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. జీర్ణ సంబంధ సమస్యలైన కడుపు మంట, ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి వంటి సమస్యలు తొలగిపోతాయి.
- సబ్జా గింజలను నూరి కొబ్బరి నూనెలో చేసి, ప్రభావిత ప్రాంతాలపై రాయడం వల్ల తామర, సోరియాసిస్ వంటి అనేక చర్మ వ్యాధుల చికిత్సకు సహాయపడుతుంది.
- సబ్జా గింజలను నానబెట్టకుండా, నూరి ఒక కప్పు కొబ్బరి నూనెలో వేసి, కొన్ని నిమిషాలు పాటు వేడి చేసి అప్లై చేయండి. చర్మం దెబ్బతిన్నప్పుడు కొత్త చర్మ కణాలను ఏర్పరుస్తుంది.

## వారంలో ఫస్ట్ లుక్..

ఆర్‌ఆర్‌ఆర్ తరువాత ఎన్టీఆర్ చేస్తున్న పాన్ ఇండియా సినిమా 'ఎన్టీఆర్ 30'. కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఇప్పటికే రెండు షెడ్యూల్‌ని కంప్లీట్ చేసింది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, విలన్‌గా సైఫ్ అలీ ఖాన్‌ని లాక్ చేసిన చిత్రబృందం, నెక్స్ట్ షెడ్యూల్‌ను మే 16 నుంచి మొదలుపెట్టనుంది. మే 16 నుంచి పది రోజుల పాటు ఈ షెడ్యూల్ జరగనుంది. హీరోతో పాటు కీలకపాత్రధారులంతా ఈ షూటింగ్‌లో పాల్గొననున్నారని సమాచారం. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ నుంచి మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సంధర్భంగా ఫస్ట్ లుక్ అండ్ టైటిల్ అనౌన్స్మెంట్ వీడియో బయటకి రానున్నాయని తెలుస్తోంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 5న ఈ సినిమా విడుదలవుతుందని మేకర్స్ గతంలోనే ప్రకటించారు.

## 'చిత్ర'గా వస్తున్న శ్రీలీల

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో వైష్ణవ్ తేజ్ చేస్తున్న కొత్త చిత్రం పివిటి-4 నుండి హీరోయిన్ శ్రీలీల ఫస్ట్ లుక్ విడుదలైంది. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. నిర్మాతలు నాగ వంశీ, సాయి సౌజన్య భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాతో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవు తున్నారు. ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా శ్రీలీల పాత్రను రివీల్ చేస్తూ ఆమె లుక్‌ను మేకర్స్ విడుదలచేశారు. 'చిత్ర' పాత్రలో ఆమె కనిపించబోతున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన యాక్షన్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## మే 15న టీజర్

బోయపాటి శ్రీను, రామ్ కాంబినేషనల్లో వస్తున్న తాజా చిత్రం 'రాపో' ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. యాక్షన్, మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తున్న ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై.. భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర టీజర్ విడుదలకు సంబంధించిన వివరాలను మేకర్స్ ప్రకటించారు. ఫస్ట్ థండర్ పేరుతో రామ్ పుట్టినరోజు మే 15న టీజర్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటిస్తూ.. ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. మే 15న ఉదయం 11 గంటల 25 నిమిషాలకు టీజర్‌ని విడుదల చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు.

## ఈవెంట్‌కి నాని, దుల్కర్ సల్మాన్ రాక

వైజయంతి మూవీస్ నుంచి లేటెస్ట్‌గా వస్తున్న సినిమా 'అన్నీ మంచి శకునములే'. సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీని నందినీ రెడ్డి డైరెక్ట్ చేసింది. ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందిన ఈ మూవీ మే 18న ఆడియన్స్ ముందుకి రావడానికి రెడీ అయ్యింది. మాళవిక నాయర్ హీరోయిన్‌గా, రాజేంద్ర ప్రసాద్, గౌతమీ, రావు రమేష్ కీలక పాత్రలు పోషించారు. విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో ప్రమోషన్స్‌లో జోష్ పెంచిన వైజయంతి మేకర్స్ అండ్ టీం, స్టార్ హీరోలని రంగంలోకి దించింది. ఇప్పటికే యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో ట్రైలర్ లాంచ్ చేయించారు. లేటెస్ట్‌గా నాని, దుల్కర్ సల్మాన్‌లతో కూడా ప్రమోషన్స్ చేయించడానికి రెడీ అయ్యారు. మే 14న జరగనున్న అన్నీ మంచి శకునములే సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కి నాని, దుల్కర్ సల్మాన్‌లు చీఫ్ గెస్టులుగా రానున్నారు. ఈ విషయాన్ని అనౌన్స్ చేస్తూ వైజయంతి మూవీస్ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి ట్వీట్ వచ్చింది.

## 'హ్యాపీ ఎండింగ్' టీజర్

యశ్ పూరీ, అపూర్వ రావు జంటగా రూపొందుతున్న చిత్రం 'హ్యాపీ ఎండింగ్'. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని సిల్లీ మాంక్స్, హామ్స్ టెక్ ఫిల్మ్స్ నిర్మించారు. త్వరలోనే విడుదలకు ముస్తాబవుతున్న చిత్రం టీజర్ శనివారం విడుదల చేశారు మేకర్స్. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, నటుడు కార్తీక్ రత్నం, హీరో తిరువీర్ ఉన్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కౌశిక్ మాట్లాడుతూ.. ఈ టైటిల్ వినగానే చాలా ఊహించు కుంటారు. కానీ అలాంటిదేమీ ఉండదు. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్' అని నిర్మాత అనిల్ పల్లాల అన్నారు. ఈ చిత్రం కమింగ్ ఆఫ్ ఏజ్ ఫిల్మ్‌గా ఉంది. పిల్లాడి నుంచి వ్యక్తిగా మారే కథ. జీవితంలో ఏ ఏ విషయాల్లో నిగ్రహంగా ఉండాలో తెలియజేస్తూ తీసిన చిత్రం. త్వరలో విడుదల తేదీ ప్రకటించనున్నారు.

## త్వరలో ఓటీటీలోకి 'కస్టడీ'

అక్కినేని హీరో నాగచైతన్య నటించిన తాజా చిత్రం 'కస్టడీ'. ఇందులో కృతిశెట్టి హీరోయిన్‌గా నటించింది. వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో చై తొలిసారిగా పోలీస్ ఆఫీసర్‌గా నటించారు. తెలుగు, తమిళ భాషల్లో ద్విభాషా చిత్రంగా తెరకెక్కిన ఈ సినిమా మే 12న విడుదలైంది. భారీ అంచనాలతో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ మూవీ ఓటీటీ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెల మొదటి వారంలో స్ట్రీమింగ్ రానుందని సమాచారం. ఎందుకంటే ఇటీవలే విడుదలైన రావణాసుర, శాకుంతలం సినిమాలు నెల ముందుగానే ఓటీటీలోకి వచ్చిన సంగతి తెలిసిందే.

# సన్‌రైజర్స్ ప్లే ఆఫ్ ఆశలు ఆవిరి

- దెబ్బ తీసిన అభిషేక్ శర్మ ఓవర్
- లక్నో చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓటమి

**హైదరాబాద్:** ప్లే-ఆఫ్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఓటమిపాలైంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఉప్పల్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఘోరంగా ఓడిపోయింది. లక్నో జట్టుకు నిర్దేశించిన 182 పరుగుల స్కోరును కాపాడుకోలేక, తగిన మూల్యం చెల్లించుకుంది. సన్‌రైజర్స్ బౌలర్ అభిషేక్ శర్మ ఓవర్ వేయడానికి ముందు లక్నో జట్టు 15 ఓవర్లలో 2 వికెట్లకు 114 పరుగుల స్కోరుతో విజయానికి ఆమడ దూరంలో ఉంది. ఆ దశలో లక్నో జట్టు గెలవాలంటే ఇంకా 30 బంతుల్లో 69 పరుగులు చేయాలి. అప్పటివరకు ఫర్వాలేదనిపించిన అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో స్టొయినిస్ రెండు సిక్సులు కొట్టి అవుట్ కాగా... ఆ తర్వాత వచ్చిన నికోలాస్ పూరన్ అదే ఓవర్లో మూడు సిక్సర్లు కొట్టాడు. మొత్తమ్మీద ఆ ఓవర్లో లక్నో జట్టుకు 31 పరుగులు లభించాయి. సగం పరుగులు ఆ ఓవరో నే రావడంతో లక్నో విజయం సునాయాసమైంది. లక్నో ఇన్నింగ్స్‌లో ప్రేరక్ మన్కడ్ 45 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులతో 64 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇక పూరన్ కేవలం 13 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్సులతో 44 పరుగులు చేసి లక్నో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. స్టొయినిస్ కూడా ధాటిగా ఆడి 25 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 40 పరుగులు చేశాడు. అంతకుముందు, క్వింటన్ డికాక్ 29 పరుగులు చేశాడు. లక్నో జట్టులో ఓపెనర్ కైల్ మేయర్స్ (2) ఒక్కడే విఫలమయ్యాడు. సన్ రైజర్స్ బౌలర్లలో గ్లెన్ ఫిలిప్స్, మయాంక్ మార్కండే, అభిషేక్ శర్మకు ఒక్కో వికెట్ తీశారు. ఈ ఓటమితో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లే ఆఫ్ అవకాశాలకు తెరపడింది. అంతకు ముందు తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు క్లాసెన్(47; 29బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు), అబ్దుల్ సమద్(37; 25బంతుల్లో ఫోర్, నాలుగు సిక్సర్లు) బ్యాటింగ్‌లో రాణించారు. ఓపెనర్ అన్మోల్ ప్రీత్ సింగ్(36) ఫర్వాలేదనిపించినా.. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ(7) నిరాశపరిచాడు. త్రిపాఠి (20), కెప్టెన్ మార్‌క్రమ్(28) ఆకట్టుకున్నారు. కృనాల్ పాండ్యాకు రెండు, యుధ్‌వీర్, ఆవేశ్ ఖాన్, యశ్ ఠాకూర్, అమిత్ మిశ్రాకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ప్రేరక్ మార్కండేకు లభించింది.

**స్కోర్‌బోర్డు...**

**సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్:** అన్మోల్‌ప్రీత్ సింగ్ (సి అండ్ బి)అమిత్ మిశ్రా 36, అభిషేక్ శర్మ (సి)డికాక్ (బి)యుధ్‌వీర్ సింగ్ 7, త్రిపాఠి (సి)డికాక్ (బి)యశ్ ఠాకూర్ 20, మార్‌క్రమ్ (స్టంప్)డికాక్ (బి)కృనాల్ పాండ్యా 28, క్లాసెన్ (సి)ప్రేరక్ మన్కడ్ (బి)ఆవేశ్ ఖాన్ 47, ఫిలిప్స్ (బి)కృనాల్ పాండ్యా 0, అబ్దుల్ సమద్ (నాటౌట్) 37, భువనేశ్వర్ కుమార్ (నాటౌట్) 2, అదనం 5. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 182పరుగులు. **వికెట్ల పతనం:** 1/19, 2/56, 3/82, 4/115, 5/115, 6/173 **బౌలింగ్:** యుధ్‌వీర్ సింగ్ 3-0-24-1, మయర్స్ 1-0-11-0, కృనాల్ పాండ్యా 4-0-24-2, ఆవేశ్ ఖాన్ 2-0-30-1, యశ్ ఠాకూర్ 4-0-28-1, అమిత్ మిశ్రా 4-0-40-1, రవి బిష్ణోయ్ 2-0-23-0

**లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్:** యమర్స్ (సి)మార్‌క్రమ్ (బి)ఫిలిప్స్ 2, డికాక్ (సి)అభిషేక్ శర్మ (బి)మార్కండే 29, ప్రేరక్ మన్కడ్ (నాటౌట్) 64, స్టొయినీస్ (సి)అబ్దుల్ సమద్ (బి)అభిషేక్ శర్మ 40, పూరన్ (నాటౌట్) 44, అదనం 6. (19.2 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 185పరుగులు. **వికెట్ల పతనం:** 1/12, 2/54, 3/127 **బౌలింగ్:** భువనేశ్వర్ కుమార్ 4-0-30-0, ఫరూఖీ 3.2-0-32-0, ఫిలిప్స్ 2-0-10-1, నటరాజన్ 4-0-31-0, మయాంక్ మార్కండే 3-0-39-1, అభిషేక్ శర్మ 3-0-42-1.

## సింధు, ప్రణయ్‌పైనే ఆశలు

### నేటినుంచి సుదీర్మర్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ

**న్యూఢిల్లీ:** సుదీర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత బృందానికి కఠిన పరీక్ష ఎదురుకానుంది. నేటినుంచి చైనాలోని సుజో వేదికగా జరిగే సుదీర్మన్ కప్‌లో ఆడే భారత జట్టు తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. పురుషుల, మహిళల సింగిల్స్, డబుల్స్ పోటీలతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ ప్రతి విభాగంలోనూ భారత్ తలపడాల్సి ఉంటుంది. ఒక్కో జట్టుతో మొత్తం 5మ్యాచ్‌లు ఆడిన అనంతరం 3గేమ్‌లు గెలిచిన జట్టు విజేతగా నిలవనుంది. భారతజట్టు 14న చైనీస్ తైపీతో, 15న మలేషియాతో, 17న ఆస్ట్రేలియాతో తలపడనుంది.

**భారతజట్టు..**
**పురుషుల సింగిల్స్:** హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్, కిదాంబి శ్రీకాంత్(రిజర్వు: లక్ష్యసేన్)
**మహిళల సింగిల్ :** పివి సింధు, అనుపమ ఉపాధ్యాయ(రిజర్వు: ఆకర్షి కశ్యప్)
**పురుషుల డబుల్స్:** సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి, ఎంఆర్ అర్జున్-ధృవ్ కపిల
**మహిళల డబుల్స్:** గాయత్రి గోపీచంద్/త్రీసా జోలీ, అశ్విని పొన్నప్ప/తానీషా క్రాస్టో
**మిక్స్‌డ్ డబుల్స్ :** తానీసా క్రాస్టో/సాయిప్రతీఖ్.

## మళ్లీ అగ్రస్థానంలోకి అల్కరాజ్

### ఏటిపి ర్యాంకింగ్స్ విడుదల

**మాడ్రిడ్:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య(ఏటిపి) తాజా ర్యాంకింగ్స్‌లో యువ ఆటగాడు, స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్కరాజ్ అగ్రస్థానానికి ఎగబాకాడు. రోమ్ వేదికగా జరిగిన ఇటాలియన్ ఓపెన్ టైటిల్‌ను చేజిక్కించుకోవడంతో 20ఏళ్ల అల్కరాజ్ సెర్బియాకు చెందిన జొకోవిచ్‌ను వెనక్కి నెట్టాడు. వీరిద్దరి మధ్య కేవలం 5పాయింట్ల వ్యత్యాసం మాత్రమే ఉంది. త్వరలో ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ ప్రారంభం కానుండగా.. అల్కరాజ్ అగ్రస్థానంలో నిలవడంతో అతనికి కలిసి రానుంది. గత ఏడాది జరిగిన యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలిచి అల్కరాజ్ టాప్‌సీడ్‌లో నిలిచిన తొలి యువ క్రీడాకారుడిగా రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే.

### పాయింట్ల పట్టిక

| ఫ్రాంచైజీ | మ్యా | గె | ఓ | ర | పా | నె.ర. |
|---|---|---|---|---|---|---|
| గుజరాత్ | 12 | 8 | 4 | 0 | 16 | +0.76 |
| చెన్నై | 12 | 7 | 4 | 1 | 15 | +0.49 |
| ముంబయి | 12 | 7 | 5 | 0 | 14 | -0.11 |
| లక్నో | 12 | 6 | 5 | 1 | 13 | +0.30 |
| రాజస్తాన్ | 12 | 6 | 6 | 0 | 12 | +0.63 |
| పంజాబ్ | 12 | 6 | 6 | 0 | 12 | -0.26 |
| బెంగళూరు | 11 | 5 | 6 | 0 | 10 | -0.34 |
| కోల్‌కతా | 12 | 5 | 7 | 0 | 10 | -0.35 |
| హైదరాబాద్ | 11 | 4 | 7 | 0 | 8 | -0.47 |
| ఢిల్లీ | 12 | 4 | 8 | 0 | 8 | -0.68 |

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68